
# హ్యూమన్ రైట్స్

## మానవ హక్కుల పరిరక్షణ

(మస పత్రిక)

సంపుటి:1 సంచిక : 7 ఆగస్టు, 2019 ఎడిటర్ : తాళ్ళూరి ప్రసన్న కుమార్ పేజిలు : 36 వెల : 10/-

RNI/APTEL/2017/77041




- మహిళలు ఈ చట్టాలు మీ కొరకే....!
- ఆర్టికల్ 370 ఎలా...ఎందుకు.. ఏర్పడింది....?
- ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్ చైర్‌పర్సన్‌గా వాసిరెడ్డి పద్మ
- బేతాళ (రిమ్స్) కథలు
- సంకెళ్ళు వేయడం రాజ్యాంగ విరుద్ధం
- సంకెళ్ళు ఎప్పుడు వేస్తారు..?
- అంటరానితనాన్ని అమలుపరచేవారిని చట్టం శిక్షిస్తుంది...!
- మనుష్యుల రోగాలకు కారణం అయ్యే విరుద్ధ ఆహారపదార్థాలు
- పోలీసులకు ఆ అధికారం లేదు





















Kurnool dist " Human Rights Awareness"
program with Dist President Raghavendra Reddy





హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ లో Ap&Ts లో కల్చరల్ అండ్ హెరిటేజ్ రీజినల్ చైర్మన్ గా బాధ్యత లు చేపడుతూ...సినిమా దర్శకుడిగా వరల్డ్ రికార్డ్స్ పొంది నూతనంగా ఎక్స్‌క్లూజివ్ సోషల్ అవార్డు తీసుకున్న మా పి.సి.ఆదిత్య గారికి ఇవే మా శుభకాంక్షలు.




Hrpc of india , telangana state team

సంపాదకీయం

# స్మార్ట్ ఫోన్‌తో మీ పిల్లల జీవితం అంధకారం



ఒకప్పుడు పిల్లలు పాడైపోయే వయస్సు ఇంటర్‌మీడియట్. బాల్యం నుండి యౌవ్వనంలోనికి అడుగుపెట్టే వయస్సు ఆ వయస్సులో పిల్లలు పాడైపోకుండా జాగ్రత్తగా చూచుకుంటే వారి జీవితంలో గొప్పవారౌతారనే భావన ప్రతీ ఒక్కరిలో సమాన్యంగా ఉండే ఆలోచన. కాని ఈనాడు ఆ మాటకు కాలం చెల్లిపోయింది. రోజులు మారుతున్నాయి. టెక్నాలజీ మనుష్యులకు కొత్త కొత్త ప్రపంచాలను చూపిస్తుంది. అరచేతిలో స్వర్గలోకాలను తలపించేలా ఊహలతో యువత ఊర్రూతలు ఊగుతుంది. ఏది మంచో ఏది చెడో గ్రహించలేనంతగా మానవ సమాజం పాడైపోయింది. దీనంతటికి కారణం స్మార్ట్ ఫోన్ కొని ఇస్తున్న తల్లి దండ్రులే. దీని వల్ల చిన్న వయస్సులోనే చూడకూడని శృంగార చిత్రాలు చూసి చిన్నప్పుడే జీవితాలను పాడుచేసుకుంటున్నారు. ఆడకూడని గేమ్స్ ఆడి ప్రాణాలను తీసుకుంటున్నారు. దీనికి పిల్లలే బలి అవుతున్నారా..? అంటే కాదు.. వయసుతో నిమిత్తంలేకుండా లింగ బేధం లేకుండా స్త్రీ,పురుషులిద్దరూ చేతులారా తమ జీవితాలను ప్రశ్నార్ధకంగా.......????? మార్చుకుంటున్నారు. పిల్లలు ఈ స్మార్ట్ ఫోన్ ద్వారా ముఖ్యంగా చదువుకు దూరమౌతున్నారు,కుటుంబ విలువలకు దూరమౌతున్నారు,తల్లి దండ్రుల ప్రేమానురాగాలకు దూరం అవుతున్నారు. తల్లి దండ్రులు ఎంతో కష్టపడి, మా పిల్లలు గొప్పవాళ్ళు అయిపోవాలని కలలు కంటూనే,ఊహించుకుంటూ వారి చేతులతో స్మార్ట్ ఫోన్ ఇచ్చి తమ పిల్లల భవిష్యత్‌ను అంధకారంలోనికి త్రోసివేస్తున్నారు. ఈ విషయం గ్రహించేటప్పటికి పుణ్యకాలం కాస్తా గడిచిపోయి, ఎదురుతిరిగే పరిస్థితులు, నాకు చదువురాదు, నేను చదవలేను అని కన్నీటి పర్వంతం అవుతుంటుంటే అప్పుడు మబ్బు వీడి ఎంత పనిచేసాము. ఫోన్ ఇస్తే చదువుకుంటాడని ఖరీదైన సెల్ ఫోన్ కొని ఇచ్చినందుకు ఇదా మాకు నీవిచ్చిన గిఫ్ట్ అని నెత్తి,నోరు కొట్టుకుంటున్న తల్లి దండ్రులు కొకోల్లలు. గమనించాలి ఎంత ఖరీదు పెట్టి స్మార్ట్ ఫోన్ కొంటే అంత గొప్పవారని ప్రజలు తెలుసుకోవాలని తల్లిదండ్రులు ఆలోచిస్తున్నారు కాని అదే వారి జీవితానికి శాపంగా మారిపోతుందని అర్ధం చేసుకోలేకపోతున్నారు తల్లిదండ్రులు. ఈ స్మార్ట్ ఫోన్ వల్ల భవిష్యత్ ప్రశ్నార్ధకంగా మారిపోవడమే కాదు. ఎంతో మంది మానసిక స్థితిని పాడుచేస్తుంది. ప్రజల నాడి,అవసరత కనిపెట్టి అనేక కంపెనీలు నాసిరకం ఫోన్లు తయారు చేయుట వలన అవి పేలిపోయి ప్రాణాలు కోల్పోయినవారు కోకోల్లలు. ఎంతో మందికి బ్రేయిన్ దెబ్బతిని అంగవైకల్యంతో ప్రయోజకులవ్వలసిన పిల్లలు మంచాన పడి చిన్న వయస్సులోనే వారి బ్రతుకులనే పాడుచేసుకుంటున్నారు. ఈ పరిస్థితుల నుండి ఈ తరం బయటపడాలంటే మంచి భవిష్యత్ పిల్లలు పొందాలంటే ముందు తల్లిదండ్రులు మారాలి. అప్పుడు పిల్లలు భవిష్యత్ బాగుంటుంది. వారు ఏడుస్తున్నారు..గోలపెడుతున్నారు...చదవడంలేదు.. అని జాలిపడ్డారో మీ పిల్లల జీవితాలను మీ చేతులతో నట్టేట ముంచినట్లే. గమనించండి...మొక్కై వంగనిది మానై వంగదు. గొప్పలకు పోయి మీ పిల్లలను పాడుచేసుకొని తీరిగ్గా కూర్చుని ఏమి చేయ్యలేక బాధపడేకన్న మీ పిల్లలను స్మార్ట్‌ఫోన్ నుండి దూరంగా ఉంచండి. మీ పిల్లల భవిష్యత్ ఆనందమయముగా చేయండి.




ఎడిటర్,

**తాళ్ళూరి ప్రసన్న కుమార్**

B.Com., B.L., MLisc., PGWMMT., PGDY.,

**Cell : 88866 14444**



**Honorable Editor : Dr.Gvnrss Vara Prasad**
**Sr.High Court Advocate**

**EDITOR : PrasannaKumar Talluri**
**B.Com., B.L., MLisc., PGWMMT., PGDY.,**

**Sub Editor : Ch. Srinivasa Rao**
**Associate Editor : Malathi Latha,**
**M.A.Economics,M.A.English**

**Associate Editor,Legal Advisor :**
**Nomula Prasanna Kumar**
**B.Tech,MCJ, L.L.B, Adocate.**




# పౌర వ్యవస్థే శక్తిమంతం

విజయవాడ,హ్యూమన్ రైట్స్,జూలై :దేశంలో స్పీకర్ల వ్యవస్థ సంక్లిష్ట పరిస్థితి ఎదుర్కొంటోందని దీనిపై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో శాసన,కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు గాడి తప్పకుండా పాత్రికేయ వ్యవస్థ పరిరక్షిస్తుందన్నారు. ఈ వ్యవస్థలన్నింటి కంటే ఎవరికీ కనిపించని పౌర వ్యవస్థ శక్తిమంతమైనదని, అది ఓటు అనే సాధనంతో తమదైన తీర్పు చెబుతుందని అభివర్ణించారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన 'మీట్ ద ప్రెస్'’లో ఆయన పాల్గొని మాట్లాడారు. అధికారం వచ్చాక పాలన పెడదారిపడితే పౌర వ్యవస్థ స్పష్టమైన తీర్పు చెబుతుంది. శాసన సభ అద్దంవంటిది. అక్కడ ఏం చెప్పినా నేరుగా ప్రజల్లోకి వెళ్తుంది. గతంలో తెదేపా ఏర్పాటైన కొత్తలో సభలో బిల్లులపై చర్చలు ఎక్కువగా జరిగేవి. అర్ధరాత్రి అయినా సరే చర్చ జరపాలని నాడు ఎన్టీఆర్ కోరే వారు ప్రస్తుతం సీఎం జగన్ అదే విధంగా విస్తృత చర్చ జరిగి, ఆబిల్లుల వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలియాలని చెప్పారు. అవసరమైతే సమావేశాలను మరికొన్ని రోజులు పొడిగించమన్నారు. మీపై ఒత్తిళ్ళు ఏమీ ఉండవని స్పీకర్ స్థానంలో కూర్చున్న రోజే సీఎం తెలిపారు. అందుకే స్వతంత్రంగా వ్యవహరిస్తున్నా అని సీతారామ్ తెలిపారు. చట్టాలు చేసే తామే అధికారులపై ఆధిపత్యం చేస్తామని, ఓ వ్యవస్థలోకి మరో వ్యవస్థ జోక్యం చేసుకోకూడదని చెప్పారు.

**ఫిరాయింపులు...చట్ట వ్యతిరేకమే:-**'పార్టీ ఫిరాయింపు అనేది చట్ట వ్యతిరేకమే. చట్టానికి ఎవరూ అతీతులు కాదు ఇటీవల కర్ణాటకలో స్పీకర్ అక్కడి ఫిరాయింపు సభ్యులపై అనర్హత వేటు వేస్తూ తీసుకున్న నిర్ణయం సరైనదే అని విలేకరులు అడిగిన ఓ ప్రశ్న సమాధానంగా స్పీకర్ తమ్మినేని సీతారామ్ తెలిపారు. రాష్ట్రంలో గత శాసనసభలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, అప్పటి స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని ఆక్షేపించారు. అలా పార్టీ మారిన ఎమ్మెల్యేలంతా ఓడిపోయారని చెప్పారు. ఫిరాయింపులపై అంతటా చర్చ జరగాలన్నారు. రాజ్యసభలో తెదేపాకు చెందిన ఎంపీలను భాజపాలోకి తీసుకోవడానికి ఛైర్మన్ వెంకయ్యనాయుడు ఆమోదించారు. కదా ఇది సరైనదేనా..? అన్న ప్రశ్నకు స్పీకర్ స్పందిస్తూ...అది ఆయననే అడగాలన్నారు. ఎగువసభ ఛైర్మన్‌గా ఉంటూ ఆయన నిర్ణయం రాజకీయాలు విలువలతో కూడుకొని ఉండాలని స్పీకర్ చెప్పారు. వెంకయ్యానాయుడి పరిస్థితి మీకు ఎదురైతే ఏంచేస్తారని అడిగితే కచ్చితంగా మద్దతివ్వనని బదులిచ్చారు. **ప్రతిపక్షం గొంతు నొక్కలేదు:-** సభలో ప్రతిపక్షం గొంతు నొక్కుతున్నాననే విమర్శలు సరైనవి కావని ఓ ప్రశ్నకు సమాధానంగా స్పీకర్ తమ్మినేని తెలిపారు. సభలో ఓ అంశంపై ప్రతిపక్షం వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెడితే దానిని తిరస్కరించిన తర్వాత, సభానాయకుడు దానిపై చర్చకు కోరితే అవకాశం కల్పించవచ్చని, అది సభా నాయకుడి హక్కు అని తెలిపారు.

# 370కి నో చెప్పిన అంబేడ్కర్

కాకినాడ,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-రక్షణ విదేశీ వ్యవహారాలు మినహా తనదైన ప్రత్యేక రాజ్యాంగాన్ని, ప్రత్యేక జెండానీ, అనుమతిస్తూ, స్వయంప్రతిపత్తిని కల్పిస్తూ భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 370ని పొందుపరచాలని భావించినప్పుడు ఈ డ్రాఫ్టుని ఎవరు తయారుచేయాలనే చర్చ వచ్చింది. తొలి న్యాయశాఖా మంత్రి, రాజ్యాం గ రచనాసంఘం అధ్యక్షుడూ అయిన డాక్టర్. బి.ఆర్.అంబేడ్కర్‌ని ఆర్టికల్ 370 ముసా యిదాని తయారుచేయాల్సిందిగా కోరారు. అయితే అందుకు ఆయన నిరాకరించారు. దీంతో ఆ బాధ్యతను 1949లో నాటి భారత ప్రధాని జవహాల్ లాల్ నెహ్రూ కశ్మీర్ నాయకుడైన షేక్ అబ్దుల్లాపై ఉంచారు. అంబేడ్కర్‌ని సంప్రదించి ముసాయిదాని తయారుచేయాలని షేక్ అబ్దుల్లాకి సూచించారు. అయితే తరనంతరం నెహ్రూ మంత్రివర్గంలోని గోపాల స్వామి అయ్యంగార్ ఆర్టికల్ 370 ముసాయిదాని తయారు చేశారు.



# కూతురంటే కూడికలు,తీసివేతల లెక్క కాదు నీ వాకిట్లో పెరిగే తులసి మొక్క




కూతరంటే కూడికలు,తీసివేతల లెక్కకాదు నీ వాకిట్లో పెరిగే తులసి మొక్క కూతురంటే దించెసుకొవలసిన బరువుకాదు..నీ ఇంట్లో వెలసిన కల్పతరువు. కూతురంటే భద్రంగా చూడవలసిన గాజు బోమ్మకాదు. నీ కడుపు పుట్టిన మరో అమ్మ. కూతురంటే కష్టాలకు,కన్నీళ్ళకు వీలునామ కాదు. కల్మషంలేని ప్రేమకు చిరునామా. కళ్యాణమవగానే నిన్ను విడిచి వెళ్ళిన. పరిగెత్తుకొస్తుంది నీకు ఏ కష్టమొచ్చినా నీ ఇంటి పేరు మార్చుకున్న కడదాక వదులుకోదు పుట్టింటి పైన ప్రేమను కోడుకులా కాటి వరకు తోడురాకపోయినా..అమ్మ అయి నీకు ప్రసాదించగలదు మరో జన్మ కూతరున్న ఏ ఇల్లు అయిన అవుతుంది. దేవతలు కోలువున్న కోవేల కూతురిని కన్న ఏ తండ్రి అయినా గర్వపడాలి యువరాణిని కన్న మహారాజులా......

# అష్టమహాదానాలని వేటిని అంటారు?

సనాతన సంప్రదాయంలో అష్ట మహాదానాలకు విశిష్టమైన ప్రాధాన్యత వుంది. గరుడ పురాణం ఎనిమిదో అధ్యాయంలో ఈ దానాల గురించి చక్కగా వివరించారు. నువ్వులు, ఇనుము, బంగారం, పత్తి, ఉప్పు, భూమి, ఆవులను దానంగా ఇవ్వవచ్చు. ఇక ఎనిమిదో దానం కింద ఏడు ధాన్యాలను చేర్చారు. ఇందులో గోధుమలు, కందులు, పెసలు, శనగలు, బొబ్బర్లు, మినుములు, ఉలవలు వున్నాయి. వీటిలో ఏదైనా ఒకటిని లేదా అన్నింటినీ దానంగా ఇవ్వవచ్చు. నువ్వులు శ్రీ మహావిష్ణువు స్వేదం నుంచి ఉద్భవించాయి. నువ్వుల్లో మూడు రకాలుంటాయి. వీటిలో ఏది ఇచ్చినా ఉత్తమ ఫలితాలుంటాయి.ఇనుమును దానం చేయడం ద్వారా యమలోకానికి వెళ్లకుండా వుండవచ్చని శాస్త్రం తెలుపుతోంది. యముడు ఇనుముతో చేసిన ఆయుధాలు ధరించివుంటారు. దీంతో ఇనుము దానం చేసిన వారు యమలోకానికి వెళ్లరు. భూమిని దానం చేయడం ద్వారా సమస్తభూతాలు సంతృప్తి చెందుతాయి. సువర్ణదానం బ్రహ్మ, దేవతలు, మునీశ్వరులు సంతోషించేందుకు దోహదపడుతుంది. పత్తిని దానం చేయడం ద్వారా యమభటుల భయం ఉండదు. అలాగే ఉప్పును దానం చేస్తే యమధర్మరాజు అనుగ్రహిస్తాడు. గోదానంతో వైతరిణి నదిని దాటిపోవచ్చు. ఎనిమిదో దానంలోని ఏడు ధాన్యాలను దానం చేయడం ద్వారా యముడి నివాసానికి రక్షణగా వుండేవారు ఆనందిస్తారు. ఈ దానాల్లో కొన్నింటిని సామాన్యులు కూడా చేయవచ్చు. ఉప్పు, నువ్వులు, ధాన్యాలు, పత్తిని దానం చేయవచ్చు. లేనివానికి మనకున్నంతలో ఇవ్వడమే దానాల పరమార్థం.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది

కాకినాడ,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :- రేపటి నుంచి నెలాఖరు వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల వివరాలను పరిశీలించనున్నారు. సెప్టెంబర్1వ తేదీ నుండి 30వ తేదీ వరకు బీఎల్వోలు ఇంటింటి తనిఖీ చేయనున్నారు. అక్టోబర్ 15 వరకు పోలింగ్ స్టేషన్లు, ఇతరత్రా ప్రక్రియను కొనసాగించనున్నారు. అక్టోబర్ 15న ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రకటించనున్నారు. అభ్యంతరాలకు నవంబర్ నెలాఖరు వరకు గడువు విధించారు.



నవంబర్ 2,3,9,10 తేదీల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు. అభ్యంతరాల పరిష్కారానికి డిసెంబర్ 15 వరకు గడువు విధించారు. 2020,జనవరి 15వ తేదీ లోపు ఓటర్ల తుది జాబితాను ప్రకటించనున్నారు. 2020, జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్ళు నిండేవారు ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. నవంబర్ 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో ***www.nvsp.in*** వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

# త్రివర్ణ పతాకం రూపశిల్పి :పింగళి వెంకయ్య

కాకినాడ,హ్యూమన్ రైట్స్,: జాతీయ పతాకం ఎగిరే వరకు స్మరించుకోదగిన ధన్యజీవి పింగళి వెంకయ్య, నిరాడంబరమైన, నిస్వార్థమైన జీవితం గడిపిన మహామనిషి ఆయన. ఆయనను ప్రజలు మరచిపోతున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్‌పై ఆయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించింది. భారత తపాలా శాఖ పింగళి సేవలను స్మరించుకుంటూ 2009లో ఆయన ముఖచిత్రంతో పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది. 2012లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పింగళి వెంకయ్యకు భారత రత్న ఇవ్వాలని కేంద్రానికి సిఫార్సు చేసింది. గాంధీజీ అభిప్రాయాన్ననుసరించి విజయవాడలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశాల సమయంలో ఆంధ్రుడు పింగళి వెంకయ్య ఒక పతాకాన్ని రూపొందించి ఆయనకు సమర్పించారు. ఆ జెండాలో ఎరుపు,ఆకుపచ్చా, చరఖా ఉన్నాయి. గాంధీజీ సూచనల ననుసరించి తెలుపు రంగును చేర్చి,నాటి నుంచి కాంగ్రెస్ సమావేశాల్లో జెండాను ఎగురవేసే వారు. 22-7-1947న రాజ్యంగ సభ స్వతంత్ర భారత జాతీయ పతాకగా త్రివర్ణ పతాకాన్ని ఆమోదించింది. తీర్మానంలో పతాకాన్ని గురించి ఈ క్రింది అంశాలు పేర్కొనబడినాయి. జాతీయ పతాకంలో తెలుపు, కాషాయం,ఆకుపచ్చ సమాన నిష్పత్తిలో ఉండాలి. తెలుపు రంగు మధ్యలో చరఖాను సూచించే విధంగా నీలిరంగులో ధర్మ చక్రముండాలి. ఈ చక్రంలో 22 ఆకులు(స్పోక్సు)ఉంటాయి.సారనాధ్‌లో గల చక్రం మాదిరి చక్రాన్ని తెలుపురంగు భాగంగా చిత్రించాలి. తెలుపు రంగు వెడల్పును బట్టి ధర్మచక్రం ఉండాలి. వెడల్పు,పొడవు 3:2నిష్పత్తిలో ఉండాలి.

**పింగళి వెంకయ్య జయంతి:-** (2-7-1878, 4-7-1963)స్వస్థలం కృష్ణాజిల్లా భట్ల పెనుమర్రు,బొంబాయిలో సైనికుడిగా తర్ఫీదు పొందిన ఆఫ్రికా వెళ్ళారు. బోయరు యుద్ధంలో పాల్గొని తిరగి వస్తూ అరేబియా,ఆఫ్ఘనిస్తాన్‌లు పర్యటించారు. 1911-1919 మధ్య బందరు జాతీయ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేశారు. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో భూగర్భ శాస్త్ర పరిశోధనలు చేసి డిప్లొమో పొందారు.1924నుండి 1944 వరకు నెల్లూరు ఉండి మైకా గురించి పరిశోదనలు చేశారు.బొగ్గు వజ్రంగా మారే విధానాన్ని గూర్చి ' తల్లిరాయి'అనే పుస్తకం రాశారు.1916లో 'భారతదేశమునకు ఒక జాతీయ పతాకము' అనే గ్రంధాన్ని రచించారు. ఈ గ్రంథంలో సుమారు 30 రకాల పతాకాలను ప్రదర్శించారు. 1921లో బెజవాడలో అఖిల భారత కాంగ్రెసు మహాసభలు జరిగినప్పుడు గాంధీజీ ఆదేశానుసారం త్రివర్ణ పతాకాన్ని రూపొందించారు. గాంధీ సూచన మేరకు దానిపై రాట్నం గుర్తును చేర్చారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ సూచన మేరకు రాట్నం స్థానంలో అశోకచక్రం చేర్చబడింది. 13-4-1921నాటి 'యంగ్ ఇండియా'పత్రికలో గాంధీజీ పింగళి వెంకయ్యాగారిని ప్రత్యేకంగా ప్రశంసించారు.

## వై.ఎస్సార్ పెన్షన్ 'కానుక' కింద ఈ కేటగిరీల వారికే..!

నెల్లూరు,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వం "వైఎస్సార్ పెన్షన్" కానుక కింద ఈ కేటగిరీలు వారికి పెన్షన్ ఇస్తుంది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరిస్తుంది. మీకు తెలిసినవారు ఉంటే పంచాయితీ సెక్రటరీ ద్వారా అప్లై చేయించండి. 1). 60సంవత్సరాలు నిండినవారు ఎవరైనా, 2). విడో భర్త చనిపోయి 18 సంవత్సరాలు దాటినవారు. 3). గ్రామల్లో పెళ్ళికాని 30 సంవత్సరాలు నిండిన ఒంటరి మహిళలు, 4). ఎస్.సి డప్పు కళాకారులు 50 సంవత్సరాలు నిండినవారు, 5). ఎస్.టి. 50సంవత్సరాలు నిండినవారు, 6). వికలాంగులు,గుడ్డివారు,మెంటల్లి డిసైబుల్ పర్సన్స్‌కి వయస్సుతో సంబంధంలేదు, 7). డయాలసిస్ చేయించుకుంటున్న కిడ్నీ రోగులు, 8). ప్రభుత్వం అందించే ఈ సహాయం కొరకు మీకు తెలిసిన వారికి చెప్పి సహాయం చేయండి.ఇవన్నీ బాదితులకు అందేలా పంచాయితీ కార్యదర్శి బాధ్యత. ఏ పెన్షన్ రావాలన్న పల్స్ సర్వే చేసుండాలి. చేసివుండకపోతే పంచాయితీ కార్యదర్శి దగ్గరకు వెళితే వారే పల్స్ సర్వే చేస్తారు. ముఖ్యగమనిక:- మరిన్ని వివరాలకు గ్రామ పంచాయితీ కార్యదర్శిని సంప్రదించండి.

## ఆగస్టు 1 నుంచి ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమం

అమరావతి,హ్యూమన్ రైట్స్,: ఏపిలో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కె.విజయానంద్ విడుదల చేశారు...ఆగస్టు ఒకటో తేదీ నుంచి బూత్ లెవల్ ఆఫీసర్లు రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ తిరిగి ప్రస్తుత ఓటర్ల జాబితా పరిశీలన, తప్పుల సవరణ చేపడతారు... సెప్టెంబరు ఒకటి నుంచి 30వ తేదీ వరకు ఓటు నమోదుకు అవకాశమిచ్చారు. వచ్చిన దరఖాస్తులను అక్టోబరు 15వ తేదీ నాటికి విచారణ పూర్తి చేశారు...అలాగే 2020 జనవరి ఒకటి నాటికి 18ఏళ్ళు వయసు నిండే యువత అక్టోబరు 15 నుంచి నవంబరు 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. జనవరి 15వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నారు.

# జర్నలిస్టు కుటుంబాలకు సి.ఎం.జగన్ వరాలు



రాజమండ్రి,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :– ఏపిలో జర్నలిస్టులకు జగన్ వరాలు ఇస్తున్నారు అని చెప్పాలి. ఆర్టీసి ప్రభుత్వంలో విలీనం కాబోతుంది కాబట్టి జర్నలిస్టులతో సహాకుటుంబం సభ్యులకు సైతం నూటికి నూరు శాతం రాష్ట్రంలో బస్సు ప్రయాణం ఉచితం చెయ్యాలని జగన్ నిర్ణయించారు. అంతేకాకుండా పాత్రికేయులు కార్పొరేట్ వైద్యం అందుకునేలా 20 లక్షల వరకూ వైద్య సహాయం ఉచితంగా అందించేలా రాజన్న జర్నలిస్ట్ హెల్త్ స్కీం ఏర్పాటు చెయ్యబోతున్నారు. అక్రిడేషన్ల జారీ ప్రక్రియ సులభతరం చెయ్యాలి అని నిర్ణయం తీసుకున్నారు. చిన్న పత్రికలకు అక్రిడేషన్ కార్డుల పెంపు, అధికంగా ప్రకటనల జారీ చెయ్యాలి అని కీలక నిర్ణయం తీసుకున్నారు. సచివాలయంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా క్యాంటిన్ ఏర్పాటుచేసి ఉచిత భోజన సదుపాయం ఏర్పాటుచేయనున్నారు. చంద్రబాబు హయంలో రాజధాని ప్రాంతంలో జర్నలిస్ట్ల అపార్ట్మెంట్స్ కోసం కేటాయించిన 30ఎకరాలను వెనక్కి తీసుకోని పాత హూసింగ్ సొసైటి రద్దు చేసి కొత్త విధానం తీసుకురానున్నారు. నూతన హౌసింగ్ సొసైటీ ఏర్పాటుచేసి అమరావతి ప్రాంతంలో వివిధ కంపెనీలకు కేటాయించిన భూమి వెనక్కితీసుకొని జర్నలిస్ట్లకు ఇళ్ళ స్థలాలు ఇవ్వనున్నారు. కాలనీలు ఏర్పాటుచేసి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి ఇవ్వాలి అని నిర్ణయంతీసుకున్నారు. అమరావతి వై.ఎస్.ఆర్.జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీగా నామకరణం చెయ్యాలి అని నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జర్నలిస్ట్లు నక్కని తొక్కినట్టే జగనన్న తీసుకున్న నిర్ణయాలు కేవలం నెల రోజుల్లో అమలులోనికి తీసుకొచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రభావం దేశ వ్యాప్తంగా ఉన్న అనేక రాష్ట్రాల ప్రభుత్వాలు ముఖ్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. రెండోసారి అధికారం చేపట్టి కూడా జర్నలిస్ట్లకు ఏమి చెయ్యలేదు పక్క రాష్ట్రం సి.ఎం.జగన్‌ని చూసి నేర్చుకోవాలి అని జర్నలిస్ట్లు ఉద్యమాలు చేసే పరిస్థితి వస్తుందని కొంతమంది అభిప్రాయపడుతున్నారు.అంతేకాకుండా ప్రమాదంలో జర్నలిస్ట్లు చనిపోతే కుటుంబానికి అత్యధికంగా 50 లక్షల పరిహారం ఇవ్వాలి అని ఏపి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వమే అన్ని వసతులు అన్న క్యాంటిన్ మాదిరిగా వై.ఎస్.ఆర్ క్యాంటిన్ ఏర్పాటుతో ఉన్న ప్రెస్‌క్లబ్‌లు ఏర్పాటుచేయ్యాలి అని నిర్ణయంతీసుకున్నారు. జర్నలిస్ట్లు విధి నిర్వహణ కోసం బైక్ లేదా కారు కొనుగోలు చేయడానికి 50శాతం సబ్సిడి ఇవ్వాలి అని జగన్ నిర్ణయం తీసుకున్నారు. అలాగే చిన్న పత్రికలకు కావాల్సిన పరికరాలు,సామాగ్రి కొనుగోలుకు 60శాతం సబ్సిడి ఇవ్వాలి అని నిర్ణయం తీసుకున్నారు.

# మజీద్‌కు మౌలిక వసతులు కల్పించాలి

## ప్రహరి గోడ కూలి చిన్నారికి గాయాలు

## హెచ్.ఆర్.పి.ఐ.రాయలసీమ ఛైర్మన్ కొప్పుల విజయ్‌కుమార్



కడప బ్యూరో,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :–కడప నగర పరిధిలోని 16వ డివిజన్ ఇందిరానగర్‌లో మజీద్‌కు మౌలిక వసతులు కల్పించాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాయలసీమ రీజినల్ ఛైర్మన్ కొప్పుల విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన తమ సంస్థ కడప జిల్లా మైనార్టీ ఛైర్మన్ షేక్ ఛాన్ బాషతో కలిసి మజీద్‌ను పరిశీలించారు. అయితే మంగళవారం గాలి ఎక్కువగా రావడంతో మజీద్ ప్రహరీ గోడ కూలి అక్కడ ఉన్న ఒక చిన్నారికి బాగా గాయాలు అయ్యాయని స్థానికులు,మజీద్ కమిటీ సభ్యులు వెంటనే ఆ చిన్నారిని దగ్గరలోవున్న రిమ్స్ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించారని స్థానికులు హెచ్.ఆర్.పి.ఐ సంస్థ ప్రతినిధులకు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ కొప్పుల విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇందిరానగర్‌లో ముస్లిం సోదరులు ఎక్కువగా ఉన్నారని వారు నమాజ్‌కు ఈ మజీద్ కే వస్తుంటారని పేర్కొన్నారు.పెద్ద మజీద్ ఒక్కటే ఉన్నా సరైన మౌలిక వసతులు సరిగ్గా లేక ముస్లిం సోదరులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అధికారులు స్పందించి వెంటనే వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని కొరారు. ముఖ్యంగా ఇందిరానగర్ ఉర్ధూ స్కూల్ కూడ మజీద్ లోనే ఉండడంతో మజీద్ లో చిన్న పిల్లలు కూడా నిత్యం ఉంటున్నారని, ప్రహరి గోడ కూడా సరిగ్గా లేక కుక్కలు, పందులు మజీద్‌లోకి ప్రవేశించి ఉర్ధూ స్కూల్‌కు వచ్చే చిన్న పిల్లలపైన దాడి చేస్తున్నాయని స్థానికులు వివరించారు. అంతేకాకుండా కుక్కలు,పందులు నివాసప్రాంతాలలో లేకుండా కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఉర్ధూ స్కూల్‌కు భవన నిర్మాణం చేపట్టి,మజీద్‌కు ప్రహరి గోడను నిర్మించుటకు ,మౌలిక వసతులు కల్పించుటకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మహిళలు ఈ చట్టాలు మీ కొరకే....!

గుంటూరు,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-సమాజంలో మహిళలు ఏదో ఒక సమస్యలతో సతమతమవుతుంటారు. భార్యభర్తల నుంచి ఉద్యోగి వరకు ఇలా ప్రతి విభాగంలో మహిళలపై కొందరు చిన్న చూపు చూడటం, మరికొందరు అవహేళన చేయడం, ఇంకొందరూ వేదింపులు గురిచేయడం వంటి రకరకాల వాటిబారిన పడి లోలోపల ఇబ్బందులు పడుతుంటారు. ఇలాంటి బాధిత మహిళలకు మన రాజ్యాంగం ఎన్నో చట్టాలు, ఐపిసి సెక్షన్లను కల్పించింది. వాటిపై సరైనా అవగాహన లేకపోవడం,ధైర్యంగా ఫిర్యాదు చేయకపోవడంతో నేటికి ఎందరో మహిళలు లోలోపల బాధపడుతూ మనోవేదనకు గురవుతున్నారు. మహిళలకు అండా ఉన్న చట్టాలు సెక్షన్లలో కొన్ని మీ కోసం.....

సెక్షన్ 100:- ఆత్మరక్షణ కోసం ఎదుటి వారిపై దాడి చేస్తే తప్పులేదు. ఆ సమయంలో సదరు వ్యక్తి చనిపోయినా శిక్షపడదు.

సెక్షన్ 166(బి):- ఈసెక్షన్ ప్రకారం బాధితురాలికి ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స ఇవ్వకపోతే సిబ్బంది యాజమాన్యం మీద కేసు వేయవచ్చు.

సెక్షన్ 354 :-స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశ్యంతో చూసినా,తాకినా,అవమాన పరిచినా, అనుమతి లేకుండా ఫోటో,వీడియో తీసినా ఈ సెక్షన్ల కింద ఫిర్యాదు చేయవచ్చు.

సెక్షన్ 376 :-18ఏళ్ళలోపు ఉన్న యువతితో సెక్స్‌లో పాల్గొంటే నేరం, ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా సదరు పురుషుడికి ఈ సెక్షన్ కింద ఏడేళ్ళు కఠిన కారాగారశిక్ష పడుతుంది.

సెక్షన్ 376:- వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగికంగా వేదిస్తే ఈ సెక్షన్ కింద కేసు నమోదు చేయవచ్చు.

సెక్షన్ 494 :-భార్య ఉండగా మరోకరిని పెళ్ళి చేసుకోవడం నేరం. ఇందుకుగాను సంబంధిత వ్యక్తికి ఏడేళ్ళు జైలు ఖాయం.

సెక్షన్ 498(ఎ):- వివాహితను ఆమె భర్తగానీ, భర్త బంధువులుగానీ శరీరకంగా, మానసికంగా హింసించినా, అందుకు ప్రేమించినా, ప్రోత్సహించినా ఈ సెక్షన్ కింద కేసు వేయవచ్చు కనీసం మూడేళ్ళు జైలు శిక్షతో పాటు జరిమానా కట్టాల్సి వస్తుంది.

సెక్షన్ 509 :- మహిళలతో అవమానంగా మాట్లాడినా, వేధించేలా సైగలు చేసినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు.

సెక్షన్ 294 :-రోడ్లు మీద నడుస్తుంటే, బస్టాఫ్ లు ఇంకెక్కడైనా ఒంటిరిగా ఉన్నప్పుడు అసభ్యంగా పాటలు పాడుతూ ఎవరినైనా ఇబ్బంది పెడితే ఈ సెక్షన్ ప్రకారం వారిపై కేసు నమోదు చేయవచ్చు. జరిమానతోపాటు కనీసం మూడు నెలలు జైలుశిక్ష కూడా పడుతుంది.

సెక్షన్ 499:- ఫోటోలు మార్ఫింగ్ చేసి ఇబ్బందికరంగా ఇంటర్నెట్‌లో పెడుతున్న ఘటనలు ఈ మధ్య బాగా వెలుగు చూస్తున్నాయి. ఇలాంటివి మీకు ఎదురైతే ఈ సెక్షన్ ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నేరం రుజువైతే సదరు వ్యక్తికి రెండేళ్ళు జైలు శిక్ష పడుతుంది.

సెక్షన్ 366:- స్త్రీలు బాలికలను బలవంతంగా ఎత్తుకెళ్ళి పెళ్ళి చేసుకుంటే పదేళ్ళు జైలు శిక్షతోపాటు జరిమానా కూడ పడుతుంది.

## తెలంగాణ ఎస్సీ హాస్టళ్ళలో బయోమెట్రిక్

హైదరాబాద్,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-వసతి గృహాల నిర్వహణలో చోటు చేసుకుంటున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుఓ భాగంగా ఎస్సీ హాస్టళ్లలో విద్యార్థుల బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే కొన్ని హాస్టళ్లలో బయోమెట్రిక్ యంత్రాలను అమర్చారు. నెలాఖరులోగా అన్ని హాస్టళ్లలో వీటి ఏర్పాటు పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో 878 ఎస్సీ వసతి గృహాలు ఉన్నాయి. 679 హాస్టళ్లలో 58,436 మంది విద్యార్థులు ఉంటున్నారు. ఇక 199 పోస్ట్‌మెట్రిక్ హాస్టళ్లలో ఇంటర్ నుంచి డిగ్రీ విద్య అభ్యసించే విద్యార్థులు 25,698మంది వసతి పొందుతున్నారు. ఇప్పటి వరకూ మాన్యువల్ పద్ధతి ఉండటంతో వార్డెన్లు ఇష్టారాజ్యంగా అటెండెన్స్ వేస్తున్నారు. బయోమెట్రిక్ హాజరు నమోదుతో ఇకపై హాజరైన విద్యార్థుల సంఖ్య ఆధారంగానే వార్డెన్లు - నిధులు డ్రా చేసే అవకాశం ఉంటుంది. ఇప్పటికే 200 వసతి గృహాల్లో యంత్రాలు ఏర్పాటు చేయగా - నెలాఖరులోగా అన్ని హాస్టళ్లలో బయోమెట్రిక్ యంత్రాలు బిగించనున్నారు.



# చరిత్ర చెప్పిన సత్యాలు

## వెనుకటి కాలపు గాధలు

1).వయస్సు మళ్ళిన వెనుకటి కాలపు గాధలు, వయసులో ఉన్నవారివి ముందున్న స్వప్నాలు.

2).కలల స్థానంలోకి శోకం,క్షోభ వచ్చే వరకు మనిషి వృద్ధుడు కాడు.

3).సంతోషం మనిషి తీరు అవుతుందేకాని మనిషి దగ్గరున్న వస్తువు ఏమాత్రం కాదు.

4).మనకు నచ్చని వాటిని మరచిపోవడం,మనకు నచ్చిన వాటిని ఆచరించడం మన అలవాటు

5).మనకు గతాలు లేవు. కాలం వాటిని కబలించింది. రేపు అన్నది లేకపోవచ్చు. కానీ ఈ రోజు మాత్రం నా దగ్గరుంది.

6).ఉజ్వల భవిషత్తుపై అచంచల విశ్వాసమే ఆస్తికత్వం. ఆత్మ విశ్వాసమే విజయానికి ప్రధమ సూత్రం. అది లోపించిన వ్యక్తిలో శ్రద్ధ స్థిరపడదు.

7).ఎప్పుడూ ప్రయత్నించని వ్యక్తి కంటే ప్రయత్నించి విఫలమైన వ్యక్తే మేలు.

8).ఏదైనా ఒక పనిని చేసే ముందు దాని పర్యవసానం ఏమిటో ఒక్క క్షణం ఆగి ప్రశ్నించు కొని అప్పుడు ఆ పనిని ప్రారంభించడం అత్యుత్తమం.

9).ఒక వ్యక్తికి సంబంధించిన జయాపజయాలు అతను సమయాన్ని ఎలా ఖర్చు చేస్తాడన్న విషయంపైనే ఆధారపడి ఉంటాయి.

10).సంతోషాన్ని సత్యంతో అనుసంధానం చేస్తే కవిత్వమవుతుంది.

11).ఊహల్ని గొప్ప అనుభూతుల్ని సంగీతపరమైన మాటల్లో వర్ణించడమే కవిత్వం.

12).తాను రాసిన కవిత్వం విలువ స్థిరమని ఏ నిజాయితీ పరుడైన కవి నమ్మడు.

13).మంచి మనుషుల సంతోష సంఘటనలు అద్భుతంగా రాయబడిన గ్రంధమే కవిత్వం.

14).కవులంతా పిచ్చివాళ్ళే అన్న రాబర్ట్ బర్టన్ అభిప్రాయంలో నిజమెంతో తెలియదు కానీ, కొందరి రాతలు మాత్రం పిచ్చిగానే ఉంటాయి.

## నమ్మలేని నిజం

1).మానవుని కపాలంలోని 22 ఎముకలు జోడింపబడి ఉంటాయి. కాని ఈ సంధులలో ఒకే ఒక జోడింపు దవడ ఎముక సంధి మాత్రమే కదులుతుంది. దీని వలననే మనం మాట్లాడగలుగుతాము, ఆహారాన్ని నమల గలుగుతాము.

2).ఇప్పటి వరకు శస్త్ర చికిత్సలు చేసిన వాళ్ళందరిలోకి ముసలివాడు హెన్రీబైట్. ఈయన టెక్సాస్‌లోని హూస్టన్ ప్రాంతంలో నివసిస్తారు. అపరేషను చేసినప్పుడు ఆయన వయసు 111సం.ల 105 రోజులు. ఆయన జులై25,1849న జన్మించారు. ఫిబ్రవరి10, 1961న మరణించారు. ఈయన నవంబర్7,1960న ఆఖరి ఆపరేషన్ చేసారు.

3).సాలెపురుగు అల్లిన పాలెగూటిలోని దారము అదే వ్యాసం గల ఇనుప తీగల కంటే ఎన్నో రెట్లు ధృడంగా వుంటుంది.

4).రెడ్‌క్రాస్ సంస్థ జెండా సర్వవిధాల సిట్జర్లాండు జెండాను పోలి వుంటుంది. ఒక్క రంగులో మినహా.

5).గుడ్లగూబ రాత్రివేళ మనుషులకంటే 100 రెట్లు ఎక్కువ బాగా చూడగలదు.

6).ఆడపిల్లలకంటె మగపిల్లలు 4:6నిష్పత్తిలో నత్తిగా మాట్లాడతారు.

## సూక్తులు :

**1).దేవుడి ముందు ఏకాగ్రతతో ధ్యానం చేసి, గుడిమెట్లు దిగుతూ ఎదురుగా వచ్చే అమ్మాయిని కళ్ళార్పకుండా చూసే మనిషి ఎలా తన ప్రవర్తనని సమర్ధించుకుంటాడు..? ఆత్మ విమర్శ చేసుకుంటే - అమ్మాయిని చూడటం అన్నా మానివేయాలి. లేకపోతే గుడికి వెళ్ళటం అన్నా మానేయాలి మానవుడు ! దేవని దారి దానిదే అన్నదే ఆత్మవంచన ! ద్వంద్వ ప్రవృత్తి - డబుల్ సైకాలజీ..!**

**2).నా చావుకి నేనే ఇంత భయపడుతున్నానే, ఎంతో కష్టపడి,శ్రమించి మెదడులోనికి విజ్ఞానాన్ని, వేలి చివర్లలోకి సాధనని తెచ్చుకున్న సంగీత విద్యాంసులూ,కళాకారులూ, సైంటిస్టులూ,గణిత శాస్త్రజ్ఞులు,రాజకీయ నాయకులూ, వారంతా ఎంత బాధపడి వుండాలి..? పచ్చటి పొలాల్ని, తోటల్ని,ఏళ్ళతరబడి పెరిగిన అడవుల్ని ఒక తుఫాను నాశనం చేసినట్టు, అంత విజ్ఞానాన్ని కూడా ఒక్క చావు నాశనం చేస్తున్నది కదా...కీట్స్.**

**ఇంటి నుంచే స్పందన**

**టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-4440**

# స్పందనకు ప్రత్యేక వెబ్‌సైట్,టోల్‌ఫ్రీ నెంబర్

విశాఖపట్నం,హ్యూమన్ రైట్స్,ఆగస్టు:- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన ప్రజల్లో బలమైన నమ్మకాన్ని కలుగజేస్తోంది. పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపడంతో వారం వారం ఈ కార్యక్రమానికి వెల్లువెత్తుతున్నారు. అర్జీలు చేతబట్టి సోమవారం వేలాదిగా తరలివస్తున్నారు. అధికారులు వారి వినతులు స్వీకరించి ఎప్పటిలోగా పరిష్కరించేదీ ఒక రశీదు కూడ ఇస్తున్నారు. ఇది ఎక్కువగా ప్రజలను ఆకర్షిస్తోంది. దీనిపై ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. ఒక్క సోమవారమే కాకుండా ఎప్పుడైనా ఇంటి నుంచే నేరుగా ఆన్‌లైన్‌లో అర్జీలు సమర్పించే అవకాశం కల్పించింది. ఇందుకోసం ఓ వెబ్‌సైట్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఈ వెబ్‌సైట్ ముఖ్య ఉద్దేశ్యం:- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వీలుపై జనం హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొద్దిగా కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం ఉంటేచాలు అధికారుల చెంతకు వెళ్ళి అర్జీలు ఇవ్వాల్సిన అవసరం తప్పుతుంది. ప్రతీ సోమవారం ఆయన ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించే స్పందన కార్యక్రమానికి అనుహ్య స్పందన వస్తోంది. మండల,జిల్లా, రాష్ట్ర కార్యాలయాలకు వెళ్ళి అర్జిలు ఇవ్వాలంటే ప్రజలు ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోంది. అర్జి ఇవ్వడానికి కొంత కష్టపడక తప్పడం లేదు. ఇలాంటి వారి ఇబ్బందులు తొలగించేలా ఆన్‌లైన్‌లో అర్జి సమర్పించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. వారంలో అన్ని రోజుల్లోనూ వినతులను ఆన్‌లైన్‌లో తెలియజేయవచ్చు. ఇందుకు సంబంధించి సమగ్ర సమాచారం ఆన్‌లైన్ పోర్టల్‌లో ఉంచింది. జిల్లా,మండల,గ్రామాల వారీగా వివరాలు పేర్కొని సమస్యను నివేదించేలా పోర్టల్‌ను తీర్చిదిద్దారు. ఆన్‌లైన్‌లో అర్జీలు నమోదు చేసుకోవడం చాలా సులభం. ఆన్‌లైన్ పోర్టల్‌లో అర్జీలను నమోదు చేసుకోవడం కూడా సులభం. సమాచారం తెలుగులోనూ ఉంటుంది. స్పందన ఎపి.జీఓవి.ఇన్.అని టైప్ చేస్తే స్పందన పోర్టల్ తెరచుకుంటుంది.దీని గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే వాడుక సూచికపై క్లిక్‌చేయాలి. ఇందులో 50పేజీలు ఉన్న పీడీఎఫ్ ఫైల్ తెరచుకుంటుంది. ఇందులో ప్రతి అంశాన్ని పొందుపరిచారు.

**ఇలా దరఖాస్తూ చేయాలి:-** దరఖాస్తు చేయాలంటే ఆన్‌లైన్ యూజర్‌లాగిన్‌పై క్లిక్ చేయాలి. ప్రత్యేకంగా ఒకపేజీ తెరపై కనిపిస్తుంది. ఆన్‌లైన్ సిటిజన్ లాగిన్‌ను క్లిక్ చేయాలి. ఆధార్ సంఖ్య నమోదు చేయమని అడుగుతుంది. తరువాత ఆధార్‌తో అనుసంధానమైన చరవాణికి ఓటిపి సంఖ్య వస్తుంది. దీనిని నమోదు చేయాలి. తక్షణం స్పందన అర్జీ పేజీ తెరుచుకుంటుంది. ఇందులో మూడు సూచికలు పొందుపరిచారు. మొదటిది యూజర్ ఇన్‌బాక్స్,రెండోది అర్జీ నమోదు, మూడోది అర్జీ నకలు జతచేయడం. యూజర్ ఇన్‌బాక్స్‌ను క్లిక్ చేస్తే గతంలో ఆధార్ సంఖ్యతో అనుసంధానమై అర్జీలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఉంటే వివరాలు కనిపిస్తాయి. వాటి ప్రగతి తెలుసుకోవచ్చు. రెండో సూచిక అర్జీ నమోదుపై క్లిక్ చేస్తే స్పందన దరఖాస్తు తెరపై కనిపిస్తుంది. ఇందులో ఫిర్యాదు చేయాల్సిన ప్రభుత్వ విభాగాన్ని ఎంచుకుని అంశాల వారీగా వివరాలు నమోదు చేయాలి. ఇదే పేజీలో దిగువన టైప్ అన్న చోట ఆన్‌లైన్ యూజర్ అనే ఆప్షన్ ఎంచుకున్నాక ప్రభుత్వ శాఖల వివరాలు ఎంపిక చేసుకుని దరఖాస్తు అంశాలు నింపే వీలుంటుంది. రిపోర్టులు, ఇతర స్కాన్ ఫైళ్ళు కూడా పంపేందుకు అర్జీ నకలు జతచేయండి అనే అంశంపై క్లిక్‌చేసి అప్‌లోడ్ చేసేలా తీర్చిదిద్దారు. ఈ విధానం ప్రజలకు ఎంతో మేలు చేసే విధంగా తీర్చిదిద్దారని పలువులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# జమ్ము కాశ్మీర్ విభజనపై విషం కక్కిన పాక్

హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-కశ్మీర్ అంశంలో అంతర్జాతీయ వేదికలపై ఎన్నిసార్లు తలబొప్పి కట్టినా పాక్ తన ధోరణి మార్చుకోవడంలేదు. ఒక్కోసారి అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అభాసు పాలవుతోంది. జమ్ముకాశ్మీర్ విభజనతో ఏమాత్రం సంబంధంలేనప్పటికి భారత ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంలో తలదూరుస్తోంది. ఈ నేపథ్యంలోనే అధికరణ 370 రద్దు, జమ్మూకాశ్మీర్ విభజనపై పాకిస్థాన్ విదేశాంగశాఖ విద్వేషపూరితమైన ప్రకటనలు చేసింది. కాశ్మీర్ ఒక అంతర్జాతీయ వివాదమని, అందులో తాము భాగస్వామిగా ఉన్నామని తెలిపింది. భారత్ చట్టవ్యతిరేక చర్యల నియంత్రణకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని తెలిపింది. కాశ్మీర్‌ల ప్రయోజనాల పరిరక్షణకు పాక్ కట్టుబడి ఉందని పేర్కొంది. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే 370వ అధికరణను రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి కేంద్రహోంమంత్రి అమిత్‌షా రాజ్యసభలో ప్రకటన చేశారు. అంతేకాకుండా ఉమ్మడి జమ్ముకాశ్మీర్‌ను జమ్ము-కాశ్మీర్,లద్ధాక్ కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించారు. వీటిల్లో జమ్ము - కశ్మీర్ అసెంబ్లీతో కూడిన కేంద్రపాలిత ప్రాంతం కాగా...లద్దాఖ్ అసెంబ్లీ లేని కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విదేశాంగశాఖ ప్రకటన చేసింది.

# ఆర్టికల్ 370 ఎలా...ఎందుకు.. ఏర్పడింది....?

హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-నిజానికి ఆర్టికల్ 370 రాజ్యాంగంలో కాశ్మీర్ రాజు హరిసింగ్ కోసం పొందుపరిచారు. ఆనాడు ఆ హిందూ బ్రాహ్మణరాజును సమర్ధిస్తూన్న కాశ్మీర్ పండిట్ల విశేష అధికారాలు, హక్కుల కోసం పెట్టారు. ముస్లిం జనాభా అడిగితే పెట్టిన అధికారణం కాదు. కాశ్మీర్ పండిట్లు తమను తాము పాలకులుగా భావించుకున్నారు. రాజా హరిసింగ్ వాళ్ల నాయకుడు. అప్పటి దాకా అనుభవించిన అధికారం పోతుందనే బెంగతో ప్రత్యేక విశేష అధికారాలు కావాలని లార్డ్ మౌంట్‌బాటన్ ,నెహ్రూతో చర్చించారు. కాశ్మీర్ ముస్లింలు పాకిస్తాన్‌తో కలవాలని ఆశించారు. కానీ రాజు హిందూ బ్రాహ్మణుడు కాబట్టి నెహ్రూతో కలిసాడు. అధికరణం 370, 35ఎ ద్వారా పండిట్ల కోరిక నెరవేరింది. నిజానికి కాశ్మీర్, జునాగఢ్,హైదరాబాద్ రాజ్యాలను యూనియన్‌లో కలపడానికి ఆనాటి రాజులకు అనేక ఆశలు చూపారు. హైదరాబాదు నిజాం నవాబు 1956 వరకు రాజప్రముఖ్‌గా వున్నారు. సమాంతర రాజుగా కొనసాగారు. అలాగే కాశ్మీర్ విషయం కూడా. శాంతి భద్రతలు, రవాణ టెలీ కమ్యూనికేషన్స్ నిర్వహణ, బోర్డర్స్ కాపలా వరకే మేము పరిమితం అవుతామని, మిగతావన్నీ కాశ్మీర్ రాజు, పండిట్ల కోసమే ఇచ్చిన హామీలని చెప్పాల్సిన పనిలేదు. ఆ సమయంలో నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులు కూడా రాజా హరిసింగ్ ఆలోచనల ప్రకారం నడుచుకున్నారు. కానీ ఆ తరువాత పరిస్థితులు మారిపోయాయి. కాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహించారు. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ ముందు కాంగ్రెస్ నిలబడలేకపోయింది. ముస్లింల నాయకత్వం ముందు కాంగ్రెస్ పనిచేయకపోయింది. కాశ్మీరీ పండిట్లకు వున్న రాజకీయ పార్టీ ఒక్క కాంగ్రెస్ మాత్రమే. నేషనల్ కాన్ఫరెన్స్ అధికారంలోనికి వచ్చిన తర్వాత విశేష అధికారాలను నెహ్రూ ప్రభుత్వం, ఆ తర్వాత ప్రభుత్వాలు తగ్గిస్తూ వచ్చాయి. ఎందుకంటే పండిట్లకు బదులు ముస్లింలు ఆ విశేష అధికారం వల్ల బలపడతారని భావించడమే ఏ పండిట్లు ప్రత్యేక అధికారాలు అడిగారో, ఇక తాము అధికారంలోకి రాలేమని గ్రహించి, వాటిని తొలగించాలని పోరాడటం మొదలు పెట్టారు. దీంతో పండిట్ల మీద దాడులు జరిగాయి. చాలామంది లోయను వదిలి వెళ్ళిపోయారు. పండిట్లకు మద్దతుగా ప్రభుత్వం మిలటరీ దించింది హింస పెరిగింది. పాకిస్తాన్‌తో యుద్ధం పరిస్థితిని శ్మశానం లా మార్చింది. ఈడెబ్బై యేళ్లలో దాదాపు డెబ్బై లక్షలమంది చనిపోయి వుంటారు. ఒక్క వాజపేయి పాలనలోనే లక్షకు పైగా కాశ్మీరీ యువకులు తీవ్రవాదుల పేరుతో హత్య కావించబడ్డారు. మోది పాలనలో అంతకన్న ఎక్కువమంది చనిపోయారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఏ హిందూ రాజు కోసం, ఏపండిట్ల కోసం 370,35ఎ పెట్టారో, అవి వాళ్ళకు ఉపయోగపడవని ఆర్ఎస్ఎస్,శ్యాంప్రసాద్ ఎప్పుడైతే గ్రహించాడో అప్పుడు వాటిని రద్దు చేయాలని అన్నాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే రాజ్యాంగ సభలో సభ్యునిగా వున్నప్పుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ 370,35ఎలను వ్యతిరేకించలేదు. నేషనల్ కాన్ఫరెన్స్ పవర్‌లోకి వచ్చాక,అంటే 1952 తర్వాత వ్యతిరేకించడం మొదలుపెట్టారు. సరే, హైదరాబాద్,కాశ్మీర్ రాజులు 1956 తర్వాత నిర్వీర్యం అయ్యారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల పేరుతో దేశమంతా సవర్ణులు అధికారంలోనికి వచ్చారు. మోది ఇప్పుడు మత ప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటుచేశారు. రెండు రాష్ట్రాలను ఆయన కేంద్ర పాలిత ప్రాంతాలుగా చేశారు. గవర్నర్ పెత్తనం అంటారు కానీ నిజానికి కేంద్రప్రభుత్వం వాటిని పాలిస్తుంది. కాశ్మీరీ సమస్య ఈ చర్య ద్వారా పరిష్కారం కాదు. పండిట్లకు కూడా ఈ నిర్ణయం వల్ల లాభం ఉండదు. పైగా పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టు అవుతుంది. జమ్మూ ప్రాంతాన్ని గుజరాతీ,రాజస్థాన్ వ్యాపారులు నెమ్మదిగా ఆక్రమిస్తారు. ఇద్దరు కొమట్లు కాశ్మీరును పండిట్ల కోసం విడగొట్టలేదు. గుజరాత్ మార్వాడీ వ్యాపారుల కోసం విడగొట్టారు. పండిట్లు కోరుతున్న అధికారం,స్వేచ్ఛ వీళ్ల ప్రవేశంతో కోల్పోతారు. కథ మళ్ళీ మొదటికొస్తుంది. కాశ్మీర్ సమస్య ముగిసిపోలేదు. అది మరో రూపం తీసుకుంది. అంతే.....

# కాశ్మీర్‌పై పాక్ పార్లమెంట్‌లో రచ్చ - దిక్కుతోచని స్థితిలో ఇమ్రాన్‌ఖాన్

హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-జమ్మూకాశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ, ఆర్టికల్ 370,ఆర్టికల్ 35ఎ రద్దుపై పాకిస్తాన్ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. జమ్మూకాశ్మీర్ అంతర్జాతీయ వివాదం అన్న ఇమ్రాన్‌ఖాన్ తమను సంప్రదించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారని ప్రశ్నించారు. జమ్మూకాశ్మీర్‌పై భారత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో పాకిస్తాన్ పార్లమెంట్‌లో రగడ చోటుచేసుకుంది కాశ్మీర్ అంశంపై చర్చించేందుకు నిర్వహించిన సమావేశాలకు పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ గైర్హాజరయ్యారు. ప్రధాని గైర్హాజరుపై ప్రతిపక్ష పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసింది. దీంతో పాక్ పార్లమెంట్‌లో రభస చోటు చేసుకుంది. విపక్షాల నినాదాలతో పార్లమెంట్ మార్మోగిపోయింది. విపక్షాలను స్పీకర్ ఎంత వారించినా మార్పు రాకపోవడంతో స్పీకర్ తన ఛాంబర్ నుంచి వెళ్ళిపోయారు. దాంతో అర్ధాంతరంగా పాకిస్తాన్ పార్లమెంట్ సమావేశాలు మధ్యలో నిలిచిపోయినట్లు అయ్యింది. ఇకపోతే జమ్మూకాశ్మీర్‌పై భారతం తీసుకున్న నిర్ణయం ఐక్యరాజ్యసమితి తీర్మానాలకు వ్యతిరేకమంటూ పాకిస్తాన్ విమర్శనాస్త్రాలు సంధించింది. పాకిస్తాన్ విమర్శలపై ఇస్లామిక్ దేశాల సమాఖ్య ఎలాంటి ప్రకటనా చేయలేదు.

మలేసియా,టర్కీ దేశాల ప్రధానులతో పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ స్వయంగా ఫోన్‌లో మాట్లాడినా కూడా వారి నుంచి స్పందన కరువైంది. అటు పాకిస్తాన్‌కు మిత్రదేశమైన చైనా సైతం జమ్మూకాశ్మీర్ విషయంలో ఎలాంటి ప్రకటనలు చేయకుండా తటస్థంగా ఉండిపోయింది. ఎలాంటి మద్దతు లేకపోవడంతో ఇమ్రాన్‌ఖాన్ దిక్కుతోచని స్థితిలో ఉన్నారట.

# రెండవ రాజధానిగా హైదరాబాద్ కానుందా....?



అమరావతి,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :- 72 సంవత్సరాలుగా జమ్మూ కాశ్మీర్ విషయంలో సమస్యలు సృష్టిస్తూ వస్తున్న ఆర్టికల్ 370. ఆర్టికల్‌ను కేంద్రప్రభుత్వం ఐదు నిమిషాల వ్యవధిలో ప్రవేశపెట్టి రద్దును ఆమోదింపజేసుకుంది. రద్దుకు రాష్ట్రపతి ఆమోదం పొందడంతో వెంటనే ఇంప్లిమెంట్ అయ్యింది. ఆర్టికల్ 370ని రద్దు చేయడమే కాకుండా జమ్మూ కాశ్మీర్‌ను మూడు భాగాలుగా విభజించారు. రాజ్యసభలో బిజేపికి స్పష్టమైన మెజారిటీ ఉండటంతో రీ ఆర్గనైజేషన్ బిల్లు ఆమోదం పొందింది. ఈ బిల్లు ఆమోదం పొందటంతో జమ్మూ కాశ్మీర్‌లో మార్పులు చకచకా జరిగిపోతున్నాయి. గత నాలుగు రోజులుగా జమ్మూకాశ్మీర్ విషయంలో కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలకు నిన్న స్పష్టత రూపం ఇచ్చింది. రాష్ట్రంలో చట్టసభలు ఉన్నప్పటికీ పోలీస్ వ్యవస్థ వంటి కీలకమైన అంశాలు గవర్నర్ పరిధిలో ఉంటాయి. ఇదిలా ఉంటే కేంద్రం మదిలో ఇంకో ఆలోచన కూడా ఉన్నట్లు తెలుస్తోంది. సౌత్‌లో బీజేపి పాగా వేయాలని చూస్తుంది. ఎక్కడ పార్టీ బలంగా ఉన్నదో అక్కడి నుంచే మొదలు పెట్టాలని చూస్తున్నట్లు ఊహాగానాలు వినబడుతున్నాయి. ఇదిలా ఉంటే, దేశంలో రెండో రాజధానిగా హైదరాబాద్‌ను ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని రాజకీయ పార్టీలు గతంలో ఈ డిమాండ్ చేశారు కూడా. హైదరాబాదను రెండో రాజధానిగా చేస్తే...సౌత్ కూడా అభివృద్ధి చెందుతుందని గతంలో కొంతమంది నేతలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణా విడిపోయాకా.. తెలంగాణ రాజధానికి హైదరాబాద్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది అన్నది ఆసక్తిగా మారింది. ఢిల్లీ లాగా హైదరాబాద్‌ను కూడా ఒక రాష్ట్రంగా మార్చి దానికి కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించి..రెండో రాజధానిని ఏర్పాటుచేయ్యొచ్చు. ఇలా చేస్తే తెలంగాణా భారీగా నష్టపోవాల్సి వస్తుంది. తెలంగాణాకు ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తుంది. ఒకవేళ కేంద్రం మదిలో ఇలాంటి ఆలోచన ఉంటే.. తెలంగాణ ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుంది....?పార్టీలు కేంద్రాన్ని ఎలా ఎదుర్కొంటాయి...?అసలు కేంద్రం అలాంటి ఆలోచనలు చేస్తుందా...?ఏమో చెప్పలేం. దేశంలో ఎక్కడ ఏ చిన్న ఉగ్ర అలజడి జరిగినా దాని మూలాలు హైదరాబాద్‌లో వుంటాయని గతంలో కొందరు రాజకీయ నాయకులు బహిరంగంగా విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఆశ్చర్యపోనవసరం లేదు.

# ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్ ఛైర్‌పర్సగా వాసిరెడ్డి పద్మ



విజయనగరం,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :- వాసిరెడ్డి పద్మకు కీలక పదవిని ఎ.పి.ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్‌గా నన్నపనేని రాజకుమారి రాజీనామీ చేయడంతో ఆమె స్థానాన్ని సీఎం జగన్ భర్తీ చేశారు. వైసిపీ అధికార ప్రతినిధిగా పనిచేసిన వాసిరెడ్డి పద్మను నియమించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను అధికారులు గురువారం విడుదల చేశారు. త్వరలోనే ఆమె బాధ్యతలు చేపట్టనున్నట్టుగా తెలుస్తుంది. కృష్ణా జిల్లాకు చెందిన వాసిరెడ్డి పద్మ 2011 సంవత్సరంలో వైసిపిలో చేరారు. అప్పటి నుంచి పార్టీ తరుపున ప్రతి విషయంలో నూ ఆమె తన వాదనను బలంగా వినిపిస్తున్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అధికార పార్టీకి ధీటుగా ఆమె పార్టీ సిద్ధంతాలను బలంగా తీసుకెళ్ళారు. అయితే ప్రత్యక్ష ఎన్నికల్లో ఆమె పోటీ చేయకపోవడంతో ఎంతో కీలకమైన మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవిని ఇచ్చారు. తాజాగా రాజీనామా చేసిన నన్నపనేని రాజకుమారి కమ్మ సామాజిక వర్గానికి చెందిన మహిళకావడంతో అదే సామాజిక వర్గానికి చెందిన వాసిరెడ్డి పద్మకు సి.ఎం.జగన్ అవకాశం కల్పించారు.

# గ్రామ వాలంటీర్ పోస్టుల భర్తీకి మరో నోటిఫికేషన్




విజయవాడ,హ్యూమన్ రైట్స్,ఆగస్టు : ఆంధ్రప్రదేశ్‌లో గ్రామవాలంటీర్ పోస్టులకు మరోసారి నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. గ్రామవాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు పూర్తయి... ఎంపికైన అభ్యర్థుల జాబితాను జిల్లాల వారీగా విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే అర్హులైన అభ్యర్థుల కొరత కారణంగా వివిధ జిల్లాల్లో ఎంపిక చేయని, ఎంపికైనా ముందుకురాని అభ్యర్థుల కారణంగా దాదాపు 18వేల గ్రామవాలంటీర్ పోస్టులను భర్తీ చేయలేకపోయారు. దీంతో మరోసారి జిల్లాలవారీగా మార్గదర్శకాలు రూపొందించి...ఉద్యోగ ప్రకటన విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 4లక్షలకు పైగా గ్రామ,పట్టణ వాలంటీర్ ఉద్యోగాల భర్తీకి జూన్‌లో నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి జూన్24 నుంచి జూలై 5వరకు దరఖాస్తులను స్వీకరించారు. పట్టణ (వార్డు) వాలంటీర్ ఉద్యోగాలకు జూలై 10 వరకు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం జూలై 11 నుంచి 25 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపికైన అభ్యర్థుల మెరిట్ జాబితాను జిల్లాల వారీగా విడుదల చేశారు. ఎంపికైన వారిలో కొంతమంది

# రెండో జనరేషన్ యువత రైతుగా మారి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావడంలేదు పిల్లి సుభాష్ చంద్రబోస్




కాకినాడ,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-ఇప్పటికే ఉభయ గోదావరి జిల్లాల,కృష్ణా జిల్లా నుంచి దాదాపు 3లక్షల మంది రైతు కుటుంబాలకు చెందిన వారు ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్ళడం జరిగిందన్నారు. ఈ రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరిచేందుకు ఎంత ఖర్చైనా పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ తెలిపారు. విలువైన సూచనలు, సలహాలు ప్రభుత్వానికి మేలు జరిగేలా ఉండాలని జాయింట్ కలెక్టర్లకు సూచించామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. అదే విధంగా కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా భూ సర్వే(రీసర్వే)చేపట్టి భూములకు ఒక నిర్దిష్టమైన సంఖ్యను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే ఆర్థికశాఖ నుంచి స్పష్టత వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేదలకు ఇళ్ళ పట్టాలు, స్వంత ఇంటి కల సాకారం చేయడం ప్రభుత్వ మరో ప్రాధాన్యత కార్యక్రమమని ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. రాబోయే ఉగాది నాటికి దాదాపు 25 లక్షల మందికి నివాసయోగ్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పేదల ఇళ్ల పట్టాలకు ఎంత స్థలం కావాలో వివరాలు తీసుకుంటున్నామన్నారు. ఇళ్ల స్థలాలను సేకరిస్తామని,అవసరమైతే కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఆగస్టు16వ తేదీ నుంచి గ్రామ వాలంటీర్ల వ్యవస్థ అందుబాటులోకి రానుందని, ప్రతి సంక్షేమ కార్యక్రమం పేద ప్రజల దగ్గరకు తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి అన్నారు. ఉపముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్‌సింగ్,సర్వే అండ్ సెటిల్‌మెంట్ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి,సీసీఎల్ఏ సెక్రటరీ చక్రవర్తి పాల్గొన్నారు.

# ఎన్.ఎం.సి.బిల్ అంటే ఏమిటి..?

కాకినాడ,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-మేము డాక్టర్స్ గత కొన్ని రోజులుగా ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నాం కానీ మాకు ఎలాంటి మీడియా కవరేజ్‌లేదు.ఎలాంటి రాజకీయ అండలేదు. వైద్య విద్యార్థులు నిరాహారదీక్షలు చేస్తున్నాం. విద్యార్థుల తల్లిదండ్రులకు తప్ప ఈ విషయం ఎవరికీ తెలియదు. ఈ బిల్లు దేని గురించి అంటే...? 1,1950 నుండి మనదేశంలో "ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఆక్ట్" ఉండేది. దీని ప్రకారం దేశములో ఉన్న వైద్య కళాశాలు నడిచాయి. కానీ ఇప్పుడు దాన్ని తొలగిస్తు "నేషనల్ మెడికల్ కమిషన్"(ఎన్.ఎం.సి) అనే బిల్లు నీ ప్రవేశపెట్టారు. పెరుగుతున్న జనాభాతోపాటు డాక్టర్స్ కూడా పెరగాలి. అప్పుడే కదా అందరూ ఆరోగ్యంగా ఉంటారు. అని ఈ బిల్‌ని తిస్కొస్తునంఅని చెప్తున్నారు కాని వాళ్ళు డాక్టర్లను ఎలా పెంచుతున్నారు అంటే 6 సంవత్సరాలు చదివే ఎంబిబిఎస్‌కి బదులు కంపోండర్‌లకు,లాబ్ టెక్నీషియన్స్‌లకు, ఆర్ఎంపిలకు, పీఎంపీలకు 6 నెలల బ్రిడ్జికోర్స్ ఇస్తున్నారట. ఈ 6 నెలల కోర్స్‌తో డాక్టర్ లైసెన్స్ ఇవ్వబడుతుంది. దీనివల్ల ఏరాజకీయ నాయకుడు నష్టపోడు మన జనమే నష్టపోయేది ఈ నకిలీ వైద్యం వల్ల ఇప్పటికే చాలా ప్రాణాలు కోల్పోయారు డాక్టర్ల సంఖ్యను పెంచాలి అంటే వైద్య సీట్లను పెంచాలి.కనీ నకిలీ వైద్యం నీ ఎలా ప్రవేశిస్తుంది అని మా ఆవేదన. ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో ముందు 85శాతం సీట్లు గవర్నమెంట్ కింద ఉండేవి. కానీ ఇప్పుడు ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం దీనిని 50 శాతంకి కుదించారు. దీని వల్ల మెరిట్‌తో రాంక్‌లు సాధించిన విద్యార్థులు నష్టపోతారు. దీనివల్ల ఫ్రీ సీట్లు తగ్గిపోతాయి. పేద విద్యార్థి ఎప్పటికీ డాక్టర్ అవలేడు. ఈ 50శాతం సీట్లు 2నుండి 5 కోట్ల వరకు ధర చేస్తాయి. అంతేకాకుండా ఎగ్జాం వల్ల వైద్య విధ్యార్థులు చాలా నష్టం జరుగుతుంది. ఈ ఎగ్జామ్‌లో చాలా తిరకాసులు ఉన్నాయ్. దీనివల్ల మెరిట్ విద్యార్థులకి అన్యాయం జరుగుతుంది. నకిలీ డాక్టరులకు లైసెన్స్ ఇచ్చి ప్రజల ఆరోగ్యాన్ని ముప్పులో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**హోమ్‌మంత్రి మేకపాటి సుచరిత కామెంట్స్:-** రాష్ట్రంలో అన్ని పోలీస్‌స్టేషన్లు వుమెన్ ఫ్రెండ్లీ పిఎస్‌లు మారుస్తాము. తమ ప్రభుత్వంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నాము. జూడాలపై పోలీసుల దాడి సరికాదు..దానిపై శాఖా పరమైన దర్యాప్తు చేస్తున్నాము. జూడాలు తమ హక్కుల కోసం ధర్నాలు చేసుకోవచ్చు. కానీ పోలీసులకు సమాచారం అందించాలి.

# మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి భారతరత్నప్రధానం



న్యూఢిల్లీ,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో 2019 సంవత్సరానికి గాను ముగ్గురు ప్రముఖులకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ భారతరత్న అవార్డులను ప్రధానం చేశారు. ప్రణబ్ ముఖర్జీ,భూపేన్ హజారికా తరుపున ఆయన కుమారుడు తేజ్‌హజారికా,నానాజీ దేశ్‌ముఖ్ తరపున దీన్‌దయాళ్ ఇనిస్టిట్యూట్ ఛైర్మన్ వీరేంద్రజిత్‌సింగ్ భారతరత్న అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. భారతరత్న అవార్డు పొందిన రాష్ట్రపతులు రాజేంద్రప్రసాద్,సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్‌హుస్సేన్, వీవీగిరి సరసన ప్రణబ్ ముఖర్జీ కూడా చేరారు.

# ఎ.పి రాజధాని నుండి విశాఖకు డబుల్ డెక్కర్ రైలు త్వరలో....



గుంటూరు,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :- రాజధాని ప్రాంతం నుంచి డబుల్ డెక్కర్ రైలు పరుగులు తీయడానికి సిద్ధమౌతుంది. త్వరలోనే ఈ రైలు పట్టాలు ఎక్కబోతుంది. ఈ విషయాన్ని కేంద్ర రైల్వేశాఖమంత్రి పియూష్‌గోయల్ ప్రకటించారు. విజయవాడ నుంచి విశాఖపట్నం వరకు కొత్తగా డబుల్ డెక్కర్ రైలును నడుపనున్నారు. ఇప్పటి వరకు విశాఖపట్నం నుంచి తిరుపతికి డబుల్ డెక్కర్ ఉదయ్‌రైలును నడుపుతున్నారు. విజయవాడ రాజధాని ప్రాంతమయ్యాక విశాఖ నుంచి రాకపోకలు బాగా పెరిగాయి. ఉత్తరాంధ్రతోపాటు గోదావరి జిల్లాల ప్రయాణికులకు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు విజయవాడ నుంచి నడిపే డబుల్ డెక్కర్ రైలు ఉపయోగపడుతుంది. ఇప్పటికే ఇక్కడి నుంచి రత్నాచల్‌ను నడుపుతున్నారు. దీనికి ప్రయాణికుల రద్దీ చాలా ఎక్కువగా ఉంటుంది.ఈ తరుణంలో కొత్తగా డబుల్ డెక్కర్ రైలును నడపడానికి కేంద్ర రైల్వేశాఖ నిర్ణయించింది. త్వరలోనే ఈ రైలు పట్టాలు ఎక్కుబోతుంది.

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించే విధంగా వాట్సాప్ నెంబర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ సిందు శర్మ




జగిత్యాల,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :- ప్రజల నుండి వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు,సమస్యలను స్వీకరించడానికి గాను జగిత్యాల జిల్లా ఎస్.పి సింధుశర్మ ఐపిఎస్ వాట్సాప్ నెంబర్ **9346987153** ని ఆవిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు వారి ఫిర్యాదులను నేరుగా పిర్యాదు చేయలేనివారు, దూరప్రాంతాల్లో ఉన్న వారు జిల్లా పోలీసు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. నేటి ప్రపంచములో అత్యధిక మంది ప్రజలు వాట్సాప్,ఫేస్‌బుక్‌వంటి సామాజిక మద్యమాల ను వినియోగిస్తు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. అని ఈ యొక్క అధునాతన పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని పోలీసు వారి సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తముగా వాట్సాప్ సేవలు ప్రవేశపెట్టామన్నారు. ఇందుకో సం9346987153 నెంబర్‌ను కేటాయించినట్లు తెలిపారు. ఈ వాట్సాప్ నెంబర్ ద్వారా జిల్లా పరిధిలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా క్షణాల్లో పోలీసు అధికారులకు సమాచారం చేరవేయవచ్చు అన్నారు. ప్రదానంగా ఫిర్యాదులు,నేరాలు, ఉమెన్‌హారస్మెంట్స్,ఈవ్‌టీజింగ్,రోడ్డు ప్రమాదాలు వెంటనే స్పందించి ఫోటోలు, వీడియోలు తీసి వాట్సాప్ ద్వారా చేరవేసి బాదితులకు సహాయం చేయవచ్చు అన్నారు. సమాచారం చేరవేసే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎల్లవేళలా వాట్సాప్ సేవలు అందుబాటులో ఉండే విధంగా ఐటికోర్ టీంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేశామన్నారు. వాట్సాప్ ద్వారా ఆ విభాగం సమాచారాన్ని స్వీకరించి వెంటనే స్పందించి ఆ పరిధిలోని డీఎస్పీలు ఇన్‌స్పెక్టర్లు,ఎస్సైల దృష్టికి తీసుకెళ్ళి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు మల్లారెడ్డి, వెంకటరమణ, ఐటీ కోర్ టీం ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపుల్లో 12వేల ఉద్యోగాలు..!



అమరావతి,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-అమరావతి, ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం దుకాణాలు నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో అందులోనూ యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 3500షాపుల్లో సిబ్బంది నియామక ప్రక్రియ చేపట్టేందుకు ఎక్సైజ్‌శాఖ సన్నద్ధమైంది. జాయింట్ కలెక్టర్ల ద్వారా సిబ్బందిని ఎంపిక చేయనున్నారు. పట్టణాల్లోని షాపుల్లో నలుగురు,గ్రామీణ ప్రాంతాల్లోని షాపుల్లో ముగ్గురు చొప్పున పనిచేస్తారు. అందులో ఒకరు సూపర్‌వైజర్ కాగా మిగిలిన వారు సేల్స్‌మెన్. సూపర్‌వైజర్‌కు రూ. 17500. సేల్స్‌మెన్‌కు రూ. 15,000 వేతనాలు ఇస్తారు. 3500షాపులకు దాదాపు 12వేల మందిని తీసుకుంటారు. సూపర్‌వైజర్‌కు డిగ్రీ,సేల్స్‌మెన్‌కు ఇంటర్ విద్యార్హతగా నిర్ణయించారు. కాగా గతంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మద్యం దుకాణాలు నిర్వహించినప్పుడు అందులోకి తీసుకున్న సిబ్బంది నుంచి సెక్యూరిటీ డిపాజిట్లు స్వీకరించారు. ఇప్పుడా స్థానంలో బాండ్లను స్వీకరించనున్నారు. నగదు నిల్వలు వారివద్దే ఉంటాయి. కనుక, ఎవరైనా అవకతవకలకు పాల్పడితే బాండ్ల ఆధారంగా రికవరీ చేయడానికి నిర్ణయించారు. ఒక ఏడాదికే ఒక ఏడాది ప్రాతిపదికన మాత్రమే సిబ్బందిని తీసుకోవాలని నిర్ణయించారు.

# విద్యార్థులకు బస్‌పాస్‌లపై రాయితీ పెంచిన ప్రభుత్వం


బస్సులో ప్రయాణిస్తూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఏపి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎపిఎస్ఆర్టీసి ద్వారా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీ బస్‌పాసుల పరిధిని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి దాకా 35 కిలోమీటర్లు ఉండగా... తాజాగా ఆ పరిధిని 50 కిలోమీటర్లకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఇసుకను పిండితే డబ్బులే..డబ్బులు



రావులపాలెం,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-కింది స్థాయి సిబ్బందికి పండుగే..పండుగ. కొరవడిన పర్యవేక్షణ..ఇష్టానుసారం దోపిడీ. కిందిస్థాయి సిబ్బంది చేతివాటం. రోజువారీ, అక్రమ సంపాదన, ఒక్కొక్కరికి రూ.10వేల పైనే. క్వారీలో విధులు నిర్వహిస్తున్న 6 గురు అధికారిక మేనా....? కన్నెత్తి చూడని,వి.ఆర్.ఓ,ఆపై స్థాయి అధికారులు. బాటకు వసూలు చెయ్యాల్సింది....రూ.30 మాత్రమే...500,200,100,నోట్లకు చిల్లర వెనుకకు ఇచ్చే పరిస్థితిలేదు. ఆకస్మిక తనిఖీ చేస్తే అసలు బండారం బట్టబయలు. తామేమీ తక్కువ కాదంటూ దండుకొంటున్న ముఠా కూలీలు. నిబంధనల ప్రకారం రూ.300 లోడింగ్‌కి చెల్లిస్తే, బాడి మాత్రానికే సరి...మరో రూ.200ఇస్తే,అదనంగా లోడింగ్. ఇసుక కావాలంటే, మైనింగ్ అధికారుల,అనుమతి వుండాల్సిందే అంటున్న తోట్ల వల్లూరు తహశీల్దార్ దుర్గప్రసాద్. 10 రోజులకు కానీ అనుమతులు రాని పరిస్థితి (ఇంటి ప్లాన్ ఉంటే). రూ.500 ఇస్తే, అనుమతులు లేకుండా టోకెన్లు పంపిణి..చేస్తున్న సిబ్బంది. రోజువారీ, అనుమతులు,ఎన్ని,ఎన్ని ట్రక్కులకు టోకెన్లు చింపారో..లెక్కలేని వైనం. అధికారుల అనుమతులకు, లోడింగ్‌కు పొంతన లేని వైనం. దొడ్డిదారిన వెళ్ళే వారికి, మామూళ్ల మత్తుతో,రాచమార్గం ఇస్తున్న సిబ్బంది. వాస్తవ వినియోగదారులకు నిబంధనలు. ట్రాక్టర్ యజమానులకు, యే నిబంధన, యే అనుమతితో, ఇసుక లోడింగ్‌చేస్తున్నారో..క్వారీలో ఉన్న సిబ్బందికి తహశీల్దార్‌కే తెలియాలి. ఇచ్చిన అనుమతి ప్రకారమే రవానా, దిగుమతి అంశాలు పట్టించుకోని అధికారులు, పక్కదారి పట్టిన ఉచిత ఇసుక. టిడిపి పాలనలో తోట్లవల్లూరు మండలం రోయ్యూరు నుండి సుమారు 30 కోలోమీటర్లు దూరంలో ఉన్న ఉయ్యూరుకు 1800కు ఇసుక వస్తే, నేడు 7 కిలోమీటర్లు దూరంకు 6000 పలుకుతున్న ఇసుక తోట్లవల్లూరు రెవెన్యూ అధికారుల ఉదాసీనత, కింది స్థాయి సిబ్బంది, చేతివాటం ...సామాన్యులను అవస్తల పాలు చేస్తుంటే అక్రమార్కులకు వ్యాపారులకు కాసులు కురిపించే కామధేనువు లా ఇసుక మారటంతో, కిందిస్థాయి సిబ్బంది, ఇసుకను పిండి,జేబులు నింపుకుంటున్నారు అనటంలో సందేహం లేదనే చెప్పాలి.

## నిండిన జలాశయాలు - అన్నదాత ముఖాల్లో ఆనందాలు జగన్ ట్వీట్



ప్రకాశం,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-పదేళ్లుగా ఎన్నడూ లేని విధంగా ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీశైలం,నాగార్జున సాగర్ ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. 2009 తర్వాత అంతటి పెద్ద ఎత్తున జలాశయాలకు నీటి నిల్వలు చేరుకోవడం ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంలో సి.ఎం.జగన్ హర్షం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. శ్రీశైలం,నాగార్జునసాగర్ జలాశయాలు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యాన్ని చేరుకున్నాయి. దిగువ ప్రాంతాల ఆయకట్టును తడిపేందుకు కృష్ణమ్మ పరవళ్ళ తొక్కుతోందంటూ సంతోషం వ్యక్తం చేశారు. అన్నదాతల ముఖాల్లో ఆనందాలు నింపేలా ప్రకృతి సహకరించడం రైతన్నలకు శుభసూచకమంటూ సీఎం జగన్ స్పష్టంచేశారు. ఇకపోతే 2009లో ఆనాడు వైయస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు జలాశయాలు నిండుకున్నాయి. తాజాగా జగన్ పాలనలో జలాశయాలు నిండుకుండను తలపిస్తుండటం విశేషం.

# ఆంధ్రప్రదేశ్ పోలీస్ - మహిళల సంరక్షణ కొరకు....

ఏలూరు,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-ఆంధ్రప్రదేశ్ పోలీస్‌లు మహిళల రక్షణ కోసంమంచి సర్వీస్ ప్రారంభించారు. మీరు ప్రయాణించే కార్,క్యాబ్,ఆటో,నెంబర్‌ను 9969777888కు ఎస్.ఎం.ఎస్ చేయండి. మీకు ఒక ఎస్.ఎం.ఎస్.వస్తుంది. అంటే మీ ప్రయాణించే వాహనం జిపిఆర్ఎస్‌కు అనుసంధానం అవుతుంది. మరింత మంది ఆడపడుచులకు ఈమెసేజ్ అందే వరకు పంపించండి..తెలియజేయండి.

# విద్యాశాఖపై సీఎం. వైఎస్ జగన్ సమీక్ష

విజయనగరం,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి శనివారం విద్యాశాఖపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం స్కూళ్ళ రూపురేఖలను మార్చడంపై విద్యాశాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. తొలివిడతలో 12,918ప్రాథమిక పాఠశాలలు,3,832 హైస్కూళ్ల రూపురేఖలు మార్చాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.టాయిలెట్లు, ఫ్యాన్లు,లైట్లు,తాగునీరు,నీళ్లు,ఫర్నిచర్,పెయింటింగ్స్,తరగతి గదులకు మరమ్మత్తులు,బ్లాక్‌బోర్డ్స్ కార్యక్రమాలతో పాటు అదనపు తరగతి గదులను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని98శాతం అంటే సుమారు42,655పాఠశాలల వీడియోలు,ఫోటోలు తీసిన విద్యాశాఖ దాదాపు 10.88లక్షల ఫోటోలను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసింది. అన్ని సదుపాయాలు కల్పించిన తర్వాత మళ్లీ ఫోటోలు తీసి ప్రజలముందు ఉంచాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కొన్ని చోట్ల అన్ని తరగతులకూ ఒకే టీచర్ ఉన్నారన్న విషయాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి తరగతికి తప్పనిసరిగా ఒక టీచర్ ఉండాలని,విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా టీచర్లను నియమించాలని సీఎం.జగన్ పేర్కొన్నారు.

# ఉగాది నాటికి అందరికి నివేశన స్థలాలు

ఒంగోలు,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-జిల్లా కేంద్రం ఒంగోలులో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతవహించారు. ముఖ్య అతిధిగా రాష్ట్ర విద్యుత్ ఆటవీ శాఖమంత్రి బాలినేని మాట్లాడుతూ,జిల్లాలోని ఆదివాసీల సంక్షేమానికి దోహదపడతానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీలకు 250 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. సిఎం పాదయాత్రలో ఆదివాసీల కష్టాలుచూసి,నేడు అధికారంలోకిరాగానే వారి అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికే మొదలు పెట్టారని గుర్తుచేశారు. ఉగాది నాటికి అందరికీ నివేశన స్థలాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆదివాసీల చిన్నారులను బడికి పంపిస్తే అమ్మవడి పథకం ద్వారా 15వేలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఉన్నత చదువుల కోసం సీఎం ప్రత్యేకంగా ఆదుకుంటారని తెలిపారు. అనంతరం గిరిజనులకు పునరావస నగదు చెక్కులను అధికారులు మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.

# పీ.ఎం.కే.ఎం.వై పథకం కింద రైతులకు నెలకు 3000 పెన్షన్..

నెల్లూరు,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-పీఎంకేఎంవై పథకం కింద రైతులకు నెలకు 3000 పెన్షన్...ప్రారంభమైన రిజిస్ట్రేషన్లు...దేశంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. ప్రధానమంత్రి కిసాన్‌మాన్ ధన్ యోజన పథకం కింద రైతులకు పెన్షన్ ఇవ్వడానికి శ్రీకారంచుట్టింది.ఆపథకాన్నే పీఎంకేఎంవై పథకం అని కూడా అంటారు. ఈ పథకం ద్వారా నమోదు చేసుకున్న రైతుకు 60ఏళ్లు దాటాక...నెలకు 3000వేల రూపాయల పెన్షన్ లభిస్తుంది. ఈ స్కీమ్‌ను కేంద్ర బడ్జెట్‌లో ప్రవేశపెట్టింది.దేశవ్యాప్తంగా ఇవాళ్టి నుంచి పీఎంకేఎంవై పథకం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అయింది. మధ్యాహ్నం వరకు 418మంది రైతులు ఈ పథకం కింద తమ పేర్లను నమోదు చేసుకున్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. వాళ్లు ఎంత కష్టపడినా..ప్రతిఫలం మాత్రం దక్కడంలేదు. వాళ్లకు సామాజికంగా భద్రత కల్పించాలి. వాళ్ల ఆదాయ మార్గాలను పెంచాలి. అందులో భాగంగానే సీఎంకేఎంవై పథకాన్ని ప్రారంభించాం అని మంత్రి తోమర్ వెల్లడించారు. వచ్చే ఐదేళ్ళలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది. అందుకే కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో టచ్‌లో ఉంటూ ప్రతిరైతు కష్టలలో పాలుపంచుకుంటుంది.

## ఆటలో కాసుల మర్మం
## ఆదాబ్ హైదరాబాద్ అందిస్తున్న పరిశోధన సంచలన కథనం

### ఆర్థిక నేరగాళ్ళే ఓనర్లు...! .. సరిహద్దులు దాటిన కంపెనీలు

### ఫుట్‌బాల్ నిమ్మగడ్డ, .. 'సానా' క్రికెట్‌లో చాముండి

కాకినాడ,హ్యూమన్ రైట్స్, ఆగస్టు :-బ్యాంకులను వేలాది రూపాయలు కొల్లగొట్టే ఆర్థిక నేరగాళ్ల కొత్త ఆలోచన. అధికారబలంతో ఇబ్బడిముబ్బడిగా ఉచితంగా (?) వచ్చిన డబ్బు. హుందా జల్సాలకు వేదికల కోసం 'లీగ్' పోటీల పేరుతో హంగామా. టీవిలలో చూసి ఆనందపడే సగటు సామాన్య ప్రేక్షకుడికి తెలియని కొత్త కోణం బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్ వైపు దృష్టి పెట్టారు. ఈ ఫ్రాంచైజీల వెనుక ఉన్న ఆర్థిక మర్మం ఏమిటి..? ఆయా యజమానులు చేసే ఘనకార్యాలు ఏమిటి...?,ఇటీవల సెర్బియాలో అరెస్టైన నిమ్మగడ్డ ప్రసాద్ అసలు సెర్బియా ఎందుకు వెళ్లారు..?**ఆదాబ్ హైదరాబాద్ అందిస్తున్న పరిశోధన సంచలన కథనం**

**నిమ్మగడ్డకు సెర్బియా ఫుట్‌బాల్ లింకు..?:**-ఆర్థిక కేసుల కారణంగా పరిచయం అవసరంలేని వ్యక్తి నిమ్మగడ్డ ప్రసాద్ అలియాస్ మాట్రిక్ ప్రసాద్. ఆయన సెర్బియాకు ఎందుకు వెళ్లాడు. విహారయాత్రకు మాత్రం కాదు. ఫుట్‌బాల్ క్రీడాకుల గురించి అక్కడి క్రీడామంత్రితో మాట్లాడటానికి వెళ్లాడానికి తెలిసింది. సెర్బియా ఫుట్‌బాల్ ఆట ఆ దేశంలో ఫేమస్. వారి జాతీయ జట్టు టాప్ ర్యాంకుల్లో ఉంటుంది. ఈ సెర్బియా దేశ క్రీడాకారులను భారతదేశానికి తీసుకొచ్చి 'కేరళ బ్లాస్టర్స్' తరపున ఆడించాలనే దృక్పథంతో నిమ్మగడ్డ సెర్బియాకు వెళ్ళాడు. అయితే ఊహించని రీతిలో అవుట్ లుక్ నోటీసుల కారణంతో అనుకోకుండా అక్కడ అరెస్టయ్యారు.

**అనుబంధంతో మూడు ఆటలు :**-సచిన్ టెండూల్కర్,చిరంజీవి,అల్లు అరవింద్,నాగార్జున తదితరులతో నిమ్మగడ్డ ప్రసాద్‌కు సత్ సంబంధాలున్నాయి. సిఎం తో అనుబంధం ప్రత్యేకమైంది. ఇండియన్ సూపర్ లీగ్‌లో ఫుట్‌బాల్ ఆడే 'కేరళ బ్లాస్టర్స్'వాళ్లదే ప్రొకబడ్డీ లీగ్‌లో ఆడే 'తమిళ తలైవాస్' కూడా ఆమధ్య తీసుకున్నారు.

**నిమ్మగడ్డ వచ్చేది ఎప్పుడు..?:**-సెర్బియా దేశంలో కూడా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, ఓప్రధాని,ఓరాష్ట్రపతి, బహుళపార్టీ వ్యవస్థ ఉంది. సుప్రీం కోర్టు కూడా ఉంది. ఏదేశం చట్టాలు ఆ దేశానికి ఉంటాయి. ఇంతకీ నిమ్మగడ్డ కొన్ని షరతులతో విడుదలయ్యారు. బెయిల్ నిబంధనల మేరకు నిమ్మగడ్డ ఓ ఏడాది అక్కడ ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**'సాన'పట్టిన క్రికెట్‌లో...:**-సాన సతీష్ సిబిఐ అధికారులకే లంచం ఇవ్వజూపిన కేసులోను....ఇటీవలే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్(ఈడి)కారణంగా ప్రముఖంగా మీడియాలో నలుగుతున్నాడు. ఈయన గారికి సైతం క్రీడా లింకులు ఉండటం విశేషం. కాకినాడలో విద్యుత్ శాఖలో ఉద్యోగిగా ఉన్న సమయంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో చేరారు. ఈ సమయంలోనే చాముండేశ్వరీనాథ్‌తో సతీష్‌కు పరిచయం ఏర్పడింది. నాటి నర్సాపురం ఎంపి గోకరాజుగంగరాజు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ బాధ్యతల నుండి తప్పుకున్న తర్వాత ఈ బాధ్యతలను సతీష్ సానా స్వీకరించారు. అప్పటి సి.ఎం.వైస్‌తోపాటు కాంగ్రెస్ ఎంపి డాక్టర్ కేవిపి రామచంద్రరావు,సినీ నటుడు చిరంజీవితోపాటు పలువురు పారిశ్రామికవేత్తలతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని సతీష్ అప్పట్లో చెప్పుకొనేవాడు. తెలంగాణ బాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఉన్న చాముండేశ్వరీనాథ్ గోల్డ్ కోస్ట్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. తూర్పుగోదావరి క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పటి నుంచి ఈ సానా సతీష్‌తో చాముండేశ్వరీనాథ్ కు పరిచయం ఉంది. అయితే వజ్రాల కేసులో ఈ చాముదేశ్వరీనాథ్‌కు కూడా ఈడి నోటీసులు ఇచ్చింది. వెలుగులోకి రావల్సిన కోణాలు ఇంకెన్నో ఉన్నాయి.

**ధోని దస్త్రాల ధృవీకరణ:**-ఆమ్రపాలి స్కామ్,ఇళ్ళు కట్టిస్తామని వేల కోట్లు ప్రజల నుంచి వసూలు చేసి, వేల కోట్ల డబ్బును డొల్ల కంపెనీలకు చేరవేసిన భారీ కుంభకోణం ఇది. సుప్రీంలో విచారణ జరుగుతుంది. ఈ నేపథ్యంలో ధోని భార్యకు సంబంధించిన అధికారిక లావాదేవీలకు సంబంధించిన సుమారు 500 పేజీలను నిఘా విచారణ అధికారులు ధృవీకరించి న్యాయస్థానానికి అందించినట్లు తెలిసింది. సదరు భాగస్వామ్యం కలిగిన సంస్థలపై రెరా, ఫెమా,మనీలాండరింగ్,తప్పుడు లావాదేవీలు వంటి బోలెడు కేసులున్నాయి. అందులో ఒకటి ఆమ్రపాలి మహి డెవలపర్స్, నేరుగా ఆమ్రపాలి వ్యవహారాలతో ధోనికి సంబంధాలున్నాయి. అందులో ధోని భార్య సాక్షి పేరిట 25శాతం వాటా ఉంది. మిగతా 75 శాతం వాటా ఆ ఆమ్రపాలి గ్రూపు సిఎండీ అనిల్‌కుమార్ శర్మపేరిట ఉంది. ఈ ఆమ్రపాలి డెవలపర్స్ కంపెనీలోకి ఆమ్రపాలి గ్రూపు నుంచే నగదు మళ్లించారు.

**ధోని రివర్స్ గేర్..:**-ఆమ్రపాలి గ్రూపుకి చాలాకాలంపాటు ధోని బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నాడు. ఈ కుంభకోణం బయటకొస్తున్నప్పుడు, అంటే మూడేళ్ల క్రితం తను బ్రాండ్ అంబాసిడర్ హోదా నుంచి వైదొలిగాడు. పైగా ఆరేళ్ళు తన సర్వీసెస్ వాడుకున్నందుకు తనకే ఆ గ్రూపు 40 కోట్లు బాకీ ఉందనీ, తనకే డబ్బు రావాలంటూ కోర్టు కెక్కాడు. ఆమ్రపాలి గ్రూపుకి 'రీతి స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్' అనే కంపెనీకి నడుమ కుడా లావాదేవీలున్నాయి. ధోని బేస్ట్ ఐపిఎల్ కంపెనీ సి.ఎస్.కేకి కెప్టెన్. ఆమ్రపాలికి ఈ సిఎస్‌కే నడుమ..ఈ సీఎస్‌కే రితి నడుమ కూడా బోలెడన్ని లావాదేవాలు నడిచాయి. ఈ కుంభకోణానికి సంబంధించిన ప్రత్యేక వార్తలు అందించిన పయనీర్ కథనాలు విచారణ అధికారులకు బాగా ఉపయోగపడుతున్నాయి.

# ప్రభుత్వం సుస్థిరంగా ఉంటేనే పెట్టుబడులు : సి.ఎం.జగన్



గుంటూరు,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :- **1.ఏపిలో పెట్టుబడులకు అపార అవకాశాలు. 2.మా బలహీనతలు మాకు తెలుసు. కానీ మా బలాలు కూడా మీకు చెప్పాలి.3. సుదీర్ఘ తీర ప్రాంతం, మంచి వనరులు మాసొంతం 4.వ్యవసాయం,విద్య,వైద్య రంగాల్లో మీ సహకారం కోరుతున్నాం.**

ప్రభుత్వం సుస్థిరంగా ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. పెట్టుబడుల ఆకర్షణకు అవినీతి రహిత పాలన అవసరమని ఆయన వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం పారదర్శకం పాలనతో ముందుకు వెళుతుందని,అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం విజయవాడలో జరుగుతున్న పెట్టుబడుల అవగాహన సదస్సులో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ కీలక ఉపన్యాసం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయి. మాకు హైదరాబాద్,బెంగుళూరు,చెన్నైలాంటి మెట్రో సిటీలు లేకపోవడం ఇబ్బందికరమే. మా బలహీనతలు మాకు మీకు తెలుసు. కానీ మా బలాలు కూడా మీకు చెప్పాలి. సుదీర్ఘ తీర ప్రాంతం, మంచి వనరులు మా సొంతం.సుస్థిర ప్రభుత్వం మాది. అవినీతి రహిత పాలన, పారదర్శక పాలన అందిస్తున్నాం. ఇటీవల చట్ట సభలోను చట్టం చేశాం. విప్లవాత్మక నిర్ణయాలను కూడా తీసుకున్నాం. మీ విశ్వాసం పొందేందుకు ఈ అంశాలు మీకు చెప్పదల్చుకున్నా. మాకు 970 కిలోమీటర్ల కోస్టల్ లైన్, నాలుగు ఓడరేవులు, ఆరు విమానాశ్రయాలు ఉన్నాయి. ఇది మా బలం. ప్రభుత్వం సుస్థిరంగా ఉంటేనే పెట్టుబడులు వస్తాయి. 86శాతం సీట్లు గెలుచుకున్నాం. పార్లమెంట్ సీట్లపరంగా చూస్తే దేశంలోనే నాలుగో అతిపెద్ద పార్టీ. పొరుగు రాష్ట్రాలతో మంచి సంబందాలు ఉన్నాయి. ఇక కేంద్రప్రభుత్వం అండదండలు కూడా మాకున్నాయి. పారదర్శకమైన విధానాలు. అవినీతి రహితపాలనకు కట్టుబడి ఉన్నాం. అన్ని స్థాయిల్లో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నాం. పెట్టుబడులు పెట్టేవారికి ధైర్యం కల్పించే బాధ్యత మాది. రెండు నెలల క్రితం ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నప్పుడు విద్యుత్ డిస్కంల పరిస్థితి దారుణంగా ఉంది.20వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. డిస్కంలు సంక్షోభంలో ఉన్నాయి. రెవెన్యూ తక్కువ ఉండి, వ్యయం పెరిగితే డిస్కంలు పనిచేయలేవు. అందుకే విద్యుత్ ఒప్పందాలపై (పీపీఎ) పున:మీక్షిస్తున్నాం. ఇది వివాదాస్పదమైన నిర్ణయం అని అంతా అనుకొవచ్చు. కానీ పంపిణీ సంస్థలను రక్షించుకోవాలి అంటే ఇది తప్పదు. వినియోగదారుల,పంపిణి సంస్థలు, ప్రభుత్వ ఎవరు నష్ట పోకూడదు అన్నదే మా విధానం. ఇవన్నీ మీకు తెలియాలి. అంతిమంగా పరిశ్రమలే ధరలు చెల్లించాలి. అందుకే ఈ వివాదాస్పద నిర్ణయం తీసుకున్నాం. ఒప్పందం కుదుర్చుకున్న వాటిలో అంతర్జాతీయ సంస్థలు, బ్యాంకులు, కార్పొరేట్ సంస్థలు ఉన్నాయి. కానీ ఈ నిర్ణయం తప్పదు. మీకు వాస్తవాలు తెలియాలి అలానే మాపై విశ్వసనీయత పెరగాలి.**ఆ బాధ్యత మాదే..**పరిశ్రమలు వస్తేనే ఉద్యోగాలు వస్తాయి. పరిశ్రమల్లో స్థానికులకు 75శాతం రిజర్వేషన్లు కల్పించటం అనే మరో నిర్ణయం తీసుకున్నాం. ఇదీ వివాదాస్పదమే. కాలుష్యం ఇచ్చే పరిశ్రమలు అక్కడి స్థానిక యువతకు ఉపాధి కల్పించకపోతే ఎలా. అమెరికాలో కూడా స్థానిక ఉద్యోగాలపై చర్చ జరుగుతోంది. ఉద్యోగ అవకాశాలు లేకపోతే పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఎలా ఇస్తారు. ప్రజలకు నమ్మకం కల్పించాలి. మీరు పెట్టే పరిశ్రమల్లో ఉద్యోగాల కోసం స్థానికంగా ఉండే ఇంజనీరింగ్ కళాశాలలో నైపుణ్యం శిక్షణ ఇప్పిస్తాం.పరిశ్రమకు కావాల్సిన అర్హతలు తెలుసుకుని శిక్షణ ఇస్తాం. ఎలాంటి నైపుణ్యం ఉన్నవారు కోరుకుంటుందో...అలాంటి యువతను మేం అందిస్తాం. ప్రతీ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఉంటుంది. స్థానికులకు ఉద్యోగాలు లేకపోతే వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. ఇక వనరుల విషయానికి వస్తే బ్లూ ఎకానమీలో మేము పటిష్టంగా ఉన్నాం. 13 జిల్లాలకుగానూ 6 జిల్లాల్లో విమానాశ్రాయాలు ఉన్నాయి. అయిదేళ్ళలో కొత్తగా మరో నాలుగు ఎయిర్‌పోర్టులు నిర్మిస్తాం. ఇక ఆక్వా ఉత్పత్తుల్లో మేమెంతో ముందున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలు నెలకొల్పేలా మీ సహకారం కావాలి. ఆక్వా రంగం వ్యవసాయ రంగాల్లో ఇది అవసరం. ఉత్పత్తిని పెంచే వినూత్న పద్దతులను అవిష్కరించాలని కోరుకుంటున్నా. కానీ మేము ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తి ప్రపంచ స్థాయిలో ఉండటం లేదు. వీటిని ఆ స్థాయికి తీసుకు వచ్చేందుకు మీ సహకారం కావాలి. **అవినీతి రహిత పరిపాలన అందిస్తాం:-**కాఫీ,ఆక్వా ఉత్పత్తులు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేస్తున్నా అంతర్జాతీయ స్థాయిలో మరింతగా ఎగుమతులు పెరగాల్సి ఉంది. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రవాణా రంగాలలో డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు రావాల్సి ఉంది. పాఠశాలలు, కళాశాలల్లో ఏపిలో చేరిక శాతం

25మాత్రమే ఉంది. వ్యవసాయం విద్య,వైద్యరంగాల్లో చాలా అవకాశాలు ఉన్నాయి. మీ సహకారాన్ని కోరుతున్నాం. నిజాయితీగల ప్రభుత్వం అలాగే, పారదర్శక విధానాలు,మంచి బృందం అందుబాటులో ఉంది. ఇక్కడ 62శాతం మంది ప్రజలు వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నారు. అందుకే విద్య,వైద్య,వ్యవసాయం కోసం ప్రత్యేక పథకాలు రూపొందిస్తున్నాం. మేం పారదర్శక,అవినీతి రహిత పరిపాలన అందిస్తామని ఖచ్చితంగా చెప్తున్నా. **మీ సహకారం కోరుతున్నాం**:-పోర్టులు,ఎయిర్‌పోర్టుల్లో పెట్టుబడులు పెట్టొచ్చు. నదుల అనుసంధానానికి కట్టుబడి ఉన్నాం. గోదావరి,కృష్ణా నదుల అనుసంధానానికి సహకారం కావాలి. డీజిల్ బస్సులను తీసేసి ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతాం. విశాఖపట్నంకు మెట్రో రాబోతుంది. విజయవాడ,గుంటూరు కూడా మెట్రో కూడా వస్తుంది. రాష్ట్ర చరిత్రలో ఎన్నడులేని తీర్పును ప్రజలు మాకు ఇచ్చారు. మాపై ప్రజల్లో భారీ నమ్మకాలు ఉన్నాయి. భారీ ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను కూడా కొనసాగిస్తున్నాం. పెట్టుబడులకు మీ సహకారం కావాలి. ఢిల్లీ తరువాత ఈ స్థాయిలో ఇంతమంది దౌత్యవేత్తలు సమావేశం కావటం ఇదే తొలిసారి అనుకుంటున్నా. ఈ సమావేశం ఏర్పాటు చేసినందుకు కేంద్రానికి ధన్యవాదాలు అని ముఖ్యమంత్రి తెలిపారు.

# బేతాళ (రిమ్స్) కథలు



కడప,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-అనగనగా ఒక రాజు.... అదేనండి.....విక్రమార్కుడు....'బేతాళ కథలు' అనే శీర్షిక చూడగానే మీకీపాటికి అర్థమై ఉండాలి...! మీరు గనుక80-90వ దశకంలోని "చందమామ"కథలు పుస్తక ప్రియులైతే...ఆ దశకంలోని పాఠ్య ప్రియులకు ఈరాజు పేరు బాగా సుపరిచితమే...!అయినా కూడా, నేటి తరం పాఠకప్రియుల కోసం క్లుప్తంగా ఆయన గురించి..ఆ రాజు పేరు విక్రమార్కుడు... పట్టువదలని విక్రమార్కుడిగా చాలా ప్రసిద్ధి ఆరోజుల్లో..అప్పట్లో"చదమామ" కథల పుస్తకంతో బాగా ప్రాచుర్యం పొందిన క్యారెక్టర్ అది. పట్టువదలకుండా చెట్టుపై నుంచి శవాన్ని దించి, భుజాన వేసుకొని మౌనంగా స్మశానం కేసి బయలు దేరుతాడు ఆరోజుల్లో.. అప్పుడు శవంలోని బేతాళుడు,రాజుకు కథలు వినిపించడం, తరువాత, "రాజా ..! నేనడిగే ప్రశ్నలకు సమాధానం తెలిసి కూడా చెప్పకపోయావో..నీ తల పగిలిపోతుంది."అని ఆయన మౌనానికి భంగం కలిగించటం..విక్రమార్కుడు మౌనం వదిలి సమాధానం చెప్పగానే..బేతాళుడు శవంతో సహా మాయమై,తిరిగి చెట్టెక్కడం..ఆనాటి "చందమామ"పాఠకప్రియులకు సుపరిచితమే. అదే విక్రమార్కుడు గనుక ఈ ఆధునిక యుగంలో అడుగిడితే,ఆయనే గనుక నేటి టెక్నాలజీ మరియు పొల్యూషన్ కారణంగా జబ్బుపడి వైద్యం కోసం కడప జిల్లాలోని ప్రతిష్టాత్మక రిమ్స్ వైద్యశాలను సందర్శిస్తే..ఆ రోజుల్లో మాదిరిగానే..నేటి కాలంలో రిమ్స్ మార్చురీని ఒక అనాధ శవాన్ని తన భుజాన వేసుకొని వైద్యం కోసం రిమ్స్‌లో అడుగు పెడితే, శవంలోని బేతాళుడు..అదేనండి...అదే ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని చనిపోయిన వ్యక్తి శవంలోని బేతాళుడు,రాజును ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యుల సేవల గురించి,వారి పని తీరు గురించి ఒక్కో నెలలో ఒక్కో విభాగానికి సంబంధించిన ప్రశ్నలు సందించటం.. వాటికి సంతృప్తికరమైన సమాధానం రాజు నుండి రాకపోగానే తిరిగి వెళ్ళి,మార్చురీలోకి వెళ్ళిపోయి శవాసనం వేయటంలాటివి జరిగితే ఎలా ఉంటుందో...రాజు గారికి ఎదురైన అనుభవాలు,ఎదుర్కొన్న సంఘటనలు సంబంధిత వైద్యాధికారుల వాయిస్ బైట్స్‌తో వ్యంగ్యాత్మకంగా,విశ్లేషణాత్మకంగా "బేతాళ(రిమ్స్)కథలు "శీర్షికా రూపంలో మీ ముందుకు తీసుకువస్తుంది. మీ హ్యూమన్‌రైట్స్" మాసపత్రిక. ప్రతినెలా ఒక్కో వైద్య విభాగానికి సమాచారంతో మీ ముందుకు వస్తుంది. (తరువాయి భాగం..అంటే మొదటి సీరీస్ సెప్టెంబర్ మాసపు "హ్యూమన్‌రైట్స్"పత్రికలో చదవండి..చదివించండి..)



# మానవ హక్కుల కోర్సులు అవసరమా...?

కాకినాడ,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :–సుప్రీంకోర్టు కేసులు తెలుసుకోవడానికి ముఖ్యంగా మానవహక్కులకి సంబంధించిన వాటికి సంబంధించి న్యాయాధికారులకి ప్రత్యేకమైన కోర్సులను కూడా నడపాలని వివిధ హైకోర్టులని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పుడే మానవహక్కులకి రక్షణ ఏర్పడుతుంది. మానవహక్కుల పరిరక్షణ గురించి పోలీస్ అధికారులకి కూడా కోర్సులను ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది.

# సంకెళ్ళు వేయడం రాజ్యాంగ విరుద్ధం

సంకెళ్ళు వేయడం రాజ్యాంగ విరుద్ధం. అది మానవహక్కుల ఉల్లంఘనే అవుతుంది. ఈ విధంగా సంకెళ్ళు వేసినప్పుడు మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చినప్పుడు ఆ వ్యక్తి మేజిస్ట్రేట్‌కి తెలియజేసి తగు చర్య తీసుకొమ్మని ఆదేశించవచ్చు. మానవహక్కుల కోర్టులలో కేసు దాఖలుచేయవచ్చు. మానవ హక్కుల కమిషన్‌కి ఫిర్యాదు చేయవచ్చు. హైకోర్టు సుప్రీంకోర్టులలో క్లెయిమ్ కోసం రిట్ దాఖలు చేయవచ్చు. అదే విధంగా సివిల్ కోర్టులలో నష్టపరిహారం కోసం దావా కూడా వేయవచ్చు. ఈ మానవహక్కులని న్యాయ వ్యవస్థ కాపాడుతుంది. సంకెళ్ళు వేయబడిన వ్యక్తి అతని గౌరవానికి భంగం కలిగిందని,అతని ప్రతిష్ట సంఘంలో దిగజారిందని ఆ వ్యక్తి కోర్టును ఆశ్రయిస్తే  రాజ్యాంగ ప్రసాదించిన 14,19,21,ఆర్టికల్లోని హక్కుల భంగం వాటిల్లిందని కోర్టు ఖచ్చితంగా పోలీసుల దగ్గర నుండి నష్టపరిహారం ఇప్పిస్తుంది. 1992మార్చి2వ తేదీన నిలోలి గుప్తా విషయంలో హైకోర్టు పోలీసులకు 15వేలు నష్టపరిహారం ఇప్పించింది.

# అరెస్టు చేయాలంటే సంకెళ్ళు తప్పసరిగా వేయాల్సి వుంటుందా..?

అరెస్టు చేసినప్పుడు సంకెళ్ళు వేయాలని చట్టంలో ఎక్కడా పేర్కొనలేదు. ఇంతకీ అరెస్టు అంటే ఏమిటి..? అరెస్టు ఎలా చేస్తారు..? అరెస్టు అంటే ఏమిటో చట్టంలో ఎక్కడా నిర్వచించలేదు. ఒక వ్యక్తిని శారీరకంగా నిర్బంధించడం అతని కదలికలను నిలుపుదల చేయడాన్ని అరెస్టు అంటారు. అయితే ఈ అరెస్టు ఏదైనా నేరాన్ని చేశాడన్న బలమైన ఆరోపణలు ఉన్నప్పుడు గానీ లేక ఏదైనా ఖ్వాసీ నేర స్వభావం ఉన్న నేరాన్ని చేసినప్పుడు గానీ మాత్రమే చేయాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే అది అరెస్టు అవుతుంది. (ఏఐఆర్1953 సుప్రీంకోర్టు10). అరెస్టు అంటే ఒక వ్యక్తి స్వేచ్ఛని నిలుపుదల చేయడం. అది కోర్టు ఉత్తర్వుల వల్ల కావొచ్చు. లేక అతని మీద ఆరోపించబడిన నేరానికి జవాబు చెప్పడానికి కావొచ్చు. అరెస్టు ఉద్దేశ్యం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి అతనిపై ఉన్న క్రిమినల్ ఆరోపణలకు కోర్టులో జవాబు చెప్పడానికి,రెండు అతను ఏదైనా నేరం చేయకుండా నిరోధించడానికి. అరెస్టు శరీరాన్ని తాకడం ద్వారా నిర్భదించడం ద్వారా చేయవచ్చు. అయితే నిన్ను అరెస్టు చేస్తున్నాను అని మాటల ద్వారా చెప్పాల్సి ఉంటుంది. మాటల ద్వారా గానీ చర్యల వల్లగానీ అధీనతని ఒప్పుకున్నప్పుడు అరెస్టు పూర్తయినట్లు భావించబడుతుంది.

# సంకెళ్ళు ఎప్పుడు వేస్తారు..?

కాకినాడ,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :– ఎవరినైనా అరెస్టు చేసినప్పుడు విచారణలో ఉన్న ముద్దాయిని కోర్టుకి తీసుకువచ్చినప్పుడు సాధారణంగా సంకెళ్ళు వేస్తారు. సంకెళ్ళు అసాధారణ పరిస్థితుల్లో తప్ప వేయకూడదు. అదే విధంగా అరెస్టు అనేది కూడా అత్యవసరమైనప్పుడు మాత్రమే వేయాలని సుప్రీంకోర్టు జోగిందర్‌కుమార్ కేసులో స్పష్టం చేసింది. అరెస్టు చేసే అధికారం ఉండటం ఒక ఎత్తు. దానికిగల కారణాలను చూపించడం మరో ఎత్తు. అధికారముందని అరెస్టు చేయడం కాదు. దాన్ని సమర్థించుకునేందుకు న్యాయబద్ధత కూడా ఉండాలి. వ్యక్తిని అరెస్టు చేసి బంధించడం అనేది ఆ వ్యక్తి ప్రతిష్టకి ఎంతో భంగం కలిగిస్తుంది. కాబట్టి ఆరోపణ రాగానే అరెస్టు చేయడం కాకుండా వివేచనతో ఆలోచించి తగు కారణాలు ఉన్నప్పుడు మాత్రమే అరెస్టు చేయాలి. రోటీన్ వ్యవహారం లాగా ఆరోపణ రాగానే వ్యక్తులని అరెస్ట్ చేయకూడదు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడటంలో పోలీసుల బాధ్యత ఎంతో ఉంది. సంతృప్తికరమైన కారణాలు ఉన్నప్పుడు హీనమైన నేరాలకు పాల్పడినప్పుడు మాత్రమే అరెస్టు చేయాలి.

# హెచ్.ఆర్.పి.ఐ. సంస్థ నుండి షేక్ సర్ధార్ హుస్సేన్‌ని తొలగిస్తూ ఉత్తర్వులు...

కాకినాడ,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :–హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ నుండి షేక్ సర్ధార్ హుస్సేన్ ని తొలగిస్తూ నేషనల్ ఛైర్మన్ తాళ్ళూరి ప్రసన్నకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. షేక్ సర్ధార్ హుస్సేన్ అనే వ్యక్తి గత నెల 28వ తేదీన ఇతనిని అరెస్ట్ చేసి ఇతనిపై కాకినాడ సర్పవరం పోలీస్ స్టేషన్ వారు ప్రెస్‌నోట్ విడుదల చేశారు. దానిని 30వ తేదీన వాట్సాఫ్ ద్వారా చూసి పరిశీలించగా షేక్ హుస్సేన్ అనే వ్యక్తి ఇరిడియమ్ బిందె తన దగ్గర ఉందని ఆర్.బి.ఐ. నుండి తనకు పెద్ద మొత్తంలో నగదు వస్తుందని నమ్మించి కొంతమంది వ్యక్తుల దగ్గర్నుండి దాదాపు 30 లక్షల రూపాయలు మోసపూరితంగా వసూలు చేసాడని ఇతనిపై సంబంధిత వ్యక్తులు ఫిర్యాదు చేయ్యడంతో విషయం బైటపడింది. ఇతను హెచ్.ఆర్.పి.ఐలో నేషనల్ కన్వీనర్ అని చెపుకున్నందుకుగాను, అమాయకపు ప్రజలను మోసంచేసినందుకు గాను,ప్రజలందరికి తెలిసేలా ఈ వ్యక్తిని వెంటనే సంస్థ నుండి బహిష్కరిస్తున్నట్లు వాట్సాప్ ద్వారా,పత్రికల ద్వారా ఈ విషయాన్ని సంస్థ ప్రకటించింది.

**గమనిక:– హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనే సంస్థ ప్రజలకు సేవ చేసే సంస్థ. ప్రజల కష్టాలను తెలుసుకుని వారికి సహాయపడే సంస్థ. ఈ సంస్థ ద్వారా 10మందికి ఉపకారం చేయ్యాలి కాని అపకారం తలపెట్టకూడదు. ఇది సంస్థ ముఖ్య సిద్ధాంతం. అంతేకాదు ఈ సంస్థ ద్వారా ప్రజలకు,ప్రభుత్వానికి మేలు కలగాలనే కాని నష్టం కాని,హానిగాని జరిగితే సంస్థ ఎంత మాత్రం సహించదు. సంస్థలో ఎవరైనా ప్రభుత్వాన్ని, ప్రజలను,మోసం చేస్తే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పత్రిక ముఖంగా తెలియజేయడమైనదని సంస్థ నిర్వహకులు తెలిపారు. జులై 30వ తేది నుండి షేక్ సర్ధార్ హూస్సేన్‌కు సంస్థతో ఎటువంటి సంబంధంలేదు. అతనిని తొలగించడమైనది.**

# చట్టం ముందు అందరూ సమానమే అనే భావన ఇంగ్లీషు వాళ్ల దగ్గరుండి వచ్చింది..!

**సమానత్వపు హక్కు - చట్టం ముందు అందరూ సమానులే** :- చట్టం ముందు అందరూ సమానులే. చట్టం అందరికీ ఒకే రకమైన రక్షణని కల్పించాలి. భారత భూభాగంలో ఏ వ్యక్తికీ ఈ హక్కుని రాజ్యం నిరాకరించడానికి వీల్లేదు.భారతదేశంలోని ప్రతి వ్యక్తికి సమానత్వపు హక్కుని రాజ్యాంగంలోని ఆర్టికల్14–18 అభయం ఇస్తున్నాయి. చట్టం ముందు అందరూ సమానులే అన్న సాధారణ సూత్రాన్ని ఆర్టికల్ 14విశరీకరిస్తుంది. అంతేకాదు వ్యక్తుల మధ్య సముచితంగాలేని వివక్ష వుండకూడదని కూడా చెప్తుంది. రాజ్యాంగంలోని భూమికలో పేర్కొన్న సమానత్వ భావనకి రూపకల్పన ఇచ్చే ఆర్టికలే 14,15 నుంచి 18 వరకు వున్న ఇతర ఆర్టికల్స్,ఆర్టికల్ 14లో వున్న సాధరణ సూత్రానికి ప్రత్యేకమైన భావనలు. మతం,జాతి,కులం,సెక్స్,జన్మించిన స్థలం కారణంగా ఎలాంటి వివక్ష వుండడాన్ని ఆర్టికల్ 15 నిషేదిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన అవకాశాలకి అభయం ఇస్తుంది. ఆర్టికల్ 16. అంటరానితనాన్ని రద్దుచేసి దాన్ని నేరంగా గుర్తిస్తుంది. ఆర్టికల్ 17. ఎలాంటి టైటిల్స్ వుండకుండా రద్దు చేస్తుంది ఆర్టికల్ 18. ఆర్టికల్ 14లోని చట్టం ముందు అందరూ సమానులే అన్న భావనని ఇంగ్లీషు వాళ్ళ దగ్గర నుంచి తీసుకోవడం జరిగింది. చట్టం అందరికీ ఒకే రకమైన రక్షణని కల్పించాలి. అనే భావన అమెరికన్ల నుంచి తీసుకోవడం జరిగింది. ఇవి రెండూ కూడా ఒకే రకంగా వున్నాయని అన్పిస్తుంది. కానీ వాస్తవానికి రెండు వేరువేరు అర్ధాలనిస్తాయి. స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ వర్సెస్ డిమోమెన్ ఉపాధ్యాయ్ కేసులో న్యాయమూర్తి సుబ్బారావు ఈ విధంగా పేర్కొన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అనే భావన వ్యతిరేకార్ధంలో ఉన్నది. చట్టం అందరికీ ఒకే రకమైన రక్షణని కల్పించాలి. అనే భావన స్థిరమైన భావనలో ఉన్నది. మొదటి భావన ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే అన్న అర్ధాన్ని ఎవరూ కూడా ఎలాంటి ప్రత్యేకమైన విశేషాధికారాలు లేనవి అందరూ కూడా సాధారణ చట్టాల ప్రకారం అందరిని సమానంగా చూడడం జరుగుతుందని ప్రకటిస్తుంది. రెండవ భావన ప్రకారం ఒకే రకమైన స్థాయిలో ఉన్న మనుషులకి ఒకే రకమైన పరిస్థితులలో ఒక రకమైన రక్షణని కల్పించాల్సి వుంటుంది.(ఎఐఆర్1960సుప్రీంకోర్టు1134). సమానత్వపు హక్కు అనే భావన భారత పౌరులకి మాత్రమేకాదు. భారతదేశంలో వున్న ప్రతి వ్యక్తికీ వర్తిస్తుంది. వ్యక్తుల మధ్య సంపూర్ణమైన సమానత్వం అనేది భౌతికంగా సాధ్యంకాదు. ఒకే వర్గానికి చెందిన వ్యక్తులకి ఒకేరకమైన చట్టాన్నివ్వడమే ఈ చట్టంలో పేర్కొన్న సమానత్వానికి హక్కు. సమానంగా వున్న వ్యక్తుల మధ్య ఎలాంటి వివక్ష వుండకూడదన్నది ఈ ఆర్టికల్ ఉద్ధేశ్యం. శ్రీ క్రిష్ణ వర్సెస్ దత్తా (ఎఐఆర్1953 నాగ్‌పూర్15)కేసులో నాగ్‌పూర్ హైకోర్టు ఈ విధంగా పేర్కొంది.

చట్టం ముందు అందరూ సమానులే అనే దానికి అర్ధం – సమానులకి చట్టం సమానంగా వుండాలి. సమానంగా అందించాలి. సముచితమైన వర్గీకరణని ఆర్టికల్ 14 ఆమోదిస్తుంది. అయితే ఆ వర్గీకరణ ఏకపక్షంగా లేక అస్పష్టంగా వుండకూడదు.

# అంటరానితనాన్ని అమలుపరచేవారిని చట్టం శిక్షిస్తుంది...!

అంటరానితనాన్ని నిర్మూలించి దాన్ని ఆచరణలో పెట్టడాన్ని నిషేదించడం జరిగింది. అంటరానితనాన్ని అమలుపరచడాన్ని చట్టప్రకారం శిక్షించాలి. భారతదేశంలో అంటరానితనమనేది సాంఘికంగా వున్న కళంకం. మచ్చ. ఆర్టికల్ 17, అంటరానితనాన్ని నిర్మూలించాలి,దాన్ని ఆచరణలో పెట్టడాన్ని నిషేదించడం జరిగింది. అంటరానితనాన్ని ఏ రూపంలోనైనా ఆచరణలో పెట్టినట్లయితే దాన్ని చట్టప్రకారం శిక్షించాలి. అంటరానితనాన్ని రాజ్యాంగంలో నిర్వచించలేదు. ఇంకా ఏ ఇతర చట్టాల్లోనూ నిర్వచించలేదు. నిమ్మజాతికి చెందిన వ్యక్తులను అంటరానివాళ్ళుగా పరిగణిస్తున్నారు. వాళ్ళని కులభ్రష్టులుగా పరిగణిస్తున్నారు. అగ్రజాతికి చెందిన వ్యక్తులు నిమ్మజాతికి చెందిన వ్యక్తులతో (హరిజనులు)పరస్పర సంబంధాలని మొన్న మొన్నటికి వరకు కలిగిలేరు. హరిజనులని హిందూ దేవాలయంలోనికి రానివ్వడాన్ని ,బావి నుంచి నీళ్ళను తీసుకోవడాన్ని నిషేదించారు. ఈ ఆర్టికల్‌ని ఆచరణలో పెట్టడానికి 1955లో అంటరానితనం (నేరాల)చట్టం 1955ని పార్లమెంట్ అమల్లోకి తెచ్చింది. ఆ తరువాత పౌరహక్కుల పరిరక్షణ చట్టం 1955గా దాన్ని మార్పు చేసింది.

# హైదరాబాద్‌లో స్టన్నర్ ఆటోహబ్

హైదరాబాద్,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :- హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో స్టన్నర్ ఆటోహబ్‌ను తెలంగాన రాష్ట్ర స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్,సినీ దర్శకుడు కోదండరామిరెడ్డి,వైవిఎస్‌చౌదరి,స్టన్నర్ ఎండి గాడిపాటి హరీష్ కుమార్ పలువురు ప్రముఖులు హాజరయ్యారు. లజ్జూరీ ఆటోస్పేర్ పార్ట్స్,మెక్షైన్ సంస్థ అనుబంధంతో కారు రిపేరు,టైర్సు,కార్ సర్వీసెస్,కార్డెన్ టింగ్ బ్యాటరీస్,కార్ యాక్సెసరీస్,మెకానికల్ సర్వీసెస్,బాడీషేప్, వీల్ అలైన్‌మెంట్,వీల్ బ్యాలెన్సింగ్ అందుబాటులో ఉంచారు. ఇక్కడ వాహనాలకు అన్ని రకాల రిపైర్స్ చేస్తున్నారు. హైదరాబాద్ నగరం తెలంగాణా రాష్ట్రం వచ్చాక వేగంగా అభివృద్ధి చెందుతుందని,అందులోనూ ఆటోమొబైల్ రంగంలో నిరుద్యోగ యువతకు ఎక్కువ ఉపాధి కల్పిస్తోందని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం రంగం తర్వాత ఎక్కువ ఉపాధియున్న రంగం పరిశ్రమలు, ఆటోమొబైల్స్‌దే పై చేయి అన్నారు. రాజధానిలో ఐటీ ఇండస్ట్రీస్‌పై చర్చించాము. చెన్నై,బెంగుళూరుల కంటే హైదరాబాద్‌కే రావడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు పారిశ్రామిక వర్గాలు చెబుతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఇందుకు కారణం ఇక్కడ వాటర్,పవర్ సప్లై 24గంటలు ఇవ్వడమే అని ఆయన పేర్కొన్నారు.

# మారుతీలో 3వేల ఉద్యోగాలు ఫట్




ముంబై,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :-తమ కంపెనీ ఉద్యోగులకు బ్యాడ్ న్యూస్ చెప్పింది. మారుతీ సుజుకీ. ఇటీవల కాలంలో కార్ల సేల్స్ తగ్గడంతో సంస్థ ఢీలా పడింది. ఈ క్రమంలోనే మారుతీ కార్ల తయారీ సంస్థలో పనిచేసే 3వేల మంది ఉద్యోగులను తొలగించింది. ఆటోమొబైల్ రంగంలో మారుతీ కార్ల డిమాండ్ తగ్గడంతోనే ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయని సంస్థ ఛైర్మన్ ఆర్‌సి భార్గవ్ తెలిపారు. లాస్ నడిచినప్పుడు ఏ సంస్థనైనా ఉద్యోగులను తీసేయడం బిజినెస్‌లో కామన్ అని అన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉన్నప్పుడు మరింత మంది కాంట్రాక్టు ఉద్యోగులను తీసుకోవడం,డిమాండ్ పడిపోయినప్పుడు తగ్గించుకోవడం జరుగుతుందని చెప్పారు. అయితే,పర్మనెంట్ ఉద్యోగులపై మాత్రం ప్రభావమేమి పడలేదన్నారు. కొంతకాలంగా మారుతీ కార్ల సేల్స్ దారుణంగా పడిపోతున్నాయని దీంతో ఆటోమొబైల్ పరిశ్రమలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నాయన్నారు. డిమాండ్ లేకపోవడం,నిల్వలు పెరిగిపోవడంతో కొన్ని సంస్థలు ఉత్పత్తిని నిలిపివేశాయని చెప్పారు. ప్రభుత్వం కూడా సానుకూల చర్యలమైనా ప్రకటిస్తే ఆటోమొబైల్ రంగంలో పరిస్థితులు మెరుగుపడటానికి ఉపయోగకరంగా ఉండగలవన్నారు భార్గవ్.

తెలుసుకోవాలని

# చాణక్య నీతి...ఎదుటివారిని అంచనా వేయడం ఎలా..?

చాణిక్యుడు తన రాజనీతి శాస్త్రంలో 3వ అద్యాయంలో చెప్పిన మాటలు ఏమిటంటే ఎదుటివారిని ఎలా అంచనా వేయాలి..?ఏవిధంగా ఎదుర్కొవాలి..?ఎదుటివారితో ఎలా ఉండాలి..? మన జీవితంలో ఎటువంటి నియమాలు పాటించాలి. అనేవిషయాలను చిన్న చిన్న నీతుల ద్వారా చాణుక్యుడు తెలియపరిచాడు.మంచి విషయం చిన్న వారు చెప్పిన వినాలి. మనం చెప్పే విషయం నిజమైనప్పటికి వినేవారికి అది నమ్మకసక్యంకానప్పుడు ఆ విషయాన్ని గుర్చి చెప్పడం మంచిదికాదు అన్నాడు.ఉ దా॥కు తానేదైన ఘనకార్యము సాధించిన వినేవారు దానిని నమ్మరనే సందేహం ఉన్నప్పుడు దానిని చెప్పకపోవడమే మంచిది. మంచి గుణాలు ఉన్నవారిని ఏదో ఒక కారణంచేత,ఏదో ఒక దోషంచేత అట్టివారిని విడిచిపెట్టకూడదు. మహా పండితుల్లో కూడా ఏవో కొన్ని లోపాలు ఉంటాయి. ఎంతటి వారికైన కొన్ని లోపాలు,కష్టాలు తప్పవు.నమ్మసక్యంకాని విషయాన్ని ఎప్పుడూ నమ్మకూడదు. దానికి కొన్ని లిమిటేషన్లు కూడా ఉంటాయి. అలానే మర్యాద లేని వాడిని కూడా ఎప్పుడూ నమ్మకూడదు. ఇష్టంలేని వాడికి ఏది చెప్పిన దానిని వాడు ద్వేషిస్తుంటాడు. సత్పపురుషులు చేప్పిన అభిప్రాయాన్ని గౌరవించాలి.గుణవంతున్ని ఆశ్రయించడం వల్ల గుణహీనుడు కూడా గుణవంతుడు అవుతాడు. అది ఎలానంటే పాలులో కలిసిన నీరు పాలులా మారిపోతుంది కదా..? అదేవిధంగా గుణవంతుడ్ని ఆశ్రహించడం వల్ల మనం కూడా గుణవంతునిలా మారిపోతాము. బంగారంతో కలిసిన వెండి కూడా బంగారం అవుతుంది అలానే ఇది కూడా. తెలివి తక్కువ వాడు ఉపకారం చేసిన వాడికి అపకారం చేయ్యాలని అనుకుంటాడు. పాపం పనులు చేసివారికి ఇతరులు తిడతారని భయం కూడా ఉండదు. ఉత్సహ వంతులకు శత్రువులు కూడా వశం అవుతారు. రాజులకి పరాక్రమమే ధనమని చాణుక్యుడు చెప్పాడు. సోమరి అనేవాడు ఎప్పుడూ కూడా మంచి చెడ్డలను పట్టించుకోడు.చేపల్ని పట్టేవాడు వలపన్ని చేపలను ఎలా సేకరిస్తాడో అలాగే మనం ధనాన్ని సంపాదించాలి. తన మీద నమ్మకం లేని వానిని ఎప్పుడూ నమ్మకూడదు. విషం ఏనాటికైన విషమే అవుతుంది కదా..? ధనం సంపాదించేటప్పుడు శత్రువులతో సంబంధమే పెట్టుకోకుడదు. కార్య నిర్వహణ విషయంలో శత్రువుని ఎప్పుడూ కూడా నమ్మకూడదు. ఇద్దరి మధ్య ఏదో సంబంధం ఉందంటే అదే ఏదో ఒక ప్రయోజనం వల్ల ఏర్పడుతుందని గుర్తించాలి. శత్రువు కుమారుడైన స్నేహితుడైతే ఆపదలో వారిని రక్షించాలి. శత్రువులోవున్న వీక్ పాయింట్ ఏదో ముందుగా మనం తెలుసుకోవాలి. అప్పటి వరకు అతనితో స్నేహం చేయాల్సివుంటుంది. ఎప్పుడైతే శత్రవు యొక్క వీక్ పాయింట్ తెలిసిన వెంటనే అతని దెబ్బతీయవచ్చు. అయితే ఎక్కడ మనలోపాలను బయటపెట్టకూడదు. శత్రువు కూడా మనలో లోపాలను పసిగడితే వాళ్ళు మనల్ని దెబ్బకొడతారు. చేతికి చిక్కిన శత్రువుని నమ్మకూడదు. మనవాళ్ళకు ఎవరికైన అవమానం జరిగిన ఆత్మభిమానం కలవారు ఎప్పుడు బాధపడతారు. ఒక అవయవములో ఉన్న బాధ మనిషిని కృంగదీస్తుంది కదా..!అలానే ఇది కూడా.మంచి నడువడిక శత్రువుని కూడా జయిస్తుంది. శత్రువు కూడా మనల్ని మెచ్చుకొనేలా చేస్తుంది. అపకారం చేయ్యడమే నీచులకిష్టం.నీచుడికి ఎప్పుడూ సలహా కూడా ఇవ్వకూడదు. అలానే నీచుడ్ని నమ్మకూడదు.నీచుడ్ని ఎంత గౌరవించిన పీడించడం మానడు. ఎప్పుడూ కూడా మనం ఎవ్వర్ని అవమానించకూడదు. క్షమాగుణమునకు మించిన ఉత్తమ మార్గం లేదు. తెలివి తక్కువవాళ్ళు మనం రహస్యంగా చెప్పిన విషయాల్ని కూడా 10మందిలో చెబుతారు. మూర్ఖుడు తను ఇవ్వాల్సిన వస్తువును కూడా చాలా కష్టంగా ఇస్తాడు. ధైర్యం లేనివాడు చిత్తశుద్ధిలేనివాడు ఎంత ఐశ్వర్యం వచ్చినప్పటికి కూడా దానిని నిలబెట్టుకోడు. పనుల్లో కష్టలేర్పడినప్పుడు దిశనిర్ధారణ చేయగలిగిందే బుద్ధి. తక్కువ భుజించడం ఆరోగ్యానికి మంచిది. మంచి ఆహారమైనప్పటికి మన శరీరానికి పడనప్పుడు వాటిని భుజించకూడదు. తిన్నది జీర్ణమైన తరువాత మళ్ళీ భుజించినవాడి దగ్గరకు రోగాలు రావు. వృద్ధాప్యంలో వచ్చిన రోగాలను ఎప్పుడూ ఉపేక్షించకూడదు. అజీర్ణంగా ఉన్నపప్పుడు భుజించడం దు:ఖహేతువని చాణుక్యుడు చెప్పాడు శత్రువు కంటే భయంకరమైనది మనకొచ్చే రోగాలు. దానం చేయ్యడమనేది మన తెచ్చుకున్న మంచిదనమౌతుంది.ఎంతటి తెలివైన వాడైన దురాశ కలవాడ్ని మోసం చేయ్యడం చాలా సులభం. దురాశ ఆలోచనశక్తిని కప్పివేస్తుంది. చాలా పనులున్నప్పుడు బలాన్నిచ్చేపని భవిష్యత్‌లో లాభదాయకమైన పనినే చేయాలి.ఏదైనా చెడిపోయిన పనిని తానే చక్కదిద్దుకోవాలి.మూర్ఖుల్లో సహసం తప్పకుండా ఉంటుంది. మూర్ఖులతో వాగ్వాదం పెట్టుకోకూడదు. మూర్ఖుడితో మూర్ఖుడిలానే మాట్లాడాలి.ఇనుప వస్తువులు ఇసుప వస్తువులతోనే ఛేదించాలి.మూర్ఖత్వాన్ని మూర్ఖత్వంతోనే ఛేదించవచ్చని చాణుక్యుడు చెప్పాడు. ఈవిధంగా మనం ఎదుటి వ్యక్తులను ఎలా ఎదుర్కొవాలి. ఎలా అంచనా వేయాలి.అలానే మన నిత్య జీవితంలో పాటించాల్సిన నియమాలు ఏమిటో చెప్పుకొచ్చాడు.

# మనుష్యుల రోగాలకు కారణం అయ్యే విరుద్ధ ఆహారపదార్థాలు

ఈ సకల సృష్టిలో ప్రతిప్రాణి జీవించుటకు ముఖ్యమయినది ఆహారం. ఒక్కొప్రాణి తన దేహాన్ని మరియు స్థితిని బట్టి ఆహారం తీసుకుంటుంది. ఈ సకల ప్రాణుల్లో మనుష్యజాతి ప్రధానం అయినది. మనిషికి రోగాలు ఎక్కడినుంచో ప్రత్యేకంగా రావు. సరైన అవగాహన లేకుండా మనం తీసుకునే విరుద్ధ ఆహారపదార్థాలు మనకి రోగాన్ని కలుగచేస్తాయి. అటువంటి విరుద్ధ ఆహారపదార్థాలను కొన్నింటిని తెలుసుకుని వాటికి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం....

విరుద్ధ ఆహారపదార్థాలు:-1).నీరు ఎక్కువగా ఉండు పల్లపు ప్రాంతాలలో ఉండు వారు జంతువుల లేక పక్షి మాంసాలు తినరాదు.

2).తేనె,బెల్లం,పాలు,నువ్వులు,ముల్లంగి తామరగడ్డలు,మొలకెత్తిన ధాన్యము వీటిలో ఏ ఒక్కదాన్ని మరొకదానితో కలిపి భుజించరాదు.

3).కోడి మాంసంతో పెరుగు కలిపి తినరాదు. 4).చేపలు వేయించగా మిగిలిన నూనెతో పిప్పళ్ళు వేయించరాదు. 5).చేపలు తిని పాలు, పాల పదార్థాలు ఏవి కూడా తీసుకోరాదు. 6).పుల్లగా ఉండు పదార్థాలతోపాటు చేరిన విషమగును. కావున పులుపుతో చేసిన పదార్థాలు తినిన తరువాత పాల సంబంధమైన ఉత్పత్తులు అసలు సేవించరాదు. ముఖ్యంగా పుల్లని రుచి కలిగిన మామిడి,రేగు,నేరేడు,వెలగ,చింత,దానిమ్మ,కొబ్బరి వంటి వస్తువుల తీసుకున్నప్పుడు పాలు వాడరాదు. 7). ఉలవలు,అరిగెలు,కొర్రలు,మినుములు,పెసలు,పాలతో తీసుకోరాదు. 8).ముల్లంగి భుజించునప్పుడు పాలు వాడరాదు. 9).మినపప్పు,బెల్లం,పాలు,పెరుగు,నెయ్యి, ఏ ఒక్కదానితోను నిమ్మపండు భుజించరాదు. 10).మద్యం,తేనె,పెరుగు ఈమూడింటిని వేడిగా ఉండు వస్తువులచే తినరాదు. ఉప్పు కలిపిన పాలు కాని,అన్నంకాని భుజించరాదు. 11).ఆకుకూరాలు తిను సమయంలో వెన్న తినరాదు,12).పాతబియ్యం,కొత్తబియ్యం కలిపి ఒకేసారి వండి తినరాదు. 13).పక్వముకాని వస్తువుని, పక్వము అయిన వస్తువుని కలిపి భుజించరాదు. 14).తేనె,నెయ్యి,జంతువుల కొవ్వు,నువ్వులనూనె,ఆవనూనె, ఆముదం వీటిలో ఏ రెండింటిని కాని, ఏ మూడింటిని కాని సమానంగా కలిపి వాడినచో విషమగును. 15).ప్రస్తుతం డాల్డాను నెయ్యితో కలిపి అమ్ముతున్నారు. దీనిని వాడినచో ఆరోగ్యపరంగా చాలా సమస్యలు వచ్చును. 16).నువ్వుపిండి,బచ్చలికూర కలిపి భుజించినచో అతిసారవ్యాధి కలుగును. 17).ముల్లంగిఆకు,ఉల్లిగడ్డలు,మునగాకు,తెల్ల తులసి,అడవి తులసి,నల్ల తులసి మున్నగు ఆకు కూరలు తినిన వెంటనే పాలు తాగిన కుష్ఠువ్యాధి కలుగును. 18).తుప్పు పట్టిన గరిటెలు,పాత్రల యందు వొండిన భోజనం మరియు విషలక్షణాలు కలిగిన వంటచెరుకు చేత వండబడిన ఆహార పదార్థాలు ఆరోగ్యాన్ని నాశనం చేయును. 19).రాగిపాత్రలో చేపల కూర వండి తినిన మరణం తప్పదు. 20).బియ్యం వండినప్పుడు పూర్తిగా ఉడకకుండా అధికంగా చిట్లినట్లు ఉండటం మరియు మాడిపోయిన అన్నం వీటిని ఎట్టిపరిస్థితుల్లో తీసుకోరాదు. 21).అరటిపండు మరియు మజ్జిగ కలిపి తీసుకోరాదు. పైన చెప్పిన విధంగా ఆరపదార్థాలను భుజించినచో శరీరం దారుణమగు రోగాలుపాలు అగును. విస్ఫోటకం అనగా శరీరంపై పొక్కులు లేచే రోగం, గుల్మం,కడుపులో పండు, క్షయ,రక్తపిత్తం,వాతరోగం,మూత్రాశయంలోరాయి,కుష్ఠు,భగన్ధరం,గ్రహణి వంటి రోగాలు కలుగును.


## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

మా కస్టమర్లకు,మిత్రులకు,శ్రేయోభిలాషులకు,
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
ప్రొ॥ E.రాజారెడ్డి, శ్రీలక్ష్మి వెంకటేశ్వర్
మా వద్ద మిల్లర్లు,సెంట్రింగ్ బాక్సలు,మొదలగు శ్లాబుకు
సంబంధించిన పరికరములు బాడుగకు ఇవ్వబడును.
శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్,
(సిమెంట్ అమ్మబడును)
మా అడ్రస్ :- 5/54 బిట్వేల్‌రోడ్డు,పుల్లంపేట,కడప జిల్లా.


## ఒక మంచి మాట

మీరు సహాయం చేయలేని పరిస్థితుల్లో
ఉన్నప్పుడు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్
ఆఫ్ ఇండియాకు కాల్ చేయండి .
108కి దారి ఇవ్వండి-అపదలో ఉన్నవారికి
సహాయం చేయండి.
రక్తదానం చేయండి - ఒక ప్రాణాన్ని
కాపాడండి.
మీరు చేయగలిగినప్పుడు చేతనైన సహాయం
తప్పక చేయండి.


humanrightsmp2016@gmail.com,
For information 9505554666

# కాశ్మీర్ సమస్యపై ఐరాసలో చైనా అండతో ప్రయత్నించినా చివరకు చుక్కెదురైంది

కాశ్మీర్ సమస్యను అంతర్జాతీయ వివాదంగా గుర్తించారని,భద్రతామండలి సమావేశమై చర్చించడమే దీనికి సాక్ష్యమని ఐరాసలో పాకిస్థాన్ రాయబారి మలీహాలోధి చైనా అండతో ప్రయత్నించినా చివరకు చుక్కెదురైనది. జమ్ముకాశ్మీర్ అంశం పూర్తిగా భారత్–పాక్ మధ్య ద్వైపాక్షిక అంశమని, తాము అందులో తలదూర్చబోమని ఐక్యరాజ్యసమితి భద్రతామండలి నిర్ణయించినట్టు తెలిసింది. పైగా,ఆర్టికల్ 370రద్దు పూర్తిగా భారత్ అంతర్గత విషయమని చెప్పినట్టు తెలిసింది. భద్రతా మండలిలోని ఐదు సభ్యదేశాల్లో ఒక్క చైనా మాత్రమే పాకిస్తాన్‌కు మద్దతు తెలిసిందని,మిగతా దేశాలన్నీ భారత్ వాదననే సమర్థించాయని సమాచారం. కాగా,భద్రతా మండలి సమావేశానికి తమ దేశం తరపున ఒక ప్రతినిధి హాజరవుతారని,ఇందుకు అనుమతించాలని పాకిస్తాన్ ఐరాస భద్రతామండలిని కోరింది. అయితే మండలి అభ్యర్ధనను తిరస్కరించింది. ఐరాస భద్రతామండలి అధ్యక్షురాలి,పోలండ్‌కు చెందిన జువన్నారోయెంకా నేతృత్వంలో భద్రతామండలి శుక్రవారం సమావేశమైంది. ఐదు శాశ్వత సభ్యదేశాల ప్రతినిధులు,10 ఆహ్వానిత సభ్యదేశాల ప్రతినిధులతో అంతర్గత సంప్రదింపులు(క్లోజ్డ్ డోర్ కన్సల్టేషన్స్) జరిపింది. గంటకుపైగా సాగిన ఈ సమావేశం వివరాలను అధికారికంగా వెల్లడించలేదు. జమ్ముకాశ్మీర్ సమస్య పూర్తిగా ద్వైపాక్షిక అంశమని,భారత్–పాక్ కలిసి చర్చించుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం. కాశ్మీర్ అంశంలో భారత్ తీసుకున్న చర్యలకు రష్యా మద్దతు పలికింది. ఐరాసలో రష్యా శాశ్వత ఉప ప్రతినిధి దిమిత్రి పాలియాన్‌స్కై మాట్లాడుతూ ఇది పూర్తిగా ద్వైపాక్షిక అంశం. తలదూర్చకపోవడమే మంచిది అని హితవుచెప్పారు. జమ్మూకాశ్మీర్‌లో ప్రస్తుత పరిస్థితులను అవగాహన చేసుకోవడమే సమావేశం ప్రధాన లక్ష్యమని అంటూ ఇదోక సాధారణ ప్రక్రియ అని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై భారత్–పాక్ కలసి శాంతియుత వాతావరణంలో చర్చించుకోవాని ఐరాసలో చైనా రాయబారి జాంగ్‌జున్ సహితం హితవు చెప్పారు. పక్షపాత ధోరణికితావివోద్దని,ఉద్రిక్తతలు పెరిగేలా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. అయితే జమ్మూకాశ్మీర్ అంశంలో భారత్ ఏకపక్ష నిర్ణయం తీసుకున్నదని,ఇది అంతర్జాతీయ వివాదంగా మారిందని ఆరోపించారు. జమ్మూకాశ్మీరును రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. భారత్ నిర్ణయం చైనా సార్వభౌమత్వాన్ని సవాల్ చేసేదిగా ఉన్నదని,సరిహద్దులో శాంతికి విఘాతం కలిగించడంపై అందోళన వ్యక్తం చేశారు. మరోవైపు మండలి సమావేశానికి ముందు పాక్ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఫోన్ చేశారు. ఈ అంశంపై దాదాపు 12 నిమిషాలు మాట్లాడారు.

# ఇవే నా కలలు ఏపి సిఎం జగన్



వాషింగ్టన్,హ్యూమన్ రైట్స్,ఆగస్టు :– మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ తనకు స్ఫూర్తిదాయకమన్న ఏపి ముఖ్యమంత్రి జగన్ అన్నారు. అవినీతి,లంచగొండితనం లేని రాష్ట్రాన్ని చూడాలని తన కల అన్నారు. అన్నం పెడుతున్న రైతు ఆకలి బాధతో మరణించకూడదు. ప్రభుత్వ పథకాలు,సంక్షేమ కార్యక్రమాలు లంచం, వివక్ష లేకుండా ప్రతీ పేదవాడికి చేరాలి. రాష్ట్రంలో ప్రతి ఎకరానికి కాల్వల ద్వారా నీరు అందించాన్నది తన కల అన్నారు. పాలకులు మనసుపెడితే చేయలేనిది ఏదీలేదని తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ తెలుగువారి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హచిన్‌సన్ కన్వెషన్‌లో ప్రవాసాంధ్రులతో జగన్ మాట్లాడుతూ వైసిపి విజయంలో ప్రవాసాంధ్రుల పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రవాసాంధ్రుల తమపై చూపిస్తున్న ప్రేమకు నమస్కారాలు తెలిపారు. వారి దేశాభివృద్ధిలో భారతీయుల కృషి ఎంతో ఉందని అమెరికా అధ్యక్షుడు అన్నారు. అమెరికా దేశాక్షుడు ప్రత్యేకంగా తెలుగువారిని పొగడటం ఎంతో గర్వంగా ఉందన్నారు. రెండున్నర నెలల పరిపాలనలోనే చరిత్రను మార్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. అమ్మఒడి,రైతుభరోసా,ఆరోగ్యశ్రీ,పేదలకు ఇళ్ళపట్టాలు,వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పూర్తి ఫీజు రీఎంబర్స్,మద్యం బెల్టు దుకాణాల మూసివేత చేపట్టినట్లు వెల్లడించారు. గాంధీ జయంతి నాటికి గ్రామ సచివాలయాలను కూడా ఏర్పాటు చేస్తామని చెప్పారు. మహిళలకు ఏపిలో ప్రతి నామినేటెడ్ పనులు,పదవుల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చేలా చట్టం చేశామన్నారు. అవినీతి అస్కారం లేకుండా టెండర్ల విషయంలో న్యాయ సమీక్ష చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# మొబైల్ దొంగిలించబడిందా..? 14422కి కాల్ చేయండి.ఎక్కడుందో క్షణాల్లో తెలుసుకోవచ్చు

మీ మొబైల్ ఫోన్ దొంగతనం జరిగిందా..? ఎక్కడైనా పడిపోయిందా.? వేలకు వేలు పోసి కొన్న ఫోన్ పోయిందని బాధపడతున్నారా.? అయితే ఇక మీ ఫోన్ పోయినా మీరు నిశ్చితంగా ఉండొచ్చు. ఎందుకంటే దొంగిలించబడిన ఫోన్ ఎక్కడుందో ఈజీగా ట్రాక్ చేయొచ్చు..! మొబైల్ ఫోన్ దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రప్రభుత్వం రూపొందించిన సరికొత్త సాఫ్ట్‌వేర్‌తో మొబైల్ ఫోన్ ఎక్కడుందో తెలుసుకొని వెంటనే బ్లాక్ చేయొచ్చు. దొంగిలించిన వారిని పట్టుకోవచ్చు..! మొబైల్ దొంగతనాల ఫిర్యాదుల కోసం ప్రభుత్వం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను జారి చేసింది.

# మతం,జాతి,కులం,సెక్స్ జన్మించిన స్థలాల కారణంగా వివక్ష చూపడం నిషేదం..!

**ఏ కారణాలవల్ల దేశ పౌరుల పట్ల వివక్ష చూపడానికి వీల్లేదు**

మతం,జాతి,కులం,సెక్స్ జన్మించిన స్థలాల కారణంగా రాజ్యం దేశ పౌరులకి వ్యతిరేకంగా వివక్ష చూపడానికి వీల్లేదు (1). మతం, జాతి,కులం,సెక్స్ జన్మించిన స్థలం కారణంగా భారతదేశ పౌరునికి ఈ క్రింది విషయాల్లో ఎలాంటి అనర్హత,నష్టం,పరిమితులుగానీ వుండటానికి వీల్లేదు. 1).షాపుల్లోకి, పబ్లిక్ రెస్టారెంట్లలోకి, హోటల్లోకి మరియు పబ్లిక్ వినోద స్థలాల్లోకి. 2).బావులను చెరువులను,స్నానపాల ప్రదేశాలను,రోడ్లని,పబ్లిక్ ప్రదేశాల ఉపయోగించడంలో. అయితే అవి మొత్తంగానీ కొంతమేరకుగానీ రాజ్యం సొమ్ముతో నిర్వహిస్తున్నవిగానీ, సాధారణ ప్రజలకి అంకితమైనవిగానీ అయివుండాలి. స్త్రీలకుగానీ పిల్లలకుగానీ ఏవైనా ప్రత్యేక నియమాలను రాజ్యం రూపొందిచడాన్ని ఈ ఆర్టికల్‌లోని ఏ అంశం నిరోధించదు(3). సాంఘికంగా మరియు విద్యావిషయాలలో వెనుకబడిన తరగతులకి చెందిన పౌరులకిగానీ లేక షెడ్యూల్డ్ కులాల, తెగలకు చెందిన పౌరులకీ వాళ్ళ అభివృద్ధికోసం ఏమైనా ప్రత్యేకమైన నిబంధనల్ని రాజ్యం రూపొందించడాన్ని ఈ ఆర్టికల్‌గానీ లేక ఆర్టికల్ 29లోని ఉపనిబంధన(2)గానీ నిరోధించదు(4). ఆర్టికల్14లో పేర్కొన్న సాధారణ నియమానికి ఒక ప్రత్యేకమైన విషయానికి వర్తించే ఆర్టికల్.మతం,జాతి,కులం,సెక్స్ జన్మించిన స్థలాల కారణంగా వివక్ష చూపడాన్ని మాత్రమే ఈ ఆర్టికల్15లోని సబ్‌క్లాజ్1,2లు నిషేదిస్తాయి. క్లాజ్3,4లు పైరెండింటిలో చెప్పిన వాటికి మినహాయింపుని ఇస్తాయి. స్త్రీలకి,పిల్లలకి,సాంఘికంగా,ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకి షెడ్యూల్డు కులాలకి, తెగలపట్ల కొన్ని ప్రత్యేకతల్ని ఇవ్వడాన్ని ఆమోదిస్తుంది. ఈ హక్కులని ప్రతి వ్యక్తికి కాకుండా,భారతదేశ పౌరులకి మాత్రమే ఆర్టికల్ 15 అభయం ఇస్తుంది. స్త్రీలకి,పిల్లలకి ప్రత్యేకమైన రక్షణలకి ఆర్టికల్15(3) అభయం ఇస్తుంది. ఈ రకమైన రక్షణల్ని విశ్వజనీనంగా ఆమోదించారు. సాంఘికంగా మరియు విద్యా విషయాలలో వెనుకబడిన తరగతులకి చెందిన పౌరులకిగానీ షెడ్యూల్డ్ కులాల తెగలకు చెందిన పౌరులకి వాళ్ళ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిబంధనల్ని రూపొందించడాన్ని ఆమోదిస్తుంది. 1951లో రాజ్యాంగానికి చేసిన సవరణల్లో ఆర్టికల్‌ని పొందుపరిచారు. మిగతా వర్గాలతో సమానంగా ఈ వర్గాలు రావడానికి ఈ సబ్‌క్లాజ్ ఉపయోగపడుతుందని, ఇది జత చేయనట్లయితే వాళ్ళకి సమానత్వం రావడమనేది కలగానే మిగిలిపోతుందని భావించి ఈ నిబంధనని జతచేశారు.

# మహిళలపై దాడి చేస్తే ఎన్‌కౌంటరే

- ***ముఖ్యమంత్రి ఆ మేరకు ఆదేశించారు.***
- ***శాంతి భద్రతల్లో రాజీ వద్దని పోలీసులకు స్పష్టం చేశారు***
- ***బాబు హయంలో అరాచకాలెన్నో : చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి***

అమరావతి,హ్యూమన్‌రెట్స్,ఆగస్టు:-'మహిళలపై ఎవరైనా దాడులు చేస్తే ఎన్‌కౌంటరైనా చేయండి. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ పడకండి,పోలీసులూ !సొంతంగా నిర్ణయం తీసుకోండి. అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలిస్తే ప్రతిపక్షనేత చంద్రబాబుకు కడుపు మంట. బాబు హాయంలో చేసిన ఆరాచకాలెన్నో ఉన్నాయి. అని ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన వైకాపా కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.తెదేపా నేతలు,కార్యకర్తల కోసం కలెక్టర్లు, ఎస్పీలు పనిచేయాలని చంద్రబాబు ఆదేశిస్తే... ప్రస్త ముఖ్యమంత్రి జగన్ మాత్రం శాంతిభద్రతల్లో ఎక్కడా రాజీపడకండి అని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. 73 రోజుల పాలన అస్తవ్యస్తమంటూ ప్రభుత్వంపై చంద్రబాబు విమర్శలు చేస్తున్నారు. పులివెందుల పంచాయితీలంటూ ఓ ప్రాంతాన్ని, ప్రజలను కించపరుస్తున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఏం అస్తవ్యస్తమయింది? మీలా మేనిఫెస్టోను కనపడకుండా చేయలేదే.? మా (వైకాపా) మేనిఫెస్టోలోని 80శాతం హామీలు అమలు చేశాం. ముంబాయిలో చంద్రబాబుకున్న శక్తుల ద్వారా ఏపీకి పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటున్నారని తెలిసింది. అలాంటి చర్యలన్నింటినీ సమర్థంగా అడ్డుకుంటాం. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కరకట్టపై అక్రమ కట్టడంలో నివాసం ఉంటూ వ్యవస్థల్ని నిర్వీర్యం చేశారు. ఇప్పుడు కృష్ణా వరద వల్ల ఆ అక్రమ కట్టడంలోకి నీరొస్తుందని భయబడి చంద్రబాబు హైదరాబాద్‌కు పారిపోయారు అని శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు.

# ఇస్రో ఘనతను చాటిన హిందీ చిత్రం "మిషన్ మంగళ్"



అమరావతి,హ్యూమన్‌రైట్స్,ఆగస్టు:-ఇస్రో ఘనతను చాటిన హిందీ చిత్రం "మిషన్ మంగళ్" చంద్రుడిపైకి ప్రయోగించిన "చంద్రయాన్-2"తో చారిత్రక చంద్రయానం చేసి,అంతరిక్షంలోనే మువ్వన్నెల భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో=ఇండియన్ స్పేస్ రీసర్చ్ ఆర్గనైజేషన్=ఐ.ఎస్.ఆర్.ఓ)ఏర్పడిన 50వ సంవత్సరంలో(15-08-1969),ఇస్రో కీర్తిని వెండితెర నిండుగా, మన ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట సాక్షిగా,"అంగారక గ్రహం"(మార్స్)లక్ష్యంగా, విశ్వంలో మొదటి ప్రయత్నంలోనే మహా విజయాన్ని సాధించిన "మంగళ్ యాన్"ను నేపధ్యంగా నిర్మించిన మహోన్నత హిందీ చిత్రం "మిషన్ మంగళ్" "మార్స్ ఆర్బిటార్ మిషన్ (ఎం.ఒ.ఎం) అనబడే మంగళ్ యాన్ పేరుతో మన ఇస్రో శాస్త్రవేత్తలు, ప్రత్యేకించి పెద్ద సంఖ్యలో "మహిళా శాస్త్రవేత్తలు"తమ ప్రతిభా సంపత్తితో,ఓర్పుతో,నేర్పుతో అరుణారుణమైన అంగారక గ్రహంపైకి అతి తక్కువ ఖర్చుతో,తక్కువ ఇందనంతో తొలి ప్రయత్నంలోనే అపురూపమైన విజయాన్ని సాధించిన విధానాన్ని దృశ్యరూపకంగా చిత్రించి,73వ భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజున,స్వర్ణోత్సవ ఇస్రోకు, దేశ వ్యాప్తంగా రెపరెపలాడిన త్రివర్ణపతాకాల హోరుతో అంతరిక్షమంత జోహార్లు అర్పించిన హిందీ సినిమా "మిషన్ మంగళ్" సినిమా ప్రతి భారతీయుడు స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో,తప్పకుండా పిల్లపాపలతో వీక్షించాల్సిన చిత్రం "మిషన్ మంగళ్" "ఇస్రో"కు స్వర్ణోత్సవ శుభాకాంక్షల నమస్సుమాంజులు. భారతీయులందరికీ 73వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.... జై హింద్...జయహో ఇస్రో..

# ఎస్.సి,ఎస్.టి. ఎట్రాసిటి కేసులను ఎలా నమోదు చేయాలి...?

కాకినాడ,హ్యూమన్‌రైట్స్,ఆగస్టు:-ఎస్.సి, ఎస్.టిలపై జరిగే అత్యాచారాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. పల్లెల్లోనే కాదు పట్టణాలలో విద్యార్థులు, ఉద్యోగులు,వ్యాపారులు మరియు సామాన్య ప్రజలు ఎంతో వివక్షకు, ఎన్నో అవమానాలకు గురవుతున్నారు. అటువంటి అన్యాయానికి, దోపిడికి,దాడులకు గురైనవారు మీకు తెలిసినా... లేక మీరే అత్యాచారాలకు,అవమానాలకు గురై స్థానికంగా పోలీసుల నుండి, న్యాయవ్యవస్థ నుండి సత్వర న్యాయం జరుగకపోయినా వెంటనే జాతీయ ఎస్‌సి కమీషన్ వారి ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి. 1800118888. ఇది ఉచితం. **(గమనిక: ఇది జాతీయ ఎస్‌సి కమీషన్ ఢిల్లీ. కనుక ఇక్కడకు ఫోన్ చేయ్యలంటే ఇంగ్లీషు కాని,హిందీలో కాని మాట్లాడవలసి ఉంటుంది.)** తరువాత ఈ క్రింద చెప్పిన విధంగా చెయ్యండి.

ముందుగా ఒక లాయర్ ద్వారా మీ సమస్యను వివరించి,లాయర్‌చేత కేసు రాయించి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్‌సి,ఎస్‌టి ఎట్రాసిటి కేసు పెట్టి, రసీదు తీసుకోవాలి. కేసు కట్టినా, కట్టకపోయినా రసీదు ఉండాలి. ఇంటర్‌నెట్ ద్వారా ఎస్‌సి,ఎస్‌టి ఎట్రాసిటిస్ ట్రాకింగ్ అండ్ మైనారిటి సైట్‌ను ఓపెన్ చేయగా.. ఇది న్యూ కేస్ లేక పాత కేసు అని వివరాలు అడుగుతుంది. ఆవిధంగా మీరు టిక్ పెట్టుకుంటూ వెళ్ళాలి. మీరు పెట్టిన కేసు రిసీప్ట్ మరియు ప్రతిని కూడా అప్ లోడ్ చెయ్యాలి. ఎవరెవరికి ఈ కేసు పంపాలో అడుగుతుంది. డి.జి.పి,ఎస్.పి,కలెక్టర్ అవన్నీ మీరు ఎంచుకొని ఆన్‌లైన్‌లో మీ కేసుని నమోదు చేయాలి. ఆన్‌లైన్‌లో మీరు పెట్టిన కేసు ప్రతిని నెంబర్ సేవ్ చేసి ప్రింట్ తీసి జాగ్రత్తగా ఉంచాలి. అప్పుడు మీ కేసుని జాతీయ మీడియా చూస్తుంది. నేషనల్ ఎస్‌సి,ఎస్‌టి కమీషన్‌తో బాటు,జాతీయ మానవహక్కుల సంఘం, జాతీయ దళిత సంఘాలు స్పందించి, వివరణ అడుగుతాయి. అప్పుడు మీ రాష్ట్ర డిజిపి,ఎస్పీ, మీ పోలీస్ స్టేషన్ ఎస్.ఐని వివరణ అడిగి మీ కేసు విచారణ స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, మీ కేసు విచారణను వేగవంతం చేస్తారు. ఈ విధంగా ఖచ్చితంగా వివక్షకు,అన్యాయనికి గురైన బాధితులు మాత్రమే మీకు రాజ్యాంగం కల్పించిన ఈ యాక్ట్‌ను ఉపయోగించుకోగలరు.

## విజయం సాధించడానికి కష్టించడమే మార్గం : జస్టిస్ జాస్తి చలమేశ్వర్

విశాఖపట్నం,హ్యూమన్‌రైట్స్,ఆగస్టు:- సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ మాట్లాడుతూ ఏయూ న్యాయ కళాశాల 75ఏళ్ళ ఉత్సవాలకు శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. న్యాయ కళాశాలలో తన అనుభవాలను గుర్తు తెచ్చుకున్నారు. విజయం సాధించడానికి కష్టించి పనిచేయడం తప్ప ఇతర మార్గాలు లేవన్నారు. ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని,విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయవాదులను సమాజ సేవకులుగా,సామాజిక ఇంజనీర్లుగా అభివర్ణించారు. కార్యక్రమంలో ఏయూ వీసి ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి,న్యాయకళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.సుమిత్ర,రాజ్యసభ మాజీ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్,డీన్-ఫ్యాకల్టీ ఆఫ్ లా ఆచార్య డి.సూర్యప్రకాశరావు,విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నష్టాల్లో కృష్ణపట్నం పోర్టు - మారనున్న యాజమాన్యం

నెల్లూరు,హ్యూమన్‌రైట్స్,ఆగస్టు:- దక్షిణ ఆసియాలో అతిపెద్దదైన నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోరు నష్టాలతో సతమతమవుతుంది. గత రెండేళ్ళ నుండి పోర్టు నుంచి ఆశించినంత ఎగుమతులు జరగకపోవడం దాని మాతృ సంస్థ అయిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీకి ఆర్థికంగా ఎదురుదెబ్బలు తగలడంతో పోర్టు నష్టాల బాట పట్టింది. పోర్టును విక్రయించడమే మేలని దాని యాజమాన్యం భావిస్తున్నట్లు సమాచారం. పోర్టు విక్రయం ఇప్పటికే పూర్తయిందని దేశంలోనే పేకెన్నిగన్న అధానీ గ్రూపు దాన్ని కొనుగోలు చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

*తన నోరు కాచుకొనువాడు తన్ను కాపాడుకొనును, ఊరకొనక మాటలాడువాడు తనకు నాశనము తెచ్చుకొనును.*

# మైనర్ బాలికపై గ్రామ పెద్దల దాడి



**ప్రేమించిన పాపానికి కాలి దెబ్బలు,కర్రతో బహిరంగ శిక్ష**

**వైరల్ అవుతున్న గ్రామ పెద్ద దాడి వీడియో**

అనంతపురం,హ్యూమన్‌రెట్స్,ఆగస్టు:-కంప్యూటర్ యుగంలోనూ పాతకాలపు మూఢనమ్మకాలు ఏమాత్రం తగ్గడంలేదు. చేతబడి,బాణామతి కులాచారం,గ్రామ కట్టుబాట్లు అంటూ నేటి కాలపు మనుషులు కూడా మతి తప్పినట్లు ప్రవర్తిస్తున్నారు. ఇలాంటి ముఢనమ్మకాలను గుడ్డిగా నమ్ముతూ మైనర్ బాలికను గొడ్డును బాదినట్లు బాదారు గ్రామ పెద్దలు. ప్రేమించుకున్న పాపానికి ఇద్దరు దళిత మైనర్లను పంచాయితీకి పిలిపించి కర్ర దెబ్బలు, కాలిదెబ్బలతో బహిరంగ శిక్షవేశారు. గ్రామం మొత్తం చూస్తుండగా ఇద్దరు మైనర్లను విచాక్షణారహితంగా కొట్టారు. యావత్తు మానవజాతి తలదించుకునేలా ఉన్న ఈ ఘటన అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలం కెపి దొడ్డి గ్రామంలో జరిగింది. కొంతమంది గ్రామస్తులు పంచాయితీ పెద్దలు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకో పోలీసులు కూడా ఈ ఘటనపై మౌనం వహించారు. రెండు రోజుల క్రితం జరిగిన ఈ దారుణ ఘటన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో పోలీసులు విచారణ చేపట్టి గ్రామపెద్దలపై కేసు నమోదు చేసి అదుపులోనికి తీసుకున్నారు.

**సత్వరమే స్పందించిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ప్రశంస**

కె.పి.దొడ్డి ఘటనలో అప్రమత్తమై సత్వరమే స్పందించి చర్యలు తీసుకున్న కళ్యాణదుర్గం డీఎస్పీ వెంకటరమణ,రాయదుర్గం సి.ఐ.రాజా,గుమ్మఘట్ట ఎస్.ఐ నాగన్నలను జిల్లా భూసారపు సత్య ఏసుబాబు ప్రశంసించారు. జిల్లా ఎస్పీ భూసారపు సత్యఏసుబాబు మాట్లాడుతూ ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి లేదా 100కు డయల్ చేసి తెలియజేయమన్నారు. ఏమైనా సమస్యలుంటే వాటి పరిష్కారం కోసం ఆయా పోలీసు సిబ్బంది లేదా తన దృష్టికి మరియు డయల్ 100,స్పందనలలో తెలియజేయాలని జిల్లా ఎస్పీ భూసారపు సత్య ఏసుబాబు పేర్కొన్నారు.పంచాయితీలు పెట్టి విచక్షణా రహితంగా దాడి చేయడం చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం లాంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహింతబోమని ఎస్పీ స్పష్టంచేశారు.

| | |
|---|---|
| **మొదటి మహిళా కేంద్రమంత్రి** | **:అమృత కౌర్** |
| **మొదటి మహిళా విదేశాంగ మంత్రి** | **:సుష్మాస్వరాజ్** |
| **మొదటి మహిళా ప్రధాన మంత్రి** | **: ఇందిరా గాంధి** |
| **మొదటి మహిళా రాష్ట్రపతి** | **: ప్రతిభా పాటిల్** |
| **మొదటి మహిళా ఐ.పి.ఎస్ అధికారి** | **: కిరణ్ బేడి** |
| **ఆస్కార్ అవార్డు పొందిన మొదటి మహిళ** | **:భాను అధయా** |
| **మొదటి మహిళా రక్షణమంత్రి** | **:నిర్మలా సీతారామన్** |
| **మొదటి మహిళా రాయబారి,మొదటి మహిళా మంత్రి** | **:విజయలక్ష్మీ పండిట్** |
| **మొదటి మహిళా సుప్రీంకోర్టు న్యాయమూర్తి** | **:ఫాతిమా బీబీ** |
| **మొదటి మహిళా ముఖ్యమంత్రి** | **:సుచేతా కృపలాని** |
| **శాంతి స్వరూప్ భట్నాగర్ అవార్డు అందుకున్న మొదటి మహిళా** | **: ఆసిమా చటర్జీ** |
| **బుకర్ ప్రైజ్ పొందిన మొదటి మహిళా** | **:అరుంధతిరాయ్** |
| **స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న మొదటి మహిళా** | **: రాణి లక్ష్మీబాయి** |
| **సప్త సముద్రాలలోని ఏడు జలసంధులు ఈదిన మొదటి మహిళా** | **:బులా చౌదరి** |
| **అంతరిక్షంలోకి వెళ్ళిన భారత సంతతికి చెందిన మొదటి మహిళా** | **: కల్పన చావ్లా** |
| **మొదటి మహిళా గవర్నర్ (ఉత్తరప్రదేశ్)** | **: సరోజినీ నాయుడు** |
| **ఢిల్లీ సామ్రాజ్యాన్ని అధిష్టించిన మొదటి మహిళా** | **: రజియా సుల్తానా** |
| **ప్రపంచ సుందరి కిరీటం పొందిన మొదటి మహిళా** | **: రీటా ఫారియా** |
| **మిస్ యూనివర్స్ కిరీటం పొందిన మొదటి మహిళా** | **: సుస్మితా సేన్** |
| **భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షురాలైన మొదటి మహిళా** | **: అనిబిసెంట్** |
| **నోబెల్ బహుమతి పొందిన మొదటి మహిళా** | **: మదర్ థెరిస్సా** |
| **అంతరిక్షంలో అత్యధిక రోజులు గడిపిన తొలి మహిళ మరియు అత్యధిక సమయం స్పేస్‌లో నడిచిన తొలి మహిళ** | **: సునీతావిలియమ్స్** |

**భారత దేశంలో స్త్రీకి ప్రత్యేక స్థానం ఉంది తల్లిగా, భార్యగా, చెల్లిగా, అక్కగా ప్రతీ రూపంలో, ప్రతి రంగంలో తన కంటూ ఒక ప్రత్యేక స్థానం కలిగినది స్త్రీ . ఆ స్త్రీ ఒక శక్తిగా, ఎప్పడూ తన మనుగడను చాటి చెప్తుంది. స్త్రీ లేనిదే, ఈ భూమిపై ఏది లేదు. అన్నింటిలో తన మార్కును చూపుస్తుంది. అటువంటి స్త్రీని ప్రతీ ఒక్కరూ గౌరవించాలి. తన స్థానానికి భద్రత కల్పించాలి.**

*✴ నువ్వు వెలుగులో వున్నంత కాలం నిన్నందరూ అనుసరిస్తారు. అదే నువ్వు చీకట్లో వుంటే నీ నీడ కూడా నీతో రాదు ✴*

# పోలీసులకు ఆ అధికారం లేదు

**వాహనం ఆపి...తాళాలు లాక్కోవడం సరికాదు మొబైల్ ఫోన్‌లో కాగితాలు చూపించినా సరిపోతుంది. స్పష్టం చేసిన రవాణాశాఖ**




ఖమ్మం,హ్యూమన్‌రైట్స్,ఆగస్టు:– రోడ్డుమీద వెళుతున్న వాహనదారులను అడ్డుకుని,తాళం లాక్కునే అధికారం పోలీసులకు లేదని, ఒకవేళ కాగితాలు మర్చిపోతే,మొబైల్ యాప్‌లో కాగితాలు చూపించినా సరిపోతుందని రవాణాశాఖ స్పష్టం చేసింది. 177 ఎంవీ యాక్ట్ ప్రకారం పిటీ కేసు పెట్టే అధికారం మాత్రమే పోలీసులకు ఉందని ప్రస్తుతం వాహనదారుల విషయంలో అనుసరిస్తున్న విధానాలు సరికాదంటూ రవాణాశాఖ స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్లు అధికారులు తెలిపారు. రాంగ్‌పార్కింగ్,సిగ్నల్ జంపింగ్, అండర్ ఏజ్ డ్రైవింగ్,లైసెన్సులేకుండా, హెల్మెట్ లేకుండా, త్రిపుల్ డ్రైవింగ్,జిగ్‌జాగ్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవింగ్,సీటుబెల్టు లేకుండా వాహనాలు నడపడం వంటి అంశాల్లో పోలీసులు ఫైన్ వేయచ్చు కానీ, కాగితాలు ఉన్నాయా..? లేవా..? అని పరిశీలించి,ఫైన్ వేసే అధికారం పోలీసులకు లేదని స్పష్టం చేస్తున్నారు. **ట్రాన్స్‌పోర్టు యాప్ ద్వారా...**వాహనాలకు సంబంధించిన కాగితాలు, ఇతర వివరాలు గల పత్రాలు వాహనదారుడి వెంట తీసుకెళ్ళాల్సిన అవసరంలేదని, తెలంగాణ ట్రాన్స్‌పోర్టు యాప్ ద్వారా మొబైల్‌లో వాహన నెంబర్ కొడితే వాహనానికి సంబంధించిన వివరాలు వెలువడతాయని అవి చూపించిన సరిపోతుందని రవాణాశాఖ స్పష్టం చేసింది. **స్పాట్ పేమెంట్ విధానం..**రాంగ్ పార్కింగ్‌లో వాహనం నిలిపినప్పుడు పోలీసులు వాహనాన్ని స్టేషన్‌కు తరలిస్తారు. బాదితుడిని స్టేషన్‌కు పిలుస్తారు. దీని వలన వాహనదారులు అందోళన చెందుతున్నారు. రాంగ్‌పార్కింగ్ ప్రదేశంలోనే ఫైన్ విధిస్తే వాహనదారుడికి సులభతరంగా ఉంటుంది. అదేవిధంగా మహనగరాల మాదిరిగా ఈ చలానా అమల్లోకి రావాలని పలువురు కోరుకుంటున్నారు. **రవాణాశాఖ చేయాల్సిన పనులు పోలీసులు చేయడం సరికాదు...**వాహనదారుడు కొన్ని కొన్ని సందర్బాల్లో కాగితాలు,లైసెన్సు మరిచిపోవచ్చు దానిని అసరా చేసుకుని పోలీసు అధికారులు వాహనదారుడిని ఇబ్బందులకు గురిచేయొద్దు. రవాణాశాఖ అధ్వర్యంలో ప్రవేశపెట్టిన నూతన విధానంలో మొబైల్‌లో వాహన కాగితాలు,లైసెన్సు చూపించినా సరిపోతుంది. పోలీసులకు అధికారం ఉన్నంత వరకే వాహనదారులపై చర్యలు చేపట్టాలి. కానీ రవాణాశాఖ చేయాల్సిన పనులు కూడా పోలీసు అధికారులు చేయడం సబబుకాదన్నారు శంకర్‌నాయక్, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్.

# అక్టోబర్ 2 నుంచి వై.ఎస్.ఆర్. పేరుతో అన్న క్యాంటీన్లు ప్రారంభం



, అమరావతి,హ్యూమన్‌రైట్స్,ఆగస్టు:–ఏపి ప్రభుత్వం ఇటీవల మూసేసిన "అన్నాక్యాంటీన్లు" వైఎస్సార్ పేరుతో అక్టోబర్ 2వతేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్యాంటీన్లకు భోజనం సరఫరా చేసే అక్షయపాత్ర ప్రతినిధులకు ఈ మేరకు ప్రభుత్వ వర్గాల నుంచి సమాచారం అందినట్లు తెలుస్తోంది. జులై31న రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను వైసిపి ప్రభుత్వం మూసివేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నగరాలు,ముఖ్యమైన పట్టణాల్లో అన్న క్యాంటీన్లను గతంలోని చంద్రబాబు సర్కారు ఎన్టీఆర్ పేరుతో ఏర్పాటుచేసింది. 5వరూపాయలకే పేదవారికి ఈ క్యాంటీన్లలో భోజనం లభించేది. వీటి మూసివేత వలన ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కాగా,పునరాలోచనలో పడిన ప్రభుత్వం తిరిగి వీటిని తెరిపించాలని నిర్ణయించుకుంది. అక్టోబర్ 2 నుంచి క్యాంటీన్లను తిరిగి ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని అక్షయపాత్ర ప్రతినిధులకు ఆదేశాలు అందాయి. ఇక అన్ని పాత క్యాంటీన్లనూ తిరిగి ప్రారంభిస్తారా..? లేక కొన్ని మూసివేస్తారా.. అన్న విషయమై స్పష్టత రావాల్సివుంది. వీటిని సీఎం జగన్ తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరుతో తిరిగి ప్రారంభిస్తారని తెలుస్తోంది.

# సెప్టెంబర్ నుండి రచ్చబండ



కర్నూలు,హ్యూమన్‌రైట్స్,ఆగస్టు:– ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వచ్చే నెల నుండి ప్రజలతో మమేకం కానున్నారు. సెప్టెంబర్ నెల నుండి జిల్లా పర్యటనలతోపాటు తమ మేనిఫెస్టోలోని అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం అధి కార యంత్రాంగంతోపాటు పార్టీ నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇప్పటికే అందాయి. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత జగన్ అన్ని శాఖల సమీక్షలు నిర్వహించారు. వాటిలోని లోటుపాట్లను పరిశీలించారు. దాదాపు మూడు నెలల నుండి జగన్ తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుండే ఈ సమీక్షలు నిర్వహిస్తూ వస్తున్నారు. తన విధానాలను నేరుగా ప్రజలకు వివరించేందుకు సన్నాహాలు చేసుకు ంటున్నారు. సెప్టెంబర్‌లో రచ్చబండ పేరిట రాష్ట్రంలోని 13 జిల్లాల్లో సీఎం జగన్ పర్యటించనున్నారు. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు అందినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 2న చిత్తూరు జిల్లా నుండి ప్రారంభమయ్యే అవకాశాలున్నాయి. సీఎం.జిల్లాల పర్యటనలకు వెళ్లేలోగా కొన్ని కార్యక్రమాలను అమలచేసే పనిలో మంత్రులు,అధికార యంత్రాంగం ఉన్నారు.

# నేటి రాజకీయం మారాలి...!

మాలతి లత,సైకాలజిస్ట్, హైదరాబాద్.

రాజకీయం అంటే ఇది వరకు విలువలతో కూడినది. నేడు అది ఒక బురద గుంట, ఊబి. ఆనాటి విలువలు ఈ రోజు ఏ కోశానా కనబడవు. నాటి రోజుల్లో నాయకులు ప్రజల నుంచి ,ప్రజల సమస్యల నుంచి పుట్టుకొచ్చే వారు. వారికి ప్రజా సమస్యల గురించి తెలుసు. ప్రజల బాగోగుల గురించి తపనపడ్డారు. వారి కళ్ళల్లో ఆనందమే తమ జీవిత పరమావదిగా బ్రతికారు. ఇప్పుడు రాజకీయం ఒక ఆడంబరమైన జీవితానికి చిరునామా. ఆ రోజుల్లో ప్రజల సొమ్మును పైసా కూడా ఖర్చు చేయకుండా ఎంతో బాధ్యతగా వ్యవహరించేవారు. నేడు ఎంత బాధ్యతారాహిత్యం అంటే చెప్పడానికి ఉదాహరణలు కోకొల్లలు. ఎన్నని ఉదహరించాలి.? ఎన్నని వ్యతిరేకించాలి..? ప్రజాపతినిదులుగా,ప్రజలచే ఎన్నుకోబడి ఆ ప్రజలను పురుగుల కంటే హీనంగా చూస్తూ, వాళ్ళ చేతే జై కొట్టించుకుంటూ,బానిసలుగా ట్రీట్ చేస్తూ రాచరికాన్ని తలపిస్తున్నారు. ఎంతో ఉన్నత చదువులు చదివి నేడు విషయ పరిజ్ఞానంలేని, చదువురాని నిషానిలకు ఓట్లు వేసి గెలిపించి అసెంబ్లీకి పంపిస్తున్నారు.అసెంబ్లీలో ప్రజల సమస్యలను పక్కనపెట్టి, ఒకరిమీద ఒకరు ఆరోపణలు దూషణలు చేసుకుంటూ ఎవరికి వారు వారి ఆధిపత్యాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేస్తున్నారు. బాధ్యతతో ఒకరిద్దరు వ్యవహరించినా, వారిని అణచివేసే ప్రయత్నాలు ఎక్కువగా సాగుతున్నాయి. లక్షల జీతాలు,టర్మ్ అయిపోయాక పెన్షన్లు,అలవెన్సులు, ఇంటికి రెండు దగ్గర్నుంచి ఫోన్ బిల్లు,కరెంటుబిల్లు, ప్రయాణఖర్చులు, ఒకటేమిటి అన్ని సమస్తం ప్రజల సోమ్ముతో జరిగిపోతున్నాయి. వీళ్ళందర్ని మేపుతూ మళ్ళీ వీళ్ళకి సలాం కొట్టాలి అది ఎంతవరకు సమంజసం..?న్యాయం..? ఇంతా చేస్తే ప్రజల జీవితాలు ఏమైనా బాగుపడతాయా అంటే ఏమి లేవు. ఎక్కడ వేసిన గొంగలి అక్కడనే అన్న చందంగా ఉంటాయి. వీరి జీవితాలు..అందుకే రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేయాలి. అది ఇప్పుడున్న ఏ ప్రభుత్వాలు చేపట్టవు. అందుకే ప్రజలంతా ఏకమై ఉద్యమించాలి.. ఎమ్మెల్యే కావాలన్నా ఎంపీ కావాలన్నా వారికి కొన్ని అర్హతలు ఉండాలి. కనీసం డిగ్రీ పట్టభద్రుడై ఉండాలి. రాత పరీక్షల ద్వారా ఎంపిక చేసి, వారిని నామినేషన్లు వేయడానికి అర్హులుగా ప్రకటించాలి. స్థానిక ప్రజా సమస్యలు మీద పూర్తి అవగాహన ఉండాలి. ప్రజల సొమ్ముని బాధ్యతగా భావించే వాడై ఉండాలి. ఏదైనా అవినీతి జరిగిందని తెలిసినా,ఇంకా ఏదైనా తప్పులు జరిగినా ఆ నియోజవర్గానికి బాధ్యత వహిస్తూ కఠినమైన బర్తరఫ్ చేసి,న్యాయ వ్యవస్థ ద్వారా కఠినమైన చర్యలు వారిపై తీసుకోవాలి. వెంటనే శిక్షపడేలా మన చట్టాలు రావాలి. ఇంకా చాలా చాలా చేయాలి.ఈ ప్రక్షాళన చాలా ముఖ్యం. అందుకే ప్రజలందరనీ చైతన్యవంతులను చేద్ధాం. చేయి చేయి కలుపుదాం. ఈ దిశగా ఉద్యమిద్ధాం. మన జీవితాలు మనమే బాగు చేసుకుందాం...జై హింద్...!

# ట్రైన్ టికెట్లపై 100 శాతం తగ్గింపు....ఎవరికి....?



ట్రైన్ టికెట్ బుక్ చేసుకోవాలని చూస్తున్నారా..? అయితే ఇండియన్ రైల్వేస్ కొంత మందికి టికెట్ ధరపై తగ్గింపు అందిస్తోంది. ఏకంగా వందశాతం వరకు రాయితీ లభిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి.టికెట్ బుక్ చేసుకునే ముందు ఎవరెవరికి ఎంత తగ్గింపు ఉందో తెలుసుకోండి. ఇండియన్ రైల్వే ప్రతిరోజు 11,000 ట్రైన్లను నడుపుతుంది. వీటిల్లో 7,000ప్యాసింజర్ ట్రైన్స్ ఉన్నాయి. టికెట్ బుకింగ్ సమయంలో రాయితీని క్లెయిమ్ చేసుకోవలసి ఉంటుంది. రైల్వే రిజర్వేషన్ కౌంటర్ లేదా ఐఆర్‌సీటీసీ వెబ్ పోర్టల్‌లో దేనిలోనైనా రాయితీని పొందొచ్చు. ఎవరెవరికి ఎలాంటి తగ్గింపు లభిస్తుందో చూద్దాం:- వికలాంగులు ఏకంగా 75శాతం వరకు ట్రైన్ టికెట్ ధరలో రాయితీ పొందొచ్చు. సెకండ్ క్లాస్,స్లీపర్,ఫస్ట్‌క్లాస్,3ఏసీ చైర్ కార్ వంటి తరగతులకు ఈ తగ్గింపు వర్తిస్తుంది. రోగులు,వ్యాధిగ్రస్తులు ఏకంగా పూర్తిగా 100శాతం దాకా ట్రైన్ టికెట్ ధరలో తగ్గింపు పొందొచ్చు. స్లీపర్,3ఏసీ కేటగిరిలకు ఇది వర్తిస్తుంది.క్యాన్సర్ రోగులకు మాత్రమే ఈ సౌలభ్యముంది. గుండె కిడ్నీ సంబంధిత వ్యాధులు ,తలసేమియా,ఎయిడ్స్,రక్తహీనత,టిబీ,హెమోఫీలియా,ఓస్టోమి రోగులు 50 నుంచి 75శాతం మధ్యలో తగ్గింపు పొందొచ్చు. సీనియర్ సిటిజన్స్,వృద్ధులకు 50శాతం వరకు రాయితీ లభిస్తోంది. 58ఏళ్లు,ఆపైన వయసు ఉన్న మహిళలకు ఈ తగ్గింపు అందుబాటులో ఉంది. 60ఏళ్లు,ఆపైన వయసు ఉన్న పురుషులకు 40శాతం రాయితీ ఉంది. అన్ని తరగతుల ప్రయాణానికి తగ్గింపు వర్తిస్తుంది. పోలీస్ మెడల్,శ్రమ్ అవార్డు తీసుకున్న పరిశ్రమ వర్కర్లు,నేషనల్ అవార్డు తీసుకున్న టీచర్లు,నేషనల్ బ్రేవరీ అవార్డు పొందినవారికి కూడా ట్రైన్ టికెట్‌లో 50 నుంచి 75శాతం మధ్యలో తగ్గింపు పొందొచ్చు. యుద్ధంలో భర్తను కోల్పోయిన వారు సెకండ్ క్లాస్,స్లీపర్ క్లాస్ టికెట్లలో 75శాతం తగ్గింపు పొందోచ్చు. విద్యార్థులు ఇంటికి వెళ్ళేటప్పుడు లేదా ఎడ్యూకేషన్ టూర్‌కు వెళ్ళేటప్పుడు జనరల్ కేటగిరి కింద 50శాతం, ఎస్సీ,ఎస్టి, కేటగిరి కింద 75శాతం తగ్గింపు పొందొచ్చు. గర్ల్స్ గ్రాడ్యూయేషన్ వరకు, బాయ్స్ 12వ తరగతి వరకు (ఇంటి నుంచి స్కూల్ మధ్య ప్రయాణానికి ఉచిత సెకండ్ క్లాస్ ఎంఎస్‌టి టికెట్ పొందొచ్చు. వర్క్ క్యాప్‌కు వెళ్ళే విద్యార్థులు 25శాతం,రీసెర్చ్ పనిలో భాగంగా ప్రయాణించే రీసెర్చ్ స్కాలర్స్(35ఏళ్ళ వయసు వరకు)50శాతం,ఊపీఎస్సీ అండ్ సెంట్రల్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ ఎగ్జామ్ రాసేందుకు వెళ్లేవారు 50శాతం,గ్రామీణ ప్రాంతాల్లోని స్కూల్ గర్ల్స్ జాతీయ స్థాయి ఎంట్రెన్స్ టెస్ట్‌లు రాయడానికి వెళ్తే 75శాతం తగ్గింపు పొందొచ్చు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగం కోసం ఇంటర్వ్యూకు హాజరయ్యేందుకు వెళ్తే 50 శాతం,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలకు ఇంటర్వ్యూకు వెళ్తే స్లీపర్ క్లాస్‌లో 50శాతం, సెకండ్ క్లాస్‌లో 100శాతం తగ్గింపు పొందొచ్చు.భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్.స్కౌటింగ్ డ్యూటీపై వెళ్తె 50శాతం రాయితీ ఉంది. క్రీడాకారులు ఆల్‌ఇండియా అండ్ స్టేట్ టోర్నమెంట్స్‌లో పాల్గొనేందుకు వెళ్తే 75శాతం వరకు తగ్గింపు పొందొచ్చు. డాక్టర్స్ ఆలోపథిక్ 10శాతం,నర్సులు 25శాతం తగ్గింపు పొందొచ్చు. తగ్గింపు అనేది కేవలం టికెట్ బేసిక్ ఫేర్‌కు మాత్రమే వర్తిస్తుంది. సూపర్‌ఫాస్ట్ చార్జీలు,రిజర్వేషన్ ఫీజు వంటి వాటికి వర్తించదు. రాయితీ కనీసం300 కిలోమీటర్ల ప్రయాణానికి వర్తిస్తుంది. విద్యార్థులు,రోగులకు ఇందుకు మినహాయింపు ఉంది.

# ౨౦లక్షలు కడితే సమాచారం ఇస్తాం తెలంగాణా అధికారులు

హైదరాబాద్,హ్యూమన్‌రెట్స్,ఆగస్టు:–ఆర్టీఐ ద్వారా సమాచారం కోసం అధికారులు ఎన్ని లక్షలు అడిగారో తెలుసా..? అక్షరాల 20లక్షల 31వేల 960రూ।। చెల్లించాలని తెలిపారు.ఏమిటి...? ఆ కదా...? చదవండి.... ఒక సంవత్సరం వర్షాపాతానికి సంబంధించిన వివరాలు ఇవ్వాలని ఆర్టీఐ ద్వారా సమాచారం అడిగిన ఓ వ్యక్తికి తెలంగాణ రాష్ట్ర అధికారులు షాక్ ఇచ్చారు. ఆర్జిదారుడు అడిగిన సమాచారం ఇవ్వాలంటే, అక్షరాల ఇరవై లక్షల రూపాయాలు ఇవ్వాలని తెలిపారు. దీంతో ఆర్జిదారుడు షాక్ తిన్నాడు. తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన ఆర్టిఐ కార్యకర్త సెరుపల్లి రాజేశ్ వర్షాపాతానికి సంబంధించిన సమాచారం ఇవ్వాలని ఆర్టిఐ ద్వార జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారిని కోరాడు. అయితే తన ఆర్జిలో జూన్ 2018 నుండి మే 31 2019 వరకు వాతావరణ కేంద్రం వారిగా నమోదైన వర్షాపాతం వివరాలు అందివ్వాలని కోరాడు. దీంతో రాజేశ్ అప్లికేషన్‌ను స్వీకరించిన అధికారులు అడిగిన సమాచారాన్ని ఇచ్చేందుకు అంగీకరించారు. ఇందుకుగాను రూ.20లక్షల31వేల 960 రూ।।లు చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మరియు ప్లానింగ్ సోసైటి కొరింది. అధికారులు పేర్కొన్న దాని ప్రకారం మొత్తం 12నెలల డాటాకు సంబంధించిన ఒక్కో వాతావరణ స్టేషన్ డాటాకు గాను రూ.3500చొప్పున మొత్తం 41 వాతావరణ కేంద్రాలకు గాను 17 లక్షల 22 వేల రూపాయలతోపాటు మరో 3లక్షల 9వేల 960 రుపాయాలను కలిపి మొత్తం 20 లక్షల 31వేల 960 రూపాయాలు చెల్లించాలని కోరింది. దీంతో అధికారుల లేఖను తీసుకున్న రాజేశ్ షాక్ తిన్నాడు. కాగా గతంలో ఎన్నో సార్లు ఆర్టిఐ ద్వారా సమాచారాన్ని సేకరించినప్పటికి జీఎస్టీ ఎప్పుడు విధించలేదని మొదటిసారిగా ఆర్టిఐ సమాచారంపై జీఎస్టీ విధించారని తెలిపారు. అయితే వర్షాపాతం డాటా ద్వారా ఏమేరకు రైతులకు ఆయా జిల్లాల్లో వర్షపాతం నమోదైంది. గత సంవత్సరం కరువు పరిస్థితి నెలకొన్న నేపథ్యంలోనే సర్వే నిర్వహించేందుకు సమాచారాన్ని కొరానని తెలిపాడు. దీంతో నిజామాబాద్ సిపీఓను సమాచారాన్ని అడిగానని,కాగా అంతకు ముందు తెలంగాణ సెక్రటేరియట్‌లో స్టాటిటిక్స్ విభాగం సమాచారాన్ని కోరానని,కాని సెక్రటేరియట్ అధికారులు సంబంధిత సమాచారాన్ని అందించేందుకు నిరాకరించారని వాపోయాడు.

# ప్రతి వ్యక్తికి స్వేచ్ఛగా జీవించే హక్కు ఉంది...!

- ***జీవించే హక్కుకు రక్షణ పెరిగింది,***
- ***న్యాయస్థానాలు హక్కులను పరిరక్షిస్తాయి***
- ***సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు***

విశాఖపట్నం,హ్యూమన్‌రెట్స్,ఆగస్టు:– ప్రజాస్వామ్యంలో ప్రతి వ్యక్తికి స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు అన్నారు. విశాఖపట్నంలోని ఏయూ న్యాయ కళాశాలలో జస్టిస్ జాస్తి చలమేశ్వర్ ధర్మనిధి ప్రసంగంలో'విశాలమైన జీవితం. స్వేచ్ఛ – న్యాయ వ్యవస్థ ప్రయోగాలు,రాజ్యాంగ విలువలపై ప్రభావం' అనే అంశంపై ఆయన మాట్లాడారు. ఇతరుల వ్యక్తిగత జీవితాల్లో కారణం లేకుండా జోక్యం చేసుకోవడం హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. సాంకేతికత పెరగడంతో వ్యక్తి జీవించే హక్కుకు రక్షన పెరిగిందన్నారు.1990 నుంచి ఉన్నత న్యాయస్థానాల తీర్పుల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ఆధారాల కోసం వ్యక్తిగత హక్కులను కోల్పోవాల్సిన అవసరం లేదని చెప్పారు. వివిధ సమస్యలను చర్చించే సమయంలో సానుకూల,ప్రతికూల అంశాలు ఉంటాయని,అయితే వాటిని రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో అంతర్భాగంగా స్వీకరించి, సరైన నిర్వచనం ఇవ్వడం అవసరమని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు సంబంధించి,భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21పై ఇచ్చిన తీర్పులను వివరించారు. ఒక రోగిఅస్పత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు సరైన కారణం లేకుండా వైద్య సదుపాయాలు అందించకుండా నిర్లక్ష్యం వహించడం హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. న్యాయస్థానాలు మానవహక్కులను పరిరక్షిస్తాయని పేర్కొన్నారు. దివ్యాంగుల హక్కులు విషయంలో కూడా సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని,వారికి అన్ని సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

# స్కూల్ పిల్లలకు శుభవార్త

ఏలూరు,హ్యూమన్‌రెట్స్,ఆగస్టు:– ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్ధిని,విద్యార్ధులకు చక్కని అవకాశం కేంద్రప్రభుత్వం నిర్వహించే ఎన్ఎంఎంఎస్ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్ధులకి ప్రతీ సంవత్సరం 12000రూ।। అలా9,10,11,12వ తరగతి(9వ తరగతి నుండి ఇంటర్మీడియట్)వరకు అనగా 4 సం।।లకు 48000రూ।।పొందే సదావకాశం. దరఖాస్తు చేసుకొవడానికి చివరి తేదీ26-9-2019,పరీక్షతేది 04-11-2019,వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.బిఎస్ఈ.ఎపి.జిఒవి.ఇన్ పూర్తి వివరాలకు సెల్:8332977207, 8332977607,ఈ మెస్సేజ్‌ని మీకు తెలిసిన టీచర్లకి, విద్యార్ధులకి తెలియపరిచి పేద విద్యార్ధులకు మీ వంతు సహాయం చేయండి.

# ఎస్.సి.వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల అడ్వయిజరీ బోర్డు ఏర్పాటు

విజయవాడ,హ్యూమన్‌రైట్స్,ఆగస్టు:–వర్గీకరణకు వ్యతిరేకంగా మరో ప్రతిఘటనోద్యమానికి రాష్ట్రంలోని మాలలు అందరిని సమాయాత్తం చేసేందుకు ఒక అడ్వయిజరీ కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించేందుకు నిర్ణయించామని మాల మహానాడు వ్యవస్థాపకులు,సమన్వకర్త కె.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం రాష్ట్రంలోని మాలమహానాడు నాయకులు ఒక సమావేశం నిర్వహించారు. దీనిని తుమ్మల ఫ్రాన్సిస్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భముగా అంబేద్కర్ మాట్లాడుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వర్గీకరణ చేయటానికి తాము వ్యతిరేకమని స్పష్టం చేసినందుకు ఈ సందర్భముగా ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌ను ఉప కులాలు వారీగా ప్రభుత్వం విడదీయకుడదన్నారు. గత టిడిపి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 25ను తక్షణం రద్దుచేయాలన్నారు. నూతన జిల్లాలు ఏర్పాటు చేసే సమయంలో తూర్పుగోదావరి జిల్లాకు అంబేద్కర్ జిల్లాగా పేరు పెట్టాలన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా నవంబర్ నెలలో రాజధానిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా మాల నాయకత్వం అంతా ఒకే కమిటీగా ఉండాలని తీర్మానించారు. సమన్వయ కర్తలుగా తుమ్మల ఫ్రాన్సిస్‌రాజు,మల్లెల వెంకట్రావు, కె.బి.ఆర్,అంబేద్కర్,పంతగాని రమేష్ బేతాళ శరత్,గోళ్ళ అరుణకుమార్,సిద్ధాంతుల కొండబాబు,డాక్టర్ ఎన్.ఎ.డి.పాల్.కోటా రామ్మోహన్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# త్వరలో..జి7 దేశాల శిఖరాగ్ర సమావేశం

న్యూఢిల్లీ,హ్యూమన్‌రైట్స్,ఆగస్టు:– ప్రపంచపై ఆర్థిక మాంద్యం కోరలు చాచినవేళ ఫ్రెంచ్ తీర ప్రాంత నగరం బియారిట్జ్‌లో జీ7 దేశాల శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యూయెల్ మెక్రాన్ ప్రత్యేక ఆహ్వానం మేరకు భారత ప్రధాని నరేంద్రమోది హాజరుకానున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోది ప్రత్యేక ఆహ్వానితుడిగా జీ7 సమావేశాలకు హాజరవుతున్నారు. మోదీని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో వాణిజ్య సుంకాలపై మోదీ చర్చించే అవకాశముందని సమాచారం. అయితే ఇప్పటికే జీ7 సమావేశాల్లో భాగంగా మోదీతో కాశ్మీర్ అంశంపై చర్చిస్తానని ట్రంప్ ఇప్పటికే తెలిపారు.


# సచివాలయం రాత పరీక్షలు - అభ్యర్థులకు ముఖ్య సూచనలు

విజయవాడ,హ్యూమన్‌రైట్స్,ఆగస్టు:–పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్ష ప్రారంభమయ్యాక నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. మహిళలు, దివ్యాంగులకు వారి సమీపంలోనే పరీక్ష కేంద్రాలను కేటాయించారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తోపాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదైనా ఒక ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలి. ఆబ్జెక్టివ్ విధానంలోనే ప్రశ్నలు అడుగుతారు. రెండున్నర గంటలపాటు పరీక్ష ఉంటుంది. ప్రతి ప్రశ్న పత్రాన్ని ఎ.బి.సి.సిరీస్‌లో జంబ్లింగ్ విధానంలో అభ్యర్థులకు ఇవ్వనున్నారు. దివ్యాంగులకు (కళ్లు,చేతులు సహకరించనివారు)పరీక్షలు రాసేందుకు వీలుగా సహాయకున్ని అనుమతిస్తారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రధాన పర్యవేక్షకుడు,స్పెషల్ ఆఫీసర్,ఇన్విజిలేటర్లు ఉంటారు. కలెక్టర్ల పర్యవేక్షనలోనే పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలతో పాటు వీడియో తీయించి జిల్లా కేంద్రాల్లోని కమాండ్ సెంటర్లలో అదికారులు పర్యవేక్షిస్తారు. నియమక పరీక్షలో అభ్యర్థులు చూపిన ప్రతిభ ఆధారంగానే పోస్టుల భర్తీ చేపడుతున్నామని ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే మోసగాళ్ళను నమ్మవద్దని అధికారులు సూచన.

# పాఠశాలల్లోనే విద్యార్థులకు ఆధార్

రాజమండ్రి,హ్యూమన్‌రైట్స్,ఆగస్టు:–పాఠశాలల్లోనే విద్యార్థులకు ఆధార్ సెప్టెంబర్ 1 నుంచి అందుబాటులోనికి రానున్న సేవలు. విద్యార్థులకు ఆధార్ కష్టాలకు చెక్‌పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా అన్ని పాఠశాలల్లో 15ఏళ్ల లోపు పిల్లలకు ఆధార్ నమోదు అప్‌డేషన్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. విజయనగరం,విశాఖపట్నం జిల్లాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. సెప్టెంబర్ 1 నుంచి గుంటూరు జిల్లాలోని పాఠశాలల్లో ఆధార్ సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తేనుంది. ముందుగా మండ లానికి ఇద్దరు టీచర్ల చొప్పును ఈ నెల 27న శిక్షణ ఇస్తారు. దీనికి సంబంధించిన విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేసుకోవాలని ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే. రేషన్ కార్డులో తల్లిదండ్రుల పేర్లకు ఈకేవైసీ అవుతున్నా పిల్లలకు కావడంలేదు. పిల్లల వేలిముద్రలను ఆధార్‌లో అప్‌డేట్ చేస్తేనే ఈకేవైసీకి అవకాశం ఉంటోంది. దీంతో చిన్నతనంలో ఆధార్ పొందినవారికి వేలిముద్రల అవసరం పడుతోంది. దీంతో ఆధార్ అప్‌డేషన్ కోసం వచ్చే వారితో పోస్టాఫీసులు బ్యాంకులు నిండిపోతున్నాయి.

# గ్రీకు తత్వవేత్త సోక్రటీస్ వేసిన మూడు ప్రశ్నలు



సోక్రటీస్‌కు దారిలో ఎదురైన ఒక పరిచయస్తుడు "మీకు తెలుసా మీ స్నేహితుడు ఏం చేశాడో..?" అని ఏదో చెప్పబోతునానడు. అంతలో సోక్రటీస్, "ఒక్క క్షణం ఆగండి... మీరు చెప్పేది నేను వినాలంటే ,ముందు మీరు మూడు ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి." అన్నాడట. దానికి ఆ వ్యక్తి సరేనన్నాడు.

సోక్రటీస్ :- మీరు చెప్పే విషయం ఖచ్చితంగా నిజమేనని మీరు నిర్ధారించగలరా...?

ఆ వ్యక్తి :- లేదు.అది మరొకరు చెప్పగా నేను విన్న విషయం.

సోక్రటీస్ :- నా స్నేహితుని గురించి మంచిగా ఏదైనా చెప్పబోతున్నారా..?

ఆ వ్యక్తి :- లేదు

సోక్రటీస్ :- అంటే నిజం అని నిర్ధారించలేరు. అది మంచి విషయమూ కాదు. అయినా పర్వాలేదు. మరొక ప్రశ్న ఉంది కదా.... దానికి సరైన జవాబిస్తే మీరు చెప్పేది వింటాను... మీరు చెప్పే విషయం వల్ల నాకు ఏదైనా మంచి జరుగుతుందా...?

ఆ వ్యక్తి :- లేదు.

సోక్రటీస్ :- దీనిని బట్టి తేలిందేమిటంటే... మీరు చెప్పే విషయం నిజమూ కాదు, మంచి విషయమూ కాదు, దాని వల్ల ఎటువంటి ఉపయోగమూ లేదు. అలాంటప్పుడు దానిని వినాల్సిన అవసరం కూడా లేదు కదా..? మీరు ఇంకెవరికీ చెప్పాల్సిన అవసరం కూడా లేదు. స్నేహం పది కాలాల పాటు చల్లగా వర్ధిల్లాలంటే, సోక్రటీస్‌లా వ్యవహరించాల్సిందే. ఎందుకంటే స్నేహబంధాలు తెగిపోయేది చాలా వరకూ ఇలాంటి చెప్పుడు మాటలు వినడం వల్లనే అని గుర్తించుకోండి.

**సూక్తి :-** విలువ అనేది మనం అడిగితే ఇచ్చేది కాదు ,మన ప్రవర్తనను బట్టి మనకు ఇచ్చే గౌరవం.

## మన పత్రిక

**హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ** అనే ఈ పత్రిక మనందరిది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, జరుగుతున్న అన్యాయాలు, విధ్వంసాలు,దాడులు,మానభంగాలు,అరాచకాలు,కులవివక్షతకు సంబంధించిన వార్తలు మీకు తెలిసిన వెంటనే మాకు తెలియజేయండి. మీ సమస్యలను మేము ప్రభుత్వం మరియు హ్యూమన్ రైట్స్ కమీషన్ మరియు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా దృష్టికి తీసుకొని వెళ్ళడమే కాక ఈ పత్రికలో వాటిని ప్రచురించి న్యాయం జరిగేలా కృషిచేస్తాము.


## రచనలకు ఆహ్వానం

హ్యూమన్ రైట్స్‌పై వ్యాసాలు, కవితలు, కార్టున్లు,కథలు, ఆలోచింపచేసే కథనాలు, మరియు ప్రజలను చైతన్యవంతులను చేసే రచలనలకు ఆహ్వానము....(మా చిరునామా , కవర్ పేజీ చివరి పేజీలో క్రింద చూడగలరు)....మీ ఎడిటర్.

## పాఠకులకు గమనిక

ఈ పత్రికలో ప్రచురించే ప్రకటనలు, ప్రకటనల్లోని అభిప్రాయాలకు, మా ఈ పత్రికకు, యాజమాన్యానికి ఎలాంటి సంబంధం గాని, బాధ్యత గాని లేదు. ప్రకటనలను ప్రకటనలుగానే చూడగలరు. -ఎడిటర్

**గమనిక:** హ్యూమన్ రైట్స్ మానవహక్కుల పరిరక్షణ మాస పత్రిక కేసులు తూ॥గో॥జిల్లా కోర్టు పరిధిలో మాత్రమే పరిష్కరించుకోవాల్సి ఉంటుంది -ఎడిటర్.









విజయవాడలో ఆగస్టు 15th సెలెబ్రేషన్స్



మేడ్చల్ లో ఆగస్టు 15th సెలెబ్రేషన్స్





హైదరాబాద్ లో ఆగస్టు 15th సెలెబ్రేషన్స్



కొవ్వూరులో ఆగస్టు 15th సెలెబ్రేషన్స్



రాజమండ్రిలో ఆగస్టు 15th సెలెబ్రేషన్స్

✷ సోమరి ఆశపడును గాని వాని ప్రాణమున కేమియు దొరకదు, శ్రద్ధగలవారి ప్రాణము పుష్టిగా నుండును. ✷

# HUMAN RIGHTS PROTECTION COUNCIL OF INDIA


website : www.hrpc of india.org
E.mail : hrpcof india@gmail.com
Toll Free for information : 9505554666


**సంస్థ కార్యక్రమాలు :**

1.Human Rights Education 2.Blood Donation Programme
3.Orphan Home 4.H.R.Awareness Programme 5.Medical Camps
6.Human Rights Issues 7.Legal support 8. Family council center





*Human rights awareness program.* కడపజిల్లా.





EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY TALLURI PRASANNA KUMAR,
PRINTED & PUBLISHED AT TIMES PUBLICATIONS,#2-4-26, CHINDANAVARI STREET, PERRAJUPETA,KAKINADA-4,E.G.DIST,A.P. EMAIL: HUMANRIGHTSMP2016@GMAIL.COM